


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 33 పేజీలు: 10+4 వెల: 6.50

సిఎం రేవంత్ రేపు మళ్లీ ఢిల్లీకి 2
'కుంభ్'లో పడవ నడిపి రూ.30 కోట్లు సంపాదన 5

# ఆ ఒక్కటిపైనే 'ఇద్దరి' గురి!




## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లలో కాంగ్రెస్‌కు 3, బిఆర్‌ఎస్‌కు 1 ఖాయం

### మరో సీటు కోసం ఆ రెండు పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలు

### పార్టీ మారిన 10 మంది వైపే రెండు పార్టీల దృష్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి. ఎమ్మెల్సీ పదవులకు ఎన్నిక ఏకగ్రీవం అవుతుందా? పోలింగ్ తప్పదా? అనే ప్రశ్నలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ అంశం ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలోని ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో కాంగ్రెస్ మూడు స్థానాలను సునాయసంగా గెలుచుకుంటుంది.మరో స్థానం విషయంలో అనుమానంగా ఉంది. ఈ స్థానాన్ని అటు ఎంఐఎం,ఇటు సిపిఐ ఆశిస్తున్నాయి.కాంగ్రెస్‌కు ఉన్న బలానికి వీళ్ల సీట్లు తోడైనా.. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల ఓట్లు తప్పనసరి కానున్నాయి. అయితే ఆఒక్క సీటుఎన్నిక అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇప్పటిలెక్క ప్రకారం ఒక ఎమ్మెల్సీ సీటుకు 20

మంది ఎమ్మెల్యేలు

ఓట్లేయాలి. అసెంబ్లీ లెక్కల ప్రకారం కాంగ్రెస్,సిపిఐ కలిసి 66 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బిఆర్‌ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.బిజెపికి 8,ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేల బలం ఉంది. కాంగ్రెస్‌కు ఉన్న 65 మంది ఎమ్మెల్యేల బలం ఆధారంగా మూడు పదవులు పక్కాగా వస్తాయి. బిఆర్‌ఎస్‌కు ఉన్న 38 మంది ఎమ్మెల్యేల ప్రకారం ఒక్కసీటుఖాయం, బిఆర్‌ఎస్‌కు 20మంది ఎమ్మెల్యేల ఓట్లు పోను ఇంకా 18 మంది ఎమ్మెల్యేల ఓట్లు అదనంగా ఉంటాయి. బిఆర్‌ఎస్ రెండు సీట్లు గెలవాలంటే మరో ఇద్దరు ఎమ్మెల్యేల బలం అవసరం. కాంగ్రెస్‌లో 60

>>2

## రూ.3.10 లక్షల కోట్లతో
# కొత్త బడ్జెట్!

### రూ.65 వేల కోట్ల లోటు
### గ్యారంటీ పథకాలకు పెద్ద పీట
### వ్యవసాయానికి రూ.43 వేల కోట్లు!



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. ఈ నెల రెండో వారం నుంచి బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. దీంతో బడ్జెట్ అంచనా కేటాయింపులు వేయడంలో ఆర్థిక శాఖ తలమునకలవుతోంది. ఇప్పటికే అన్ని శాఖల నుండి ప్రతిపాదనలు స్వీకరించగా, ప్రస్తుతం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వాటికి సంబంధించిన ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వస్తున్నారు. మరోపక్క ఏ శాఖకు ఎంత నిధులు అవసరం. అమలు చేయాల్సిన పథకాలకు ఏ మేరకు అవసరం ఉంటుందనే అంశాలపై ఆర్థిక శాఖ ఓ అంచనాకు వచ్చింది. ఈ సారి రాబడులపై భారీ ఆశలు ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. వచ్చే కొత్త బడ్జెట్ దాదాపు రూ.3.10 లక్షల కోట్ల వరకూ ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.91 లక్షల కోట్లతో తెలంగాణ అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇదే సమయంలో ఈ

>>2

### పట్టభద్రుల ఎమ్మెల్సీగా
## అంజిరెడ్డి విజయం
### ఆనందోత్సాహాల్లో బిజెపి శ్రేణులు



**రామచంద్రాపురం, మార్చి 5, ప్రభాతవార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసిన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణానికి చెందిన డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి జయకేతనం ఎగరేశారు.అంజిరెడ్డి విజయంతో సంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో రాణించాలన్న లక్ష్యంతో అంజిరెడ్డి తరుచూ సామాజిక

>>2



బుధవారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్

# నటించేవారిని పట్టేస్తా..

### పనితీరుపై నివేదికలు ఇవ్వక పోయినా ఎవరు ఏంటో తెలుసు
### నా తీరుతో పొసగకపోతే అధిష్ఠానానికి ఫిర్యాదు చేయండి
### -ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్,మార్చి 5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అనబంధ సంఘాల నేతలు ఎవరు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారో, ఎవరు నటిస్తున్నారో అట్టే పట్టేస్తాను పార్టీ అంతర్గత వ్యవహారాలను బయట ఎవరు చర్చించవద్దని ఎఐసిసి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ హెచ్చరించారు. గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ అధ్యక్షతన అనుబంధ సంఘాల చైర్మన్‌లతో బుధవారం సమావేశం కాగా అందులో ముఖ్య అతిధిగా మీనాక్షి నటరాజన్ పాల్గొని మాట్లాడుతూ ఇంటి విషయాలు బయట చర్చిస్తే చర్యలు తీసుకొంటామని తెలిపారు. హద్దుమీరి ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని వివరించారు. నేనుపార్టీ సంస్థాగత క్రమశిక్షణ వ్యవహారంలో అత్యంతకఠినంగా ఉంటానని నా తీరు నచ్చకపోతే సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేసుకోవచ్చని ఆమె అవకాశం కూడా కల్పించారు. అనుబంధసంఘాల చైర్మన్‌లు పెర్ఫార్మన్స్ నివేదికలు అందజేయగా మీరు నివేదికలు ఇవ్వకపోయినా ఎవరు పనితీరు ఏంటని తెలుసు అని ఆమె అన్నారు. పార్టీకోసం సమయం ఇవ్వండని దిశ నిర్ధేశించారు. నేతలు నిజాయితీగా పార్టీ కోసం పనిచేయాలని అలక్ష్యంగా వ్యహరిస్తే ఊరుకునేది లేదని ఖరాఖండిగా ఆమెచెప్పారు.పార్టీని క్షేత్రస్థాయిలో

>>2

# ఇంకా ఎదురు చూపులే

### యుద్ధ ప్రాతిపదికన డీవాటరింగ్..
### బురదను తొలగించేందుకు వాటర్ జెట్లు
### పన్నెండు రోజులైనా దొరకని కార్మికుల ఆచూకీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి5 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగి 12రోజులు గడిచినా టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ ఇంకా తెలియరాలేదు. టన్నెల్‌లో కన్వేయర్ బెల్ట్ ను రీస్టార్ట్ చేయడంతో మట్టి తోడివేత పనులు జరుగుతున్నాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కట్టింగ్ కూడా పూర్తి స్థాయిలో పూర్తికాకపోవడంతో ప్రొక్లెయిన్‌లతో మట్టి తోడివేత పనులు వేగవంతం చేయనున్నారు. జీపీఆర్ మెషిన్లు ఎనిమిది ప్రాంతాలను గుర్తించగా ఇప్పటికే నాలుగు ప్రాంతాల్లో తవ్వకాలు పూర్తయ్యాయి. మిగతా నాలుగుచోట్ల తవ్వకాలు ప్రారంభించారు. అయితే ఊట నీరు, ఉబికి వస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నది. లోకో ట్రైన్ చివరి ప్రమాద ఘటన స్థలానికి వెళ్లేలా చర్యలు వేగవంతం చేస్తున్నారు. ప్రమాద స్థలంలో 8మీటర్ల వరకు బురద మట్టి పేరుకుపోవడంతో మట్టి తొలగింపు మనుషుల ద్వారా చేయడం ఇబ్బందిగా మారింది. అయితే కన్వేయర్ బెల్ట్ రీస్టార్ట్ కావడంతో గంటకు సుమాకు 800టన్నుల బురదను బయటకు పంపే చర్యలు జరుగుతున్నాయి. టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో, సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ బుధవారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సహాయక బృందాలు కొనసాగిస్తున్న పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనాతో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోనీ శిథిలాలను తొలగించడం జరిగిందని, రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ శిథిలాలను తొలగిస్తూ గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని, వాటరింగ్‌ప్రక్రియ వేగంగా జరుగుతుందని, టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న సహాయక బృందాలు సమన్వయంతో నిరంతరం శ్రమిస్తున్నాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు తోపాటుఢిల్లీ నుండి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం, టన్నెల్ ప్రమాద

>>2

## భారత్, చైనాపై అమెరికా
# ప్రతీకార సుంకాలు
### ఏప్రిల్ 2 నుంచి అమలు: అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 5:** అమెరికా అధ్యక్ష బాధ్యతలుచేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లోడొనాల్డ్‌ట్రంప్‌ప్రసంగించారు. పదవిచేపట్టిన ఆరువారాల్లోతానుచేసినపనులు సాధించిన విజయాలపై ఆయన చెప్పారు. నాలుగేళ్లు, ఎనిమిదేళ్లలోసాధించిన దానికంటే ఎక్కువగా తాను 43 రోజుల్లోనే సాధించానని అన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని ఈసందర్భంగా పలుదేశాలపై విధిస్తున్న సుంకాల అంశం కూడా ప్రస్తావించారు. భారత్, చైనా సహా పలుదేశాలపై ఏప్రిల్ రెండునుంచి ప్రతీకార సుంకాలు అమలుచేస్తామని ప్రకటించారు. కొన్ని దేశాలు దశాబ్దాలపాటు మాపై ట్యారిఫ్‌లు విధిస్తున్నాయి. ఇపుడు మా సమయం వచ్చింది. సగటునచూస్తే ఐరోపా సమాఖ్య చైనా, బ్రెజిల్, భారత్ వంటి చాలాదేశాలు మానుంచి అధికంగా వసూలుచేస్తున్నాయన్నారు. భారత్ మాపై 100శాతానికి పైగా ఆటో ట్యారిఫ్‌లు విధించింది. ప్రస్తుత వ్యవస్థలపై అమెరికాకు ఎక్కడా న్యాయం జరగలేదు. అందుకే ఏప్రిల్2నుంచి ఆయా దేశాలపై మేం కూడా ప్రతీకార సుంకాలు విధిస్తామన్నారు.వాళ్లు ఎంత విధిస్తే మేం అంతే వసూలుచేస్తామని వీటివల్ల అమెరికా మరింత సంపన్నంగా మారుతుందన్నారు. గొప్పదేశంగా మళ్లీ అవతరిస్తుందని వాస్తవానికి ఏప్రిల్ ఒకటినుంచే అమలుచేయాలని భావించా. కానీ ఏప్రిల్‌ఫూల్ అనే మీమ్స్ బారిన పడలేనని ట్రంప్ అన్నారు. అమెరికాలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ మళ్లీ తిరిగొచ్చిందని ట్రంప్ అన్నారు. జవనిచ20న బాధ్యతలుచేపట్టిన తర్వాతనుంచి గత ఆరువారాల్లో 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలుచేసానన్నారు. మరో 400 కార్యనిర్వాహక చర్యలుచేపట్టానని తెలిపారు. ఈ ఎన్నికల్లో నా విజయం తప్పనిసరి అనే స్థితి వచ్చిందని, దశాబ్దాల్లో ఎన్నడూ చూడని గెలుపు అని అమెరికాకు పాతరోజులు తిరగొచ్చాయని ఇకమేల్కోవాల్సిన అవసరం లేదన్నారు. క్యాపిటల్ హిల్‌భవనంలో అధ్యక్షుడి ప్రసంగానికి డోజ్

>>2

# సిఎం రేవంత్ నన్ను సస్పెండ్ చేయించారు
### కులగణనపై ఆయనతో చర్చకు సై: తీన్మార్ మల్లన్న ఛాలెంజ్



హైదరాబాద్‌లో మీడియాతో మల్లన్న

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా తీన్మార్ మల్లన్న హాట్ కామెంట్స్ చేశారు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమన్నారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ తనను సస్పెండ్ చేయించారు అంటూ మల్లన్న కామెంట్స్ చేశారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మల్లన్న బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో చూస్తా మన్నారు."నన్ను సస్పెండ్ చేస్తే బీసీఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళుపక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూ ఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే చప్పట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు

>>2





న్యూఢిల్లీలో బుధవారం జరిగిన జాతీయ భద్రతా చిక్కులు, వ్యూహాత్మక సంసిద్ధతపై జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న నీతి ఆయోగ్ సిఇఒ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం

# రేపు ఢిల్లీకి సిఎం

## ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు ఖరారు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నారు. సిఎం రేవంత్ రెండు రోజులు పాటు అక్కడే ఉండే అవకాశం ఉందని పిసిసి వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ నెల 7,8 తేదీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపిక తుది రూపానికి వచ్చే అవకాశం ఉందని పిసిసి వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నెల 7,8 తేదీల్లో ముఖ్యమంత్రి ఢిల్లీలోనే ఉంటుండడంతో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ పిసిసిఅధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కోర్ కమిటీ మొత్తం ఢిల్లీలో అందుబాటులో ఉండడం వల్ల ఏఐసిసితో చర్చించి అభ్యర్థులు ఎంపికపై తుది నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని పిసిసి వర్గాలు పేర్కొంటున్నాయి.

ఏఐసిసి క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే జాబితా ప్రధానంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు కొనసాగుతున్న నేపథ్యంలోనే ఏఐసిసి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ఇప్పటికే రేవంత్ రెడ్డి వద్ద కోర్ కమిటీ సమావేశమయ్యింది. అభ్యర్థుల ఎంపిక కోసం అనుసరించాల్సిన విధి, విధానాలపై దాదాపు గంట పాటు చర్చ కొనసాగింది. విధి, విధానాలకు లోబడి ఉన్న ఆశావహుల జాబితాను సిద్ధం చేయనున్నారు. అర్హులను సామాజిక వర్గాల వారీగా సమతుల్యత పాటించే విధంగా జాబితాను సిద్ధం చేసి ఏఐసిసికి నివేదించనున్నారు. ముఖ్యమంత్రితో కూడిన కోర్ కమిటీ నివేదించిన జాబితాను ఏఐసిసి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటుంది.

# గ్రూప్-1 పోస్టులపై తప్పుడు వార్తలను ఖండించిన టిజిపిఎస్సీ

## త్వరలోనే గ్రూప్-1 ఫలితాలు వెల్లడిస్తామని ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** గ్రూప్-1 పోస్టులపై తప్పుడు వార్తలను టీజీపీఎస్సీ ఖండించింది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని టీజీపీఎస్సీ ఫిర్యాదు చేసింది. తప్పుడు వార్తలపై పోలీసులకు టీజీపీఎస్సీ అధికారులు ఫిర్యాదు చేశారు.

అతి త్వరలోనే గ్రూప్-1 ఫలితాలు వెల్లడిస్తామన్న టీజీపీఎస్సీ అతి త్వరలోనే మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని వెల్లడించింది. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్లవారీగా మార్కులు ఉంచుతామని, గ్రూప్-1 నియామక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని తెలిపింది. ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. అభ్యర్థులు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని టీజీపీఎస్సీ సూచించింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

>> కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని అందుకుంటూ వస్తున్నారు. రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకున్న అంజిరెడ్డి ఆ పాఠశాల నుంచే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు,పరీక్ష సామాగ్రిని అందించడంతో పాటు తాగునీటి ట్యాంకర్ల ద్వార మంచినీటి సరఫరా చేస్తూ వచ్చారు. 2002లో ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి సేవలందించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు యత్నించి టికెట్ రాకపోవడంతో వైఎస్ఆర్‌సిపిలో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లె స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఓటమి చవిచూశాక భారతీయ జనతా పార్టీలో భారతీ నగర్ డివిజన్ నుంచి అంజిరెడ్డి సతీమణి సి గోదావరి పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థి వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి టికెట్ కోసం అంజిరెడ్డి ప్రయత్నం చేసిన సఫలీకృతులు కాలేకపోయారు చివరగా బిజెపి పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసి ఎమ్మెల్సీగా విజయం సాధించారు.

# ఆ ఒక్కటిపైనే 'ఇద్దరి' గురి!

>> మంది ఎమ్మెల్యేలు ఓట్లు వేయగా ఇంకా ఐదు ఓట్లు మిగులుంటాయి. సిపిఐ ఒక్క ఓటును కూడా కలిపితే మిగులు ఓట్లు 6 అవుతాయి. ఇక ఎంఐఎం ఏడుగురు ఎంఎల్ఏల ఓట్లను కూడా కలుపుకుంటే 13ఓట్లవుతాయి. అయినా ఏడుగురు ఎమ్మెల్యేల బలం తక్కువగా ఉంటుంది. ఆ లెక్కన కాంగ్రెస్ నాలుగో సీటు గెలవాలంటే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల ఓట్లు తప్పక అవసరం అవుతాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం బలం 38 మంది అయితే, రెండో స్థానం కోసం ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపితే ఎన్నిక అనివార్యం అవుతుంది. కాంగ్రెస్‌కు నాలుగు సీట్లు ఎందుకు ఇవ్వాలని బిఆర్ఎస్ అనుకుంటే పరిస్థితి ఎన్నికల దాకా వెళ్తుంది. బిఆర్ఎస్ ఇద్దరితో నామినేషన్లు వేయించిన తర్వాత ఎన్నిక అనివార్యమైతే ఇప్పుడు 38 మంది ఎమ్మెల్యేలకు విప్ జారీ చేస్తుంది. విప్ జారీ చేస్తే పార్టీ తరపున పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులకు కచ్చితంగా పార్టీ ఎమ్మెల్యేలందరూ ఓట్లు వేయాల్సిందే. ఒకవేళ ఎవరైనా విప్‌ను ధిక్కరించి క్రాస్ ఓటింగ్ చేస్తే అప్పుడు ఆ ఎమ్మెల్యేపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు బిఆర్ఎస్ పార్టీ లేఖ రాస్తుంది. స్పీకర్ స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ వేసిన పిటీషన్లు సుప్రీంకోర్టు విచారణలో ఉన్నాయి. ఈ తరుణంలో విప్ ధిక్కారం అంశం బిఆర్ఎస్‌కు ప్రధాన అస్త్రంగా మారనుంది.

# నటించేవారిని పట్టేస్తా..

>> సంస్థాగతంగా పటిష్ఠంగా ఉంచేందుకు స్థానిక అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని సూచించారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసినవారికి మాత్రమే పదవులు దక్కుతాయని అన్నారు. ఇదిఇలా ఉంటే మీనాక్షి నటరాజన్ పార్టీలో నేతలను మూడు విభాగాలు వర్గీకరణ చేసినట్లు తెలిసింది. మొదటి వర్గీకరణలో మొదటి నుంచి కాంగ్రెస్ సైద్ధాంతిక ఆలోచనతో కష్టకాలంలోకూడా పార్టీని వీడని అసలు సిసలైన కాంగ్రెస్ వాదులు మొదటి విభాగంలో ఉంటారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌లోకి వచ్చి చేరినవారు రెండోవిభాగంలోకి చేర్చినారు.

మూడో విభాగంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పార్టీలోకి చేరినవారు ఉంటారు. పార్టీ సంస్థాగత మార్పులు, నామినేటేడ్ పదవులు ఇచ్చేప్పుడు ఆయా విభాగాల వర్గీరకణలో ఉన్న శ్రేణుల పనినతీరు గణన చేసి ఇచ్చేలా ప్రమాణాలు ఆమె రూపొందించారని ప్రచారం జరుగుతోన్నది.

## బిఆర్ఎస్ పాపాలతోనే

# గోదావరి బేసిన్‌లో నీటి కష్టాలు

## 512టిఎంసిలు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన బిఆర్ఎస్ పాలకులు

## ఇష్టాగోష్టిలో నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 5,ప్రభాతవార్త:** గోదావరి బేసిన్‌లో నీటి కష్టాలు తలెత్తడం అంతా బిఆర్ఎస్ పాపమే అని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఇష్టాగోష్టి సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే ఎక్కువగా తెలంగాణలో వరి పంట దిగుబడి వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. రబీసీజన్‌లో 56లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని ఆయన తెలిపారు. రబీసీజన్‌లో నీటిని ఆయా ప్రాజెక్టుల నుంచి ఆన్అండ్ఆఫ్ విధానంలో నీళ్ళు ఇస్తున్నామని వాటి కార్యచరణ ప్రణాళిక కూడా రూపొందించి తడులకు పకడ్బందిగా వరి పంటకు ఇబ్బంది రాకుండా విడుదల చేస్తున్నామని తెలిపారు. తక్కువ నీటిని సమర్థవంతంగా వినియోగించడమే కాకుండా ఇతర పంటలు ఉద్యానవన పంటలకు కూడా ఈ నీరు అందుతోందని ఆయన వివరించారు. కృష్ణా,గోదవరి బేసిన్‌లో రైతులు ఇబ్బంది పడుతున్నారంటే కారణం బిఆర్ఎస్ చేసిన పొరపాటులే అని ఆయన సూత్రీకరణ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు 512టిఎంసిల కృష్ణానీరు ధారదత్తంచేశారని కెసిఆర్, బిఆర్ఎస్‌పాలనపై ఆయన దుమ్మెత్తిపోశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూల్స్ మార్చాలని ఒత్తిడి తెచ్చామని తెలిపారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడమే అత్యంత నష్టదాయకమైందని ఆవేదన చెందారు. మేడిగడ్డ వద్ద ప్రమాదరక్షణ చర్యలు చేపట్టకపోతే ఊళ్ళకు ఊళ్ళు కొట్టుకుపోతాయని ఎన్‌డిఎస్ఏ రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. హరీష్‌రావు తప్పుడు ఆరోపణలు మానుకొని సహకరించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 06-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల సప్తమి ఉ.10.51
రోహిణి రా.12.05
వర్జ్యం సా.4.26-5.57
దు.ఉ.10.29-11.16, 2)మ.3.13-4.00
శుభసమయం : ఉ.8.00-9.00, సా.6.15-7.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. రంగాలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం :** బంధువులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకొంటారు. ఆకస్మిక ధన లాభం.

**మిథునం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆధ్యాత్మిక చింతన.

**కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు.

**సింహం:** ఉద్యోగాల స్థాన మార్పులు వుంటాయి. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. మిత్రుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది

**తుల :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన నిదానంగా ముందుకు సాగుతారు. క్రయ విక్రయాలు.

**మకరం:** ముఖ్యుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మీనం :** మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుతుంది. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హస్తినలో విరిసిన తెలంగాణ సంస్కృతీ శోభ

## రాష్ట్రపతి భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



బుధవారం న్యూఢిల్లీలో "వివిధతా కా అమృత్ మహోత్సవ్'లో రాష్ట్రపతి ముర్ముకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** రాష్ట్రపతి భవన్‌లో "వివిధతా కా అమృత్ మహోత్సవ్" ఘనంగా ప్రారంభమైంది. బుధవారం నాడు భారత రాష్ట్రపతి "శ్రీమతి ద్రౌపది ముర్ము" ముఖ్య అతిథిగా రాష్ట్రపతి భవన్ లోని అమృత్ ఉద్యాన్ లో ఏర్పాటు చేసిన "వివిధతా కా అమృత్ ఉత్సవ్" ప్రారంభం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల స్టాళ్ళను సందర్శించారు. కాగా తెలంగాణ పెవిలియన్‌కు విచ్చేసిన రాష్ట్రపతిని గవర్నర్, డిప్యూటీ సిఎం సాదరంగా ఆహ్వానించి తెలంగాణ చేనేత కళాకారుల పనితనాన్ని, చేతివృత్తుల ప్రాముఖ్యతను స్వయంగా వారికి వివరించారు. అగ్గి పెట్టెలో పట్టే విధంగా చేతితో చీర నేసిన సిరిసిల్ల నేతకారుల పనితీరును రాష్ట్రపతి ప్రముఖంగా ప్రశంసించారు. నేసే విధానాన్ని చేనేత కళకారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ సిఎం స్టాళ్లన్నింటినీ కలియతరిగి వాటి నిర్వాహకులతో ముచ్చటించారు. ప్రధాన కార్యక్రమం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించిన "గుస్సాడి" నృత్యం చూపరులను ఆకట్టుకుంటుంది. ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి అన్ని దక్షిణాది రాష్ట్రాల గవర్నర్లు, సంబంధిత మంత్రులు హాజరయ్యారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ చేపట్టిన "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"లో భాగంగా గత సంవత్సరం నుండి భారత రాష్ట్రపతి కార్యాలయ ఆధ్వర్యంలో ఈ వివిధతా కా అమృత్ ఉత్సవాలు జరుపుతున్నారు. భారతదేశంలోని సాంస్కృతిక, భాషా, సంప్రదాయ వైవిధ్యాన్ని పురస్కరించుకుంటూ "భిన్నత్వం లో ఏకత్వం" అనే స్ఫూర్తిని చాటి చెప్పటమే ఈ కార్యక్రమ లక్ష్యం. ఈ ఉత్సవాలలో అన్ని దక్షిణ భారత భారత రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. అందరికీ ఉచితంగా ప్రవేశ సదుపాయం కల్పించారు. ఈ నెల 6వ తేదీ నుండి 9వతేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సైతం పెవిలియన్ ఏర్పాటు చేసింది. ఈ పెవిలియన్‌లో రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలు గజం అంజయ్య,గజం గోవర్ధన్‌లతో సహ 20మంది వివిధ ప్రాంతాల ప్రముఖ చేనేత కార్మికులు,20 మంది హస్తకళా నిపుణులచే స్టాళ్ళు ఏర్పాటు చేయబడ్డాయి. అంతే కాకుండా ముగ్గురు హస్తకళా నిపుణులు స్వయంగా ఆయా వస్తువుల తయారీ పద్ధతిని అతిధులకు చూపించనున్నారు. అదే విధంగా అతిధులకు నోరురించే విధంగా తెలంగాణ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్సు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అతిధులను అలరించడానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కళా రూపాలైన ఒగ్గు డోలు, పేరిణి, గుస్సాడీ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

# రూ.3.10 లక్షల కోట్లతో కొత్త బడ్జెట్!

>> బడ్జెట్‌లో 6 గ్యారంటీ పథకాలతో పాటు, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతన ఇవ్వనుంది. ఈ మేరకు ఈ కొత్త బడ్జెట్‌లో వ్యవసాయానికి సుమారు రూ.40వేల కోట్లు కేటాయింపులు చేయనున్నట్లు సమాచారం. ఈమేరకు దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి సమర్పించారు. ఈమొత్తంలో రైతు భరోసాకు సుమారు రూ.18 వేల కోట్లు, రైతు బీమాకు రూ.1,500 కోట్లు పోను మిగిలిన వాటిలో ఎక్కువ భాగం వేతనాలు చెల్లింపులకు కేటాయించనుంది. అలాగే సంక్షేమ, అభివృద్ధికి నిధులు భారీగా కేటాయిస్తోంది. ఈ నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అప్పుల కిస్తీలు, వాటి వడ్డీల కింద అధిక నిధులు కేటాయిస్తోంది. ప్రధానంగా ఆరు గ్యారంటీల్లో చేయూత పెన్షన్, మహాలక్ష్మి ...మ్‌లో స్కీంలో భాగమైన మహిళలకు నెలకు రూ.2,500 పథకాలు అమలుచేసేందుకు అవసరమైన నిధులు కేటాయి స్తోంది. అదేసమయంలో ఆదాయ లోటుపై చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్ర ఖజానాకు అనుకున్నంత మేర ఆదాయం రాలేదు. కనీసం రూ.45 వేల కోట్ల నుంచి రూ.50 వేల కోట్లు తగ్గనున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2.74 లక్షల కోట్ల రాబడి అంచనా వేసింది. అయితే 10 నెలల్లో అంచనాలు వేసిన దాంట్లో 66.57 శాతం అంటే రూ.1.82 లక్షల కోట్లు మాత్రమే వచ్చింది. మిగిలిన రెండు నెలల్లో ఇంకో 15 శాతం వచ్చినా దాదాపు 20 శాతం భారీ లోటు ఉంటుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. దీంతో వచ్చే ఏడాదికి సంబంధించి అంచనాలపై తర్జనభర్జన పడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు 65 వేల కోట్ల వరకూ లోటు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర గ్రాంట్లలో భారీగా కోత పడటంతో రాష్ట్ర ఆర్థిక ద్రవ్య లోటు రూ.58,586 కోట్లను దాటింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. దాదాపు రూ.13 వేల కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముల నుంచి రావాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.6 వేల కోట్లు కూడా రాలేదని అధికారులు చెబుతున్నారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లోనూ తెలంగాణకు అంతగా నిధులు ఇవ్వలేదు. కేవలం పన్నుల వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే సర్దుబాటు లేదు. కేంద్రం కూడా ఈసారి బడ్జెట్‌ను గతం కంటే రూ.2.5 లక్షల కోట్లు మాత్రమే పెంచింది. ఈవిధంగా ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే అవకాశం కనిపించడం లేదు. దీంతో నాన్ టాక్స్ రెవెన్యూ పెంచుకునేందుకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేసింది. దీని ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలపై పన్నుల భారం వేయకుండా, ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్ ఎంత ఉంటుందా అనే ఆసక్తి నెలకొన్నది.



పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు వ్యతిరేకంగా బుధవారం అమృత్‌సర్‌లో ఆందోళన చేస్తున్న కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ సభ్యులు

# ఇంకా ఎదురు చూపులే

>> ప్రదేశంలో రోబోటిక్ సేవల కొరకు హైదరాబాద్ కు చెందిన విజు రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్లోకి వెళ్లినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్ ల ద్వారా బురదను తొలగించే పనులు ఎస్‌డిఆర్ఎఫ్ బృందాల ద్వారా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్ లో పల ఉన్న టన్నెల్ బోరింగ్ మిషన్ పై పేరుకుపోయిన మట్టిని తొలగించేందుకు వాటర్ జెట్ ల ను ఉపయోగించుకున్నట్లు వాటి పని తీరును అధికారులకు డెమో ద్వారా వివరించారు. కన్వేయర్ బెల్టు పునరుద్ధరించామని దానికి సంబంధించిన కమీషనింగ్ పని పూర్తి చేస్తున్నట్లు, రెస్క్యూ ఆపరేషన్ లో ఎదుర్కొంటున్న ఆటంకాలను అధిగమిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు వివరించారు. టన్నెల్ లోపల వెంటిలేషన్, లైటింగ్ సదుపాయాలను ముందుకు పొడిగించినట్లు తెలిపారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్‌బీసీ)లో సహాయక చర్యల కై ప్రత్యేకంగా వచ్చిన రెస్క్యూ బృందానికి ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. బుధవారం ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లో చేపడుతున్న పనులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... గత 12 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న అధికారులకు, సహాయక బృందాలకు నిరంతరాయంగా భోజనం కల్పిస్తున్న అధికారులతో, సహాయక బృందాలకు అందిస్తున్న ఆహారం విషయంపై సహాయక బృంద సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించి, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అధికారులు ,సహాయక బృందాలతో కలిసి అక్కడే భోజనం చేశారు. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం అజెండా ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కేబినెట్ సమావేశం ఎజెండాను ప్రభుత్వం ఫిక్స్ చేసింది. దాదాపు 35 అంశాలపై మంత్రి మండలి చర్చించనున్నట్టు తెలిసింది. ఎస్సీ వర్గీకరణ, బీసీ గణనకు మరోసారి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో నమోదు చేసుకున్న వివరాలతో తుది గణనకు కేబినెట్ ఆమోదం తెలుపనుంది. బీసీలకు రాజకీయ,విద్యా ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచే బిల్లులకు కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ, యాదాద్రి టెంపుల్ బోర్డు, హెచ్ఎండీఏ యాక్టు, టూరిజం పాలసీ, మైనింగ్ పాలసీ, భూభారతి మార్గదర్శకాలు, బీర్ల ధర పెంచిన విషయం మీదఎక్సైజ్ శాఖనోట్,ఎండోమెంట్ యాక్ట్‌సవరణ వంటిఅంశాలను కేబినెట్‌భేటీలో చర్చించనున్నట్టు సమాచారం. బడ్జెట్ సమావేశాల తేదీలను అధికారికంగా ఖరారు చేస్తారు. బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీలను తదితర వాటిని ఖరారు చేస్తారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించే గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోద ముద్ర వేయనుంది.

## భారత్, చైనాపై అమెరికా ప్రతీకార సుంకాలు

>> అధినేత బిలియనీర్ ఎలాన్ మస్క్ వచ్చారు. డోజ్‌పనితీరు, మస్క్‌పై ట్రంప్‌ప్రశంసలుకురిపించారు. గొప్ప ఉద్దేశ్యంతో డోజ్ సృష్టించామని దానికి అధినేత అయిన మస్క్ కూడా ఈరోజు మనతో ఉన్నారని, ఆయన చాలా కష్టపడిపనిచేస్తున్నారని అధ్యక్షుడు అనడంతో రిపబ్లికన్‌సభ్యులంతా లేచి నిలబడి చప్పట్లతో అభినందించారు. ప్రథమ మహిళ మెలానియా ట్రంప్‌కూడా హాజరయ్యారు. ఆమెపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆన్‌లైన్‌లో అశ్లీలతను అడ్డుకునేలా బిల్లు తీసుకురావడంలో మెలానియా కృషి ఎంతో ఉందని ఆమెకు ధన్యవాదాలని అన్నారు. ఈ బిల్లు ఆమోదించిన సెనేట్‌కు కృతజ్ఞతలు న్నారు. దీనితో సభ్యులంతా ఆమెకు లేచి నిలబడి తమ గౌరవప్రపత్తులను ప్రదర్శించారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైన

# మీనాక్షి నటరాజన్

## పార్టీ నేతలను 3 గ్రూపులుగా విభజన చేస్తూ సంచలన నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా కొత్తగా నియమితులైన మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వెంట రాగా ఆమె బుధవారం జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసానికి వెళ్లారు. రాష్ట్ర పరిస్థితులపై ఆమె చర్చించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా వచ్చినప్పటి నుండి హస్తం పార్టీ రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ నేతలను మూడు గ్రూపులుగా విభజించి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారు ఒక గ్రూప్. ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని రెండో గ్రూపుగా, అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన వారిని మూడో గ్రూపుగా విభజించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలోఈకేటగిరీల వారీగా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# నన్ను సస్పెండ్ చేయించారు

>> రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా? కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారని ఆరోపించారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు.

"నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు నా న్యూస్ ఆఫీస్ గాంధీభవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్‌కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పొరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నార్హు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు.

# బాబు రెండుకళ్లు ఎపి వైపే..

### ఆయన సమన్యాయం, రెండుకళ్ల సిద్ధాంతం వట్టిమాటలే
### చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రాజెక్టులకు మద్దతివ్వాలి
### మాజీ మంత్రి హరీష్‌రావు


బుధవారం సిద్దిపేటలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రిహరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సిఎం చంద్రబాబు సమన్యాయం, రెండు కళ్ల సిద్ధాంతం అన్ని వట్టి మాటలేనని అవే నిజమైతే తెలంగాణలో నిర్మిస్తున్న సమ్మక్కసాగర్, సీత మ్మసాగర్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వార్ధా, కాళేశ్వరం-3 టిఎంసిలు, పాలమూరు, డిండి, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అభ్యంతరం లేదని వెంటనే కేంద్రానికి, సిడబ్ల్యుసికి లేఖ రాసి మీ సమన్యాయం నిరూపించుకోవాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బాబు సమన్యాయం నిజమే అయితే పాలమూరులో వేసిన ఎన్‌జిటి కేసు విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఎపి సిఎం చంద్రబాబు నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నాడు నేడు నీటిని అక్రమంగా తరలించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో 8 మంది బిజెపి, 8 మంది కాంగ్రెస్ ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణ ప్రయోజనాలు కాపాడడంలో పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడ్డారు. కేంద్రంలో పలుకుబడి అడ్డం పెట్టుకొని బాబు చేసే కుట్రలకు బిజెపి ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. తెలంగాణ నీటి హక్కుల కోసం ఎప్పటికి పోరాటం చేసేది బిఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. కాళేశ్వరం నప్రాజెక్టును వ్యతిరేకించలేదని సముద్రంలో కలిసే నీటిని తీసు కెళ్తున్నామని తెలంగాణ, ఎపి రెండు కళ్ల లాంటివని రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని కోరుకుంటున్నారని ఎపి సిఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం, బిజెపి పక్షపాత దోరణి వలన తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే ధైర్యం లేదు చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదన్నారు. ఢిల్లీని చూస్తే రేవంత్‌కు భయం బాబు పట్ల గురు దక్షిణ అని దీంతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బాబుకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అయితే నాగార్జునసాగర్ ఎడమ కాలువను ఎండబెట్టి సాగర్ కుడి కాల్వ నుంచి నిండూ నీళ్లు ఎందుకు తీసుకపోతున్నావని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో ఎపికి తాత్కాలికంగా కేటాయించిన వాటా ప్రకారం 512 టిఎంసిలు రావాలి కానీ 655 టీఎంసిల నీరు వాడుకుంటున్నారని వివరించారు. నాగార్జున సాగర్, శ్రీశైలం నుంచి రోజుకు 2 టిఎంసిలు తీసుకుపోతున్నారని తెలిపారు. తెలంగాణకు సాగు, తాగు నీరు లేకుండా చేస్తున్నారని తెలిపారు. బాబు సమన్యాయం మాటల్లోనే ఉంది కానీ చేతల్లో ఆంధ్రకు మాత్రమే ఉందన్నారు. కృష్ణా జలాల్లో అన్యాయంగా నీళ్ల తీసుకపోయి తెలంగాణకు అన్యాయం చేసేది మీరు కాదా అని ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా 200 టిఎంసిలు గోదావరి నుంచి పెన్నా బేసిన్‌కు తరలించే ప్రయత్నం చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బచావత్ ట్రిబ్యునల్ గోదావరిలో 1480 టిఎంసిలను ఉమ్మడి ఎంపి కేటాయించగా అప్పటి ప్రభుత్వం జీవోల ప్రకారమే 968 టిఎంసిలు తెలంగాణకు కేటాయించారని గుర్తు చేశారు. కానీ వాడకంలో ఎప్పుడూ 200 టిఎంసిలు దాటలేదన్నారు. కెసిఆర్ సిఎం అయ్యాక గోదావరి నదిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో 240 టిఎంసిలతో కాళేశ్వరం ప్రాజెక్టును, 47 టిఎంసిలతో కల్వకుర్తి, 65 టిఎంసిలతో సమ్మక్కసాగర్, 12 టిఎంసిలతో వార్ధా ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. కానీ బాబు సిఎంగా కాగానే ఒక్కో ప్రాజెక్టు డిపి ఆర్‌లు వాపస్ వస్తున్నాయన్నారు. బాబు కేంద్రంలో ఉన్న పలుకబడితో డిపిఆర్‌లు వాపస్ వచ్చేలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2018 జూన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచా రం వ్యక్తం చేస్తున్నామని బాబు లేఖలో పేర్కొని కాళేశ్వరంను అడ్డు కోలేదని మాట్లాడం సరికాదన్నారు. బనకచర్ల ద్వారా 200 టిఎంసిలు తీసుకుపోయే ప్రయత్నం బాబు చేస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం అనేది తెలంగాణ లైఫ్ లైన్ అన్నారు. తెలంగాణపై బాబు ఎలాంటి ప్రేమ లేదన్నారు. బాబుకు బిజెపి వత్తాసు పలుకుతుందన్నారు. బాబు సమన్యాయం రెండు కళ్ల సిద్దాంతం కేవలం పెదవుల మీదనే ఉం దన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ చూస్తూ ఉరుకోదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దేవేందర్‌రెడ్డి, గుండు భూపేష్, వేణగోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గాయని కల్పనకు సాగుతున్న చికిత్స

### ఆత్మహత్య కాదన్న కుమార్తె

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), మార్చి5, ప్రభాతవార్త:** అపస్మారక స్థితిలో మంగళవారం రాత్రి కేపీహెచ్బీలోని హోలిస్టిక్ ఆసుపత్రిలో చేరిన గాయని కల్పనకు చికిత్స కొనసాగుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ మేరకు ఆమె ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. గాయని కల్పన నిద్ర మాత్రలు మింగారు. ఆమె ఊపిరి తిత్తుల్లో నీరు చేరడంతో వెంటిలేటర్పై చికిత్స అంది స్తున్నాం. కల్పనకు ఇన్ఫెక్షన్ ఉండటం వల్ల ఆక్సిజన్ అందిస్తున్నాం. ప్రస్తుతం గాయని ఆరోగ్యం నిలకడగా ఉంది అని వైద్యులు తెలిపారు.

**పరామర్శించిన గాయని,గాయకులు:** హాస్పిటల్ చికిత్స పొందున్న కల్పనను బుధవారం సునీత, గీతా మాధురి, శ్రీకృష్ణ, కారుణ్య పలువురు గాయని గాయకులు హాస్పిటల్‌కు వచ్చి పరామర్శించారు. కల్పన వైద్యం గురించి వారు డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

**అమ్మది ఆత్మహత్యకాదు: కుమార్తె:** మా అమ్మ ఆత్మహత్య చేసుకోలేదని, ఆమె తీసుకునే నిద్రమాత్రలు ఓవర్‌డోస్ వలనే ఇలా అయ్యిందని కల్పన కూతురు తెలి పింది. ప్రముఖ సింగర్ కల్పనా ఆత్మహ త్యాయత్నానికి పాల్పడినట్లు వస్తున్న వార్తలను ఆమె కూతురు తాజాగా ఖండించింది. ఆమెను చూడడానికి కేరళ నుంచి వచ్చిన ఆమె కూతురు కల్పనను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మా ఫ్యామిలీలో ఎటువంటిగొడవలు లేవని, మా అమ్మ నాన్న సంతో షంగా జీవిస్తున్నారని, నేను కూడా వారితో సంతో షంగానే ఉన్నానని తెలిపారు.

## రూ.5వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఎస్సై శంకర్



**కోరుట్ల, ప్రభాతవార్త:** పేకాట ఆడుతూ పట్టుబడ్డ వ్యక్తి వద్ద కోరుట్ల ఎస్సై రూపావత్ శంకర్ లంచం తీసు కుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. మండలంలోని జోగిని పల్లి శివారులో గత నెలలో మామిడితోటలో పేకాట ఆడుతూ ఎనిమిది మంది పట్టు పడగా వారి వద్ద నుండి రూ.23వేలు నగదును స్వాధీనం చేసుకొని కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఎనిమిది మం దిలో ఏడుమంది సెల్ ఫోన్లు తిరిగి ఇచ్చి రాయికల్ మం డలంలోని ఉప్పుమడుగు గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ సెల్ ఫోన్ మాత్రం ఇవ్వలేదు. శ్రీనివాస్ ఫోన్ తిరిగి ఇవ్వడానికి రూ. 5వేలు లంచం డిమాండ్ చేయగా బండారు శ్రీనివాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు బండారి శ్రీనివాస్ బుధవారం కోరుట్లలో శంకరయ్య ఎస్సైకి రూ.5వేలు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో వల పన్ని పట్టుకు న్నారు. ఈ సంద ర్భంగా డిఎస్పి రమణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, పోలీసులు లంచం కావాలని ప్రజలను పీడిస్తే తమను ఆశ్ర యించాలని, వాళ్లని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో పట్టుకొని కేసులు నమోదు చేస్తామని సూచిం చారు. పని చేయించుకోవడం ప్రజల ప్రాథమిక హక్కని, హక్కుకు భంగం కలిగిస్తూ లంచం తీసుకో వడం చట్టరీత్యా నేరమన్నారు.

## ఎల్ఆర్ఎస్-2020పై ఆర్కిటెక్ట్‌లకు అవగాహన
### నిర్వహించిన హెచ్ఎండిఎ అధికారులు

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్-2020పై ఆర్కిటెక్ట్‌లు హెచ్ఎండిఎ ఉన్నతాధికారులు అవగాహన తరగతులు నిర్వహించారు. బుధవారం బిఆర్‌కెఆర్ కాన్ఫరెన్సు భవన్‌లో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. సుమారు 160 మందికిపై ఆర్కిటెక్ట్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఎల్ఆర్ఎస్ నిబంధనలను వివరించారు. జి.ఓ.నెంబరు.28 పురపాలక శాఖ జారీ చేసిన విధివిధానాలను వివరించారు. ఓవర్ స్పేస్ చార్జీలు, నీటి వనరులు, ప్రాసెసింగ్ ఫీజు, ఒక వేళ తిరిస్కరిస్తే ఎలా తదితర అంశాలను వివరించారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన దరఖాస్తు తిరస్కరించబడితే, ప్రాసెసింగ్ ఛార్జీల కోసం 10 మినహాయించి 90 చెల్లించిన మొత్తంలో తిరిగి చెల్లించబడుతుందని, నీటి వనరులు/సరస్సులు నుండి 200 మీటర్ల లోపు ఉన్న ప్లాట్ల యొక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రాసెస్ చేయబడతాయని తెలిపారు. 26.08.2020 ముందు కనీసం 10 ప్లాట్లు రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా విక్రయించబడితే, అనధికార లేఅవుట్‌లలోని రిజిస్టర్ చేయని ప్లాట్ల రిజిస్ట్రేషన్‌ను అనుమతిస్తూ ప్రభుత్వం సవరణను జారీ చేసిందన్నారు. యజమానులు ఎల్ఆర్ఎస్ 2020 కింద దరఖాస్తు చేసినా చేయక పోయినా ఇది వర్తిస్తుందని తెలిపారు. అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు సాఫ్ట్‌వేర్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెస్ ఫ్లోను పాల్గొనేవారికి వివరంగా వివరించారు. మరింత సమాచారం కోసం, హెచ్ఎండిఎ 1800 599 8838 కాల్ సెంటర్‌కు ఉదయం 10.00 నుండి సాయంత్రం 6.00 గంటల కాల్ చేయవచ్చునని తెలిపారు.

## సబ్సిడీలో రైతులకు ట్రాక్టర్లు, డ్రోన్లు
### అంచనా వ్యయం రూ.50 నుండి 60 కోట్లు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** వ్యవసాయంలో యాంత్రీకరణపై దృష్టిపెట్టిన తెలంగాణ ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద అవసరమైన పనిముట్లను అందజేయాలని నిర్ణయించింది. ట్రాక్టర్లు, కల్టివేటర్లు, పురుగు మందులు పిచికారీకి డ్రోన్లు, పవర్ స్ప్రేయర్లు సహా సాగులో ఉపయోగపడే 20 పరికరాలను ఇవ్వనుంది. ఈ పరికరాలు సరఫరా చేసే కంపెనీలతో ఒప్పందం కోసం వ్యవసాయ శాఖ ఇప్పటికే ప్రక్రియను పూర్తి చేసింది. ఇక, సబ్సిడీ కింద ఇచ్చే యంత్ర పరికరాల కోసం రూ.50 రూ.60 కోట్ల దాకా ఖర్చవుతుందని అంచనా వేసింది. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలోనే వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఇది అమలుకు నోచుకోలేదు.

ఈ నేపథ్యంలో యాంత్రీకరణ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. సబ్సిడీ కింద రైతులకు అందజేయనున్న వ్యవసాయ పరికరాలలో 600 ట్రాక్టర్లు, 160 వరకు డ్రోన్లు ఉన్నాయి. దుక్కి కోసం ట్రాక్టర్లకు కల్టివేటర్, ప్లవ్, రోటవేటర్లు సహా అమర్చే వివిధ పరికరాలనూ అందజేయనుంది. ఇక, టెండర్లలో వెల్లడించిన వివరాల ప్రకారం 12వేల యూనిట్ల రోటావేటర్లు, 4వేల యూనిట్ల కల్టివేటర్లు, 2వేల యూనిట్ల ప్లవ్, 200 యూనిట్ల గడ్డికట్టే యంత్రాలు, భూమిపై గడ్డిని తొలగించే బ్రష్ కట్టర్లు 400, పొలం గట్లు వేసే బండ్ ఫోర్మర్లు 64, మొక్కల మధ్య ఉన్న కలుపు, గడ్డి తొలగించేందుకు 200 పవర్ వీడర్స్ అందివ్వనున్నారు. వీటితో పాటు మొక్కజొన్న కంకుల నుంచి గింజలుగా వేరుచేసే 80 యంత్రాలు, 420 వరకు పవర్ ట్రిల్లర్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే, 1620 లీటర్ల ట్యాంకుల సామర్థ్యంతో ఉన్న పవర్ స్ప్రేయర్లు 12వేలు, 1216 లీటర్ల స్ప్రేయర్లు 6,300, డీజిల్, కరెంటుతో నడిచే 1,,230 యూనిట్ల పంప్‌సెట్లు, నీటిని సరఫరా చేసే పీవీసీ, హెచ్‌డీపీఈ పైపులు 1,40,000, స్టోరేజీ బిన్స్ 50వరకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికారులు తెలిపారు.

## హీరా గ్రూప్ బాధితులకు ఎట్టకేలకు న్యాయం
### ఆస్తుల వేలం ద్వారా 25వేల కోట్ల రూపాయలు పైగా వచ్చే అవకాశం

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** హీరా గ్రూప్ బాధితులకు ఎట్టకేలకు న్యాయం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎపి హయాంలో చిత్తూరులో 2010 మొదలైన హీరా గ్రూప్ కార్యక లాపాలు ఆ తరువాత హీరా గోల్డ్, అనంతరం హీరా డైమండ్ దాని తదుపరి రియల్ ఎస్టేట్ ఇలా అనేక రంగాలకు విస్తరించి అమా యకుల నుంచి వందల కోట్ల రూపాయలను వసూలు చేసిన ఈ సం స్థ మూడేళ్ల క్రితం బిచాణా ఎత్తేయడం తెలిసిందే. దీనిపై తెలంగాణ సహా పలు రాష్ట్రాల పోలీసు లు కేసులు నమోదు చేయడం విదితమే. ఈ క్రమంలో ఈ సంస్థ అధినేత నౌహేరా షేక్‌ను ఆయా ప్రాం తాల పోలీసులు అరెస్టు చేసి జైళ్లకు తరలించగా చివరగా మ నీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలో దిగి విచారణ చేబట్టింది. అనంతరం ఈ సంస్థకు సంబంధించి దేశ వ్యాప్తంగా వున్న వందల కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసింది. ఇప్పుడు వీటిని వేలం వేసి బాధితులకు న్యాయం చేసేందుకు సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో హీరా గ్రూప్ ఆస్తులను వేలం వేసేందుకు ఈడీ రంగం సి ద్ధం చేసింది. దీనికి సంబంధించిన ప్రక్రియ వారం పది రోజుల్లో మొద లయ్యే వీలుంది. వేలం ద్వారా 25 వేల కోట్ల రూపాయలకు పైగా డబ్బు లను కూడగట్టాలని, తద్వారా నష్టపోయిన బాధితు లకు అందించాలని ఈడీ భావిస్తోంది. గతంలో నాగార్జున ఫైనాన్స్ తరహాలో ఈ ప్రక్రియ జరగనుంది. దీని తరువాత కోర్టు మార్గదర్శ కాలకు అనుగుణంగా బాధితులకు ఈడీ అధికారులు నగదు అందజేసే వీలుంది.

## రూ.14 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన కంపెనీ

### హైదరాబాద్‌లో మరో భారీ మోసం

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), మార్చి5, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక వడ్డీ ఆశ చూపి ఓ కంపెనీ రూ.14 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసింది. ఈ ఘటన నగరంలోని కూకట్పల్లిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. వెల్ విజన్ ఇన్ఫ్రా కంపెనీ పెట్టిన పెట్టుబడికి ప్రతి నెల ఫ్రిడ్జ్, టీవీలు బోనస్‌గా ఇస్తామని కస్టమర్లను ఆకర్షించింది. రూ.లక్షకు టీవీ, రూ.2 లక్షలకు వాషింగ్ మిషన్, రూ.3 లక్షలకు ఫ్రిడ్జ్ బోనస్‌గా ఇస్తామని చెప్పి నమ్మబలికింది. ఇలా కస్టమర్ల నుంచి ఏకంగా రూ.14 కోట్లు ముట్టిన తర్వాత బోర్డు తిప్పేసింది. మోసపోయామని గ్రహించిన బాధితులు కూకట్పల్లి పోలీసులను ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వెల్ విజన్ ఛైర్మన్ కందుల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశారు. 3 స్కీమ్లతో భారీగా ఇన్వెస్ట్మెంట్లు పెట్టించుకుని మొదటి స్కీంలో లక్షకు రెండు లక్షలు ఇస్తామంటూ నమ్మించి మోసానికి పాల్పడ్డారని పోలీసుల విచారణలో తేలింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు వేగవంతం చేయండి
### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, మార్చి 5 ,ప్రభాతవార్త :** నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేసి వచ్చే విద్యాసంవత్సరంలో తరగతులు ప్రారంభం అయ్యేలా నూతన మెడికల్ కాలేజీలు సిద్ధం కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆరోగ్య శ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు కార్యాలయంలో ఆయన నూతన మెడికల్ కాలేజీల నిర్మాణ పనులపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలలో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన మెడికల్ కాలేజీ ల నిర్మాణ పనుల పురోగతి పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ ఆర్‌వి కర్ణన్, టిజిఎంఎస్‌ఐడి ఎండ హేమంత్, డిఎంఇ డా. నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ డా. బీరప్ప, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సైబర్ నేరగాళ్ల బెదరింపులు

**నకిరేకల్, ప్రభాతవార్త మార్చి 5:** సైబర్ నేరగాళ్ల దాడులు రోజు రోజుకి దాడులు శృతిమించి పోతున్నాయి. సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తూ ప్రమాదాలు అనేక మార్గాలలో ప్రచారం చేస్తున్నప్పటికీ ఏదో మార్గంలో సైబర్ నేరగాళ్లు తమ దాడులు మరింత ముమ్మరం చేస్తున్నారు కు సంబంధించిన వీడియో ఒకటి సాక్షాత్తు నల్గొండజిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వీరేశంకి న్యూడ్‌కాల్స్‌తో సైబర్ నేరగాళ్లు అటాక్ చేసిన సంఘటన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోషల్ మీడియా అకౌంట్లో నుండి ఫోటోలను సేకరించి తద్వారా స్క్రీన్ రికార్డు పర్సనల్ నెంబర్ వాట్సాప్‌కి పంపి బెదిరించారు సైబర్ మోసగాళ్లు వీడియో కాల్ చేస్తున్నారని వెంటనే పసిగట్టిన వేములవీరేశం అప్ప టికప్పుడు అలర్ట్ అయ్యారు. వాట్సప్ చాటింగ్ ద్వారా ఎమ్మెల్యేకి బెదరింపు మెసేజ్‌లు పంపిన సైబర్ నేరగాళ్లు వీడియోలు ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేయాలా లేదంటే డబ్బులు పంపిస్తావా అంటూ బ్లాక్ మెయిలింగ్ చేయడంతో అప్రమత్తమైన ఎమ్మెల్యే వెంటనే పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు సల హాతో ఎమ్మెల్యే వేముల వీరేశం సైబర్‌నేరగాళ్ల నెంబర్ బ్లాక్‌చేశాడు. ఈ సం దర్భంగా సైబర్‌కాల్‌పై స్పందించిన ఎమ్మెల్యే సైబర్ నెరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.

## మహిళా సదస్సు ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

### పకడ్బందీ ఏర్పాట్లు చేయండి...అధికారులను ఆదేశించిన శాంతికుమారి



**హైదరాబాద్, మార్చి 5 ,ప్రభాతవార్త :** ఈ నెల 8న పరేడ్ గ్రౌండ్‌లో జరుగనున్న మహిళా సదస్సు ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. 8వ తేదీ సాయంత్రం కార్యక్రమం నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదికకు వచ్చి వెళ్లే మార్గాలు, ప్రధాన వేదిక వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్య్ర కమంలో ముఖ్యమంత్రి మహిళా శక్తి పాలసీని విడుదల చేస్తారని, మహిళా సమాఖ్యలకు అందజేయనున్న బస్సులను జెండా ఊపి ప్రారంభి స్తారన్నారు. అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికా రులను ఆదేశించారు. జిల్లాల నుంచి వచ్చే బస్సులకు బైసన్‌పోల్ మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏరి యాల్లో లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సిఎస ఆదేశించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సభకు హాజర య్యేవారికి సరిపడా తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, తగినన్ని మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని నిరంతరం పారిశుద్ధ్య ఏర్పట్లను పర్యవేక్షించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. స్టేజీల నిర్మాణం, బారికేడింగ్, లైటింగ్, పార్కింగ్, సీటింగ్ తదితర పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, మహిళా శిశు అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్.హరీష్, సెర్ప్ సిఈవో దివ్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఇ.వి.నర్సింహారెడ్డి ఇతర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో మళ్లీ కదలికత

### ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసుల జారీకి ఇంటర్ పోల్‌కు మరోమారు సిబిఐ సిఫార్సు
### ఇప్పుడైనా ఇద్దరు నిందితులు భారత్‌కు వచ్చేనా?

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మళ్లీ కదలిక వచ్చింది. గత ఏడాది మార్చి మొదటి వారంలో వెలుగు చూ సిన ఈ గోల్‌మాల్ వ్యవహారంపై ఎస్ఐబి ఫిర్యాదు మేరకు పంజగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా దీనిపై పశ్చిమ మండల డిసిపి నేతృత్వంలోని ప్రత్యేక బ బృందం విచారిస్తుండడం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడానికి ముందే ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న నాటి ఎస్ఐబి చీఫ్ ప్ర భాకర్ రావు, ఏడవ నిందితుడుగా వున్న మీడియా అధినేత శ్రవణ్ రావులు అమెరికాకు ఉడాయించడం విదితమే. అప్పటి నుంచి వీరిద్దరిని భారత్‌కు రప్పించి విచారణ చేసేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. ఇదే కేసులో మిగతా నలుగురు నిందితులు అరెస్టయి పది నెలలకు పైగా జైల్లో వుండి ఇటీవలే బెయిలుపై వి డుదలయ్యారు. కాగా అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై ఇంటర్ పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించి వారిని అరెస్టు చేసి భారత్‌కు తీ సుకు వచ్చేందుకు ఏడాదిగా చేస్తున్న ప్రయత్నాలు రెండు రోజుల క్రితం కొంతమేర ఫలించాయని తెలిసింది. నిబంధనల మేరకు విదేశాల్లో వుండే నేరగాళ్లను భారత్‌కు ర ప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిఐడి ద్వారా సిబిఐకి లేఖ రాసి, అక్కడి నుంచి ఇంటర్‌పోల్‌కు లేఖ పంపడం ఆనవాయితీ. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల విషయంలో ఇలాగే జరిగినా ఇంటర్‌పోల్ నుంచి ఇప్పటి వరకు రెడ్ కార్నర్ నోటీసు జారీ కాలేదు. ఆరు నెలల క్రితం ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు ఇంటర్‌పోల్ రెడ్ కా ర్నర్ నోటీసు జారీ చేసిందని, దీని ఆధారంగా హైదరాబాద్ పోలీసు బృందం అమెరికాకు వెళ్లిందని వార్తలు వచ్చినా ఇందులో నిజం లేదని తరువాత తేలింది. అప్పటి నుంచి రాష్ట్ర పోలీసు శాఖ ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ కోసం సిబిఐపై ఒత్తిడి తేవడంతో పాటు లేఖలు రాస్తూనే వుంది. మరోవైపు సిబిఐ అధికారులు కూడా ఫ్రాన్స్‌లోని లియోన్‌లో గల ఇంటర్‌పోల్ ప్రధాన కార్యాలయానికి పలుమార్లు లేఖలు రాయడం, ఫోన్‌లో సంప్రదింపులు జరుపుతూనే వుంది. ఓవైపు ఇంటర్‌పోల్ నుంచి ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసుకు సిబిఐ ప్రయత్నాలు చేస్తుండగా శ్రవణ్ రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకో ర్టు డిస్మిస్ చేసింది. ప్రభాకర్ రావు పిటిషన్లు విచారణలో వున్నాయి. వీరిద్దరిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు సిబిఐ చేస్తున్న ఒత్తిడి ఎట్టకేలకు ఫలించిందని స మాచారం. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు సిబిఐ తాజాగా మరోసారి చేసిన సిఫార్సులను ఇంటర్‌పోల్ అధికారులు పరిగణలో కి తీసుకున్నారని సమాచారం. దీంతో వీరిద్దరిపై వారం పది రోజుల్లోనే రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యే వీలుందని తెలిసింది. దీని తరువాత సిబిఐ అధికారులు రా ష్ట పోలీసుల సహకారంతో అమెరికాకు వెళ్లి ఇద్దరిని భారత్‌కు రప్పించే వీలుంది. అయితే పభాకర్ రావు, శ్రవణ్ రావులు ప్రస్తుతం అమెరికాను వీడి కెనడా, బెల్జియం లో తలదాచుకున్నారని సిబిఐ అధికారులకు సమాచారం అందింది. అయితే ఈ దేశాలు కూడా ఇంటర్‌పోల్ భాగస్వామ్య దేశాలు కావడంతో రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఎక్కడ వున్నా అరెస్టు కాకతప్పదని పోలీసులు చెబుతున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ సేకరణ) శాఖ

**ఫారం-VI**

కలెక్టర్/జాయింట్ కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
(సెక్షన్-ఉప నియమం (1) యొక్క నియమం (19) మరియు సెక్షన్-11(1) యొక్క చట్టం 30/2013)

**ప్రాథమిక ప్రకటన**

నెం. ఎఫ్/762/2025 తేది: 27.02.2025
నెం.: జి/183/2025 తేది: 28.02.2025
గెజిట్ నెం.: 10/2025 తేది: 28.02.2025

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా నారాయణపేట కొడంగల్ లిఫ్టు ఇరిగేషన్ నిర్మాణంలో భాగంగా ప్రెషర్ మైన్స్ కొరకు నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం కాచ్వర్ గ్రామం పరిధిలో మొత్తం ఎ.14.19 గుంటలు భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ నారాయణపేట వారు భావించుచున్నారు.

అందువలన పై తెల్పిన సదరు ప్రాజెక్టు కొరకు నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం, కాచ్వర్ గ్రామం యొక్క మొత్తం ఎ.14.19 గుంటలు విస్తీర్ణం గల భూమి ఈ దిగువ తెల్పిన విధంగా వివరణాత్మక వివరం ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించడమైనదని తెలుపడమైనది.

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూ స్వభావం | భూమి రకం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | ఆసక్తి గల వ్యక్తి పేరు | సరిహద్దులు: ఉ | తూ | ప | ద | చెట్లు: రకం | సంఖ్య | కట్టడాలు: రకం | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 99/3 | పట్టా | మెట్ట | 0.05 | చాకలి బాలప్ప తండ్రి : నర్సప్ప | గ్రామ హద్దులు | 105 | గ్రామ హద్దులు | 100 | - | - | - | - |
| 2 | 99/2/ఆ/1 | పట్టా | మెట్ట | 0.05 | చాకలి సతీష్ తండ్రి : అశోక్ | గ్రామ హద్దులు | 105 | గ్రామ హద్దులు | 100 | - | - | - | - |
| 3 | 99/2ఆ | పట్టా | మెట్ట | 0.05 | చాకలి నర్సింహా తండ్రి : బల్లప్ప | గ్రామ హద్దులు | 105 | గ్రామ హద్దులు | 100 | - | - | - | - |
| 4 | 99/2/2 | పట్టా | మెట్ట | 008 | చాకలి శ్రీకాంత్ తండ్రి : అశోక్ | గ్రామ హద్దులు | 105 | గ్రామ హద్దులు | 100 | వేప చెట్టు | 1 | రేకుల షెడ్(1) | - |
| 5 | 99/2అ | పట్టా | మెట్ట | 0.05 | చాకలి నరేష్ తండ్రి : బల్లప్ప | గ్రామ హద్దులు | 105 | గ్రామ హద్దులు | 100 | - | - | - | - |
| 6 | 105అ/అ2 | పట్టా | మెట్ట | 0.09 | బాలప్ప తండ్రి: చెన్నయ్య | గ్రామ హద్దులు | 106 | 99 | 112 | - | - | - | - |
| 7 | 105ఆ/ఆ/2 | పట్టా | మెట్ట | 0.32 | లింగప్ప తండ్రి: చిన్నాల హన్మంతు | గ్రామ హద్దులు | 106 | 99 | 112 | - | - | - | - |
| 8 | 104 అ | పట్టా | మెట్ట | 0.26 | కావలి అంజప్ప తండ్రి: లింగప్ప | 105 | గ్రామ హద్దులు | గ్రామ హద్దులు | 113 | - | - | - | - |
| 9 | 104 ఇ | పట్టా | మెట్ట | 0.16 | హన్మంతు తండ్రి : బాలప్ప | 105 | గ్రామ హద్దులు | గ్రామ హద్దులు | 113 | - | - | - | - |
| 10 | 104 ఈ | పట్టా | మెట్ట | 0.07 | కావలి లింగమ్మ భర్త: నర్సింహులు | 105 | గ్రామ హద్దులు | గ్రామ హద్దులు | 113 | ఫార్మ్ ఆయిల్ ఈతచెట్లు [illegible] | 10 05 01 | బావి మరియు డ్రిప్ | - |
| 11 | 113 ఇ/1 | పట్టా | మెట్ట | 0.15 | జట్ల అనంతయ్య తండ్రి : బాలయ్య | 104 | 111 | 114 | 124 | - | - | - | - |
| 12 | 113అ/అ/1 | పట్టా | మెట్ట | 0.01 | జలత రమేష్ తండ్రి : ఆంజనేయులు | 104 | 111 | 114 | 124 | - | - | - | - |
| 13 | 113 ఆ/1 | పట్టా | మెట్ట | 0.36 | జట్ల శ్రీనివాసులు తండ్రి : బాలయ్య | 104 | 111 | 114 | 124 | - | - | - | - |
| 14 | 113ఇ/2/2 | పట్టా | మెట్ట | 0.18 | అనసూయ భర్త : వెంకటరెడ్డి | 104 | 111 | 114 | 124 | - | - | - | - |
| 15 | 124 | పట్టా | మెట్ట | 1.34 | ఎం.వెంకటరెడ్డి తండ్రి : చెన్నారెడ్డి | 113 | గ్రామ హద్దులు | 123 | 138 | వేప చెట్టు | 1 | ఫెన్సింగ్ & [illegible] | - |
| 16 | 138అ/అ/1/2 | పట్టా | మెట్ట | 0.07 | రేకుల వెంకటేష్ తండ్రి : చెన్నప్ప | 124 | 139 | గ్రామ హద్దులు | 161 | - | - | - | - |
| 17 | 138అ/అ/2 | పట్టా | మెట్ట | 0.07 | ఆర్.శ్రీధర్ తల్లి : సౌభాగ్యలక్ష్మి | 124 | 139 | గ్రామ హద్దులు | 161 | - | - | - | - |
| 18 | 138అ/అ/1 | పట్టా | మెట్ట | 0.07 | రేకుల నరేష్ తండ్రి : చెన్నప్ప | 124 | 139 | గ్రామ హద్దులు | 161 | - | - | బోరు డ్రిప్ & పైప్ లైన్ | - |
| 19 | 139 | పట్టా | మెట్ట | 0.02 | రోడ్ NH167 | 140 | 141 | 138 | 160 | - | - | - | - |
| 20 | రోడ్ | ప్రభుత్వ | మెట్ట | 0.08 | ప్రభుత్వ భూమి | - | - | - | - | - | - | - | - |
| 21 | 149 ఆ1 | పట్టా | మెట్ట | 0.15 | వడిమింటి లక్ష్మమ్మ భర్త: రంగప్ప | 150 | గ్రామ హద్దులు | 141 | గ్రామ హద్దులు | - | - | - | - |
| 22 | 149 ఇ | పట్టా | మెట్ట | 0.15 | వడిమింటి లింగమ్మ భర్త: లింగప్ప | 150 | గ్రామ హద్దులు | 152 | గ్రామ హద్దులు | - | - | - | - |
| 23 | 150 అ/అ | పట్టా | మెట్ట | 0.14 | నంబి తిరుపతేష్ తండ్రి : రాజేష్ | 155 | 146 | గ్రామ హద్దులు | 149 | ఈత చెట్లు | 20 | - | - |
| 24 | 150 అ/అ | పట్టా | మెట్ట | 1.02 | పార్వతమ్మ తండ్రి: వెంకట్రాములు | 155 | 146 | గ్రామ హద్దులు | 149 | - | - | - | - |
| 25 | 151 | ప్రభుత్వ భూమి | మెట్ట | 0.06 | ప్రభుత్వ భూమి | 150 | 150 | 152 | 152 | - | - | - | - |
| 26 | 155 ఇ | పట్టా | మెట్ట | 0.24 | బి.రాఘవేందర్‌రెడ్డి తండ్రి: గోపాల్‌రెడ్డి | 157 | 156 | 163 | 150 | - | - | - | - |
| 27 | 155 ఆ | పట్టా | మెట్ట | 0.24 | సాయిరెడ్డి తండ్రి: గోపాల్‌రెడ్డి | 157 | 156 | 163 | 150 | - | - | - | - |
| 28 | 155 ఇ | పట్టా | మెట్ట | 0.14 | పట్టాదార్ బి.రాఘవేందర్‌రెడ్డి తండ్రి: గోపాల్‌రెడ్డి అనుభవదారుడు హెచ్.అంజప్ప తండ్రి: పెద్దతిమ్మప్ప | 157 | 156 | 163 | 150 | - | - | - | - |
| 29 | 155అ/1/1/2 | పట్టా | మెట్ట | 0.09 | హెచ్.అంజప్ప తండ్రి: పెద్దతిమ్మప్ప | 157 | 156 | 163 | 150 | వేప చెట్టు | 1 | - | - |
| 30 | 155అ/1/1/1 | పట్టా | మెట్ట | 0.08 | హెచ్.బాలప్ప తండ్రి: పెద్దతిమ్మప్ప | 157 | 156 | 163 | 150 | - | - | - | - |
| 31 | 155అ/1/1/3 | పట్టా | మెట్ట | 0.08 | జె.మహేందర్ తండ్రి: పెద్దతిమ్మప్ప | 157 | 156 | 163 | 150 | - | - | - | - |
| 32 | 157/2అ/1 | పట్టా | మెట్ట | 0.06 | జి.వెంకటేశ్వరమ్మ భర్త:గోపాల్‌రెడ్డి | 158 | గ్రామ హద్దులు | 162 | 155 | - | - | - | - |
| 33 | 157/1అ2 | పట్టా | మెట్ట | 0.13 | గదిరెడ్డి శ్రీలత భర్త: తిమ్మారెడ్డి | 158 | గ్రామ హద్దులు | 162 | 155 | దానిమ్మ చెట్లు టేకు చెట్లు | 122 32 | డ్రిప్ & పైప్ లైన్ | - |
| 34 | 157/1అ | పట్టా | మెట్ట | 0.20 | కొత్తపల్లి శ్వేత భర్త:వేణుగోపాల్‌రెడ్డి | 158 | గ్రామ | 162 | 155 | తుమ్మ జమ్మి | 1 1 | - | - |
| 35 | 158అ/3అ/2 | పట్టా | మెట్ట | 0.06 | కృష్ణయ్య గౌడ్ తండ్రి: నర్సాగౌడ్ | 160 | గ్రామ హద్దులు | 161 | 157 | వేప | 2 | - | - |
| 36 | 160 ఇ | పట్టా | మెట్ట | 0.17 | పటేల్ లక్ష్మీదేవమ్మ భర్త: నారాయణరెడ్డి | 139 | 159 | 138 | 158 | - | - | - | - |
| 37 | 161 ఆ/ఆ | పట్టా | మెట్ట | 0.14 | వసుంధర భర్త: శేఖర్‌రెడ్డి | 138 | 160 | గ్రామ హద్దులు | 157 | టేకు | 6 | పైప్ లైన్ | - |
| 38 | 161 ఆ2 | పట్టా | మెట్ట | 0.02 | చంద్రశేఖర్ గౌడ్ తండ్రి: అశన్న | 138 | 160 | గ్రామ హద్దులు | 157 | - | - | - | - |
| 39 | 161/ఆ 1/1 | పట్టా | మెట్ట | 0.10 | శేఖర్‌రెడ్డి తండ్రి: అనంత్‌రెడ్డి | 138 | 160 | గ్రామ హద్దులు | 157 | - | - | - | - |
| 40 | 161 ఆ/ఆ | పట్టా | మెట్ట | 0.18 | బస్వరాజ్‌గౌడ్ తండ్రి: నర్సాగౌడ్ | 138 | 160 | గ్రామ హద్దులు | 157 | వేప | 3 | - | - |
| 41 | 163 అ/1 | పట్టా | మెట్ట | 0.01 | జి.వెంకటేశ్వరమ్మ భర్త: గోపాల్‌రెడ్డి | 157 | 155 | గ్రామ హద్దులు | 154 | - | - | - | - |
| | మొత్తం | | | ఎ.14.19 గుంటలు | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (కేంద్ర చట్టము నెం.30/2013)లో న్యాయమైన నష్టపరిహారం మరియు పారదర్శక హక్కు యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల ప్రకారం వారందరికి ఈ ప్రకటన రూపొందించబడింది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, నారాయణపేట మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నారాయణపేట భూసేకరణ వారి కార్యాలయములో ఏదైనా పని దినములలో పరిశీలించుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్-కం-సరియైన ప్రభుత్వము సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు నిర్దేశిత విధంగా వారి పనిని సరిగా చేపటుట్ట కొరకు అవసరమైన అన్ని ఇతర చట్టాలను చేయుటకు మరియు భూమిలోనికి ప్రవేశించుటకు మరియు సరిగా చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తుపల్లాలు తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు అతని సిబ్బందిని అధికారిగా అధికారమిచ్చుటకు.

చట్టం సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ యొక్క ముందస్తు ఆమోదాలు లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు/కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూములపై ఏదేని ఋణభారములు సృష్టించుటకు కారణమగుట లేదా ఏదేని లావాదేవి ఏ వ్యక్తి చేయరాదు.

పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్ కొరకు ఆసక్తి/ప్రభావితమయ్యే వ్యక్తులందరి నుండి క్లైయింలు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే భూమిలో ఆసక్తి గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేది నుండి 60 (అరువది) రోజుల లోపల భూమిలో ఆసక్తి గల వ్యక్తులచే జిల్లా కలెక్టర్/అధీకృత సమక్షంలో సమర్పించవచ్చు.

సం/-.భూసేకరణ అధికారి & రాజస్వ మండలాధికారి, నారాయణపేట
సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) నారాయణపేట
సం/-. జిల్లా కలెక్టర్ నారాయణపేట

DIPR RO.NO: 741/LA/PP/Advt/Pub/2024-25

సమస్యలు చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారాలు ఆధారపడి ఉంటాయి.

-వివేకానంద

# ధర్మాసుపత్రుల కాయకల్ప చికిత్స

'వైద్యో నారాయణో హరి' అని ఎంతో గొప్పగా చెప్పుకునే నేల మనది. ఈ భూమ్మీద లభిస్తున్న వైద్యమంతా సాక్షాత్తూ ఆ ధన్వంతరి అంశ నుంచే ఉద్భవించిందని వేరే చెప్పనక్కర్లేదు. అందుకే దేశ విదేశాల నుంచి ఎన్నో అరుదైన రోగాలకు చికిత్స చేయించుకునే క్రమంలో ఎందరో రోగులు హైదరాబాద్‌నో, బెంగళూరునో, బొంబాయినో ఆశ్రయిస్తుంటారు. మేలైన వైద్యంతో సుఖసంతోషాలతో తిరిగి వారు తమ స్వస్థలాలకు చేరుకున్నట్లు వారి కృతజ్ఞతాపూర్వక చిరునవ్వులోనే అర్థమౌతుంది. అంత గొప్ప చికిత్సలున్నా అవన్నీ ప్రయివేటు వైద్యశాలలకే పరిమితమా? అనే సందేహం రాకమానదు. ప్రయివేటు వైద్యం సంపన్నులకే మరి మా మాటేమిటి అని సామాన్యులు అనుకుని వగచిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. నాలుగైదు దశాబ్దాలుగా 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అని ఓ రోగగ్రస్తతల్లి తన కూతురితో సర్కారు వైద్యమెలా ఉంటుందో చెప్పే పాట ఇది. అప్పట్లో మారుమోగిపోయేది. దాంతో ప్రభుత్వాలు కాస్త కన్ను తెరచి వైద్యంపట్ల దృష్టి సారించాయి. నిధుల కేటాయింపు, ప్రైవేటుకు పోటీగా ఆధునిక పరికరాలు, నైపుణ్య డాక్టర్ల నియామకం, వంటి సౌకర్యాలు మెరుగుపరిచాయి. అయితే మందుల విషయంలో ఇంకా ప్రభుత్వ వైద్యశాలలు ఇంకా వెనుకబడే ఉన్నాయన్న విషయాలు ఒక్కసారిగా ప్రపంచానికి తెలిసే రోజులొచ్చాయి. ఎంత దీర్ఘకాలిక వ్యాధినైనా నయం చేసే ఔషధాలు కనిపెడుతున్నారు. కేన్సర్ వ్యాధి నిరోధకత వ్యాక్సిన్‌లు వచ్చాయి. కరోనా ప్రపంచాన్ని పీడిస్తున్న రోజుల్లో వాటి నిరోధానికి కూడా శక్తివంతమైన వ్యాక్సిన్‌లు కనుగొనడంలో మనమే ముందున్నాం. తెలుగు నేల మీద ఎన్నో వైద్యప్రయోగాలు చేయగలుగుతున్నాము. దేశం యావత్తూ ఔషధరంగంలో భారతదేశ ఘనతను చెప్పుకొని కీర్తిస్తున్నాయి. కానీ ఈ దేశంలో మాత్రమే ఔషధాల తయారీ విషయంలో పెడధోరణులు తలెత్తడం విస్మయపరుస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులను ఎంతగా ఆధునికం చేసినా అక్కడ గోళీలు కానీ అరుకుకానీ దొరకదు. నాణ్యమైన ఔషధాలు దొరకవు. ప్రజారోగ్యం విషయంలో ప్రభుత్వాలు తాము ఎంతగానో పాటుపడుతున్నామని చెప్పుకుంటున్నా ఆస్పత్రులకెళ్తే సామాన్యునికి 'డోలో' వంటి జ్వరాలకిచ్చే మాత్రలు కూడా అందుబాటులోకి రావు. ఇవన్నీ రోగికి, రోగానికే శాపమే. ఆస్పత్రులలో మందుల కొరత, కార్పొరేట్ ఆస్పత్రులలో నిలువుదోపిడీ, నకిలీ వైద్యచికిత్సలు కూడా తక్కువేమీ కాదు. కిడ్నీలు అమ్ముకోవడం, నకిలీ డాక్టర్లే అసలు సిసలు డాక్టర్లుగా వైద్యసంస్థలనే నిర్వహిస్తూ సొమ్ము చేసుకోవడం తెలిసిందే. 'రోగుల దోపిడీ'ని అరకట్టాలన్న ఓ కేసు సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం దేశంలోని వైద్య వ్యవస్థలో ఔషధ దందావంటి అంశాలపై చురకలు వేసింది. వైద్య వ్యవహారాలు పట్టనివారికైనా తమ రోగాల చికిత్సలకు తగిన వైద్యుల్ని, తగిన ఆస్పత్రులను ఎన్నుకోవడంలో మెళకువతనంతో వ్యవహరిస్తారు. ఇక ధర్మాసుపత్రుల సంగతి చూస్తే ఎన్ని కాయకల్ప చికిత్సలు చేసినా మారలేదని జనం లబోదిబోమంటున్నారు. దీనికంతకూ కారణం జనం చెబుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఔషధ ధరలు అందుబాటులో ఉండాల్సిన ఔషధ కొరత, ఔషధాల నాణ్యత విషయంలో ప్రభుత్వాల సరైన అజమాయిషీ చేయలేకపోతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రైవేటు వైద్యానికి వెళ్లిన వారికి అక్కడి వైద్యులే తమ ఫార్మసీలోనే ఔషధాలు కొనాలని నిర్దేశించడం ఒక ఎత్తయితే ప్రభుత్వ వైద్యశాలల్లో కూడా రోగులకు అతి తక్కువ ఖరీదులో వచ్చేజనరిక్ మందులు కాకుండా అక్కడ లేనివి వేర్వేరు కాంబినేషన్లు కుదరని మందులు రాసి జనాన్ని ప్రయివేటు ఫార్మసీలకు పంపడంపట్ల ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యవస్థలో రోగులు దోపిడీకి గురవుతున్నారు. పైగా ఆయా డాక్టర్లు రాసిన కాంబినేషన్ మందులు మరోచోట రిబేటుధరతో తక్కువ ఖరీదుకు దొరికినా వారికి అక్కడ కొనుకొనే వెసులుబాటులేని పరిస్థితులుంటాయని కోర్టు తప్పుపట్టింది. పేదరోగులకు అందు బాటులో ఔషధ ధరలుండేటట్లు తగిన మార్గదర్శకాలను సూచించాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది. విశేషమేమిటంటే గతంలో ఇదే అంశమై అన్ని రాష్ట్రప్రభుత్వాలకూ నోటీసులిచ్చినా అరుణాచలప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బీహార్, తమిళనాడు, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు మాత్రమే స్పందించాయి. తెలుగు రాష్ట్రాలు ఆ విషయంలో పట్టనట్లే ఉన్నాయి. కేంద్రం సూచించిన ధరల నియంత్రణ ఆదేశాల మేరకు నడుచుకునే ఏ ప్రయత్నమూ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారింది. పేద వర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందబాటులో ఉంచలేకపోవడం కూడా ప్రభుత్వ వైఫల్యమేనని పేర్కొంది. ఇన్ని చురకలు వేసినా ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు ఉన్నాయని వేరే చెప్పనక్కర్లేదు. చాలా ఆస్పత్రులలో అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసినా వాటిని ఆపరేట్ చేసే టెక్నాలజిస్టులు లేక పనికిరానివిగా మూలనపడి ఉన్న సందర్భాలు చూస్తుంటాము. కేవలం ఔషధ ధరల దోపిడీని మాత్రమే ధర్మాసనం ముందు పిటీషనర్ నివేదించి సానుకూల ఆదేశాలను ఇవ్వాలని కోరారు. ఇలాంటి వెన్నున్నా పేద రోగులకు పెద్దగా ఖరీదులేని నాణ్యమైన ఔషధాలను సరసమైన ధరకు అందించడం, ప్రభుత్వాలు తమ విద్యుక్తధర్మంగా భావించాలి.

బంగారం నాణ్యత అగ్నిలో తెలుస్తుంది. మనిషి మంచితనం కష్టంలో తెలుస్తుంది.



జార్జి ఎలియట్

మన ప్రవర్తనలో ముందుగా మార్పు వస్తే, సహజంగానే ప్రపంచంలోనూ మార్పు వస్తుంది.



షేక్‌స్పియర్

# అత్యుత్తమ పోలీసింగ్‌తోనే ఆదర్శ సమాజ నిర్మాణం!

**చట్టాలు అందరినీ సమానంగానే చూస్తాయనే నమ్మకాన్ని కలిగించాలి. అదేవిధంగా ఉన్నతాధికారుల ఒత్తిళ్ల నుండి క్రింది స్థాయి పోలీసు సిబ్బందికి అవసరమైన రక్షణను కలిగించడానికి శాఖాపరమైన ఓ శాశ్వత నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందే. పోలీసు శాఖలో గంజాయి మొక్కల లాంటి పోలీసులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వారిని ఎదగకుండా చేయడంతో పాటు ఏరివేసినప్పుడే సమాజ రక్షకులుగా పోలీసుల ప్రతిష్ట పెరగడంతోపాటు వారి నిఖార్సయిన సేవలతో ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యమోతుందనే బుద్ధిజీవుల ఆశలు నెరవేరతాయో లేదా అడియాసలుగానే మిగిలిపోతాయో రాబోయే కాలమే తేల్చిచెప్పాల్సి వుంది.**



డాక్టర్ నీలం సంపత్

తమ ఉద్యోగ ధర్మంలో భాగంగా మనదేశాన్ని విదేశీ శత్రువుల దాడుల నుండి కంటికి రెప్పలా కాపాడే గురుతర బాధ్యతను అంగీకరిస్తూ, ప్రాణ త్యాగాలకు సైతం సిద్ధపడే త్రివిధ దళాలకు చెందిన ఇండియన్ ఆర్మీతో పాటు, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్, సెంట్రల్ రిజర్వ్ ప్రొటెక్షన్ ఫోర్స్‌తో పాటు, రా, సి.బి.ఐ, ఐ.బి. లాంటి ఇతర వివిధ దేశరక్షణ ఏజెన్సీల తర్వాత అదేస్థాయిలో దేశంలోని వివిధ రాష్ట్రాలూ, ప్రాంతాలలో దేశంలో అంతర్గత శత్రువులు, సంఘ విద్రోహ శక్తులబారినుండి ప్రజలను కాపాడే బాధ్యతను తమ ఉద్యోగ ధర్మంలో భాగంగా త్రికరణ శుద్ధిగా నిర్వర్తించే పోలీసుశాఖ ప్రజల నుండి అదే స్థాయిగౌరవం, ఆదరాభిమానాలను పొంద గలుగుతుందనడంలో ఎలాంటి సందేహం అక్కర లేదు. మిలటరీ పారా మిలిటరీ తర్వాత ఓ యూనిఫాం డిపార్ట్‌మెంట్‌గా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి మెజారిటీ సగటు యువతలో వున్న క్రేజ్‌కి మరే ప్రభుత్వోద్యోగమూ పోటీకి రాలేదు. పత్రికలూ, ప్రసార సాధనాలతోసహా అధికార, విపక్షమనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ శాఖల్లో అతి ముఖ్యమైన శాఖగా పోలీస్ వ్యవస్థకు ఓ ప్రత్యేకమైన గుర్తింపునూ, గౌరవాన్ని ఇస్తుండడం బహిరంగ రహస్యమే. మన తెలంగాణ రాష్ట్రంతో సహా అన్ని రాష్ట్రాలలో ప్రజలకు శాంతియుత జీవనాన్ని కానుకగా అందించే ఉత్కృష్టమైన బాధ్యతను నిర్వర్తించాల్సిన పోలీసుశాఖకు సంబంధించిన ఉద్యోగుల ఎంపిక శిక్షణ అత్యంత ప్రతిష్టాత్మకమైన ముస్సోరీ, సర్దార్ పటేల్ పోలీస్ అకాడమీల లాంటి శిక్షణా సంస్థల్లో కఠినమైన పద్ధతుల్లో పూర్తి చేయబడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే తమ ఉద్యోగ ధర్మంలో భాగంగా పోలీసులు ప్రజల జీవన రక్షకులుగా వ్యవహరించే క్రమంలో వ్యక్తిగత జీవితాలను వంద శాతం స్వతంత్రంగా ఆనందంగా అనుభవించే అవకాశాలు రావడంకష్టమే. దేశ అంతర్గత భద్రత ప్రాథమ్యంగా ప్రభుత్వాలు ఈ శాఖకు కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ప్రశ్నించడానికి వీల్లేని అధికారాలను సైతం ధారాదత్తం చేయక తప్పదు. తమ ఉద్యోగ ధర్మంలో భాగంగా కరడు గట్టిన నేరస్తులను సైతం ఎదుర్కోవాల్సి వుంటుంది. ఉద్యోగ మార్గదర్శకాల ప్రకారం ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చి చూసినప్పుడు అత్యంత ఉత్కృష్టమైన క్రమశిక్షణతో మెలగాల్సి వున్న క్రమంలో ఉన్నతాధికారుల బాసిజపుమోతాదు పెరిగి వారిపై తీవ్రమైన ఒత్తిళ్లుంటాయనేది నిర్వివాదాంశమే. తమ ఉద్యోగ ధర్మంలో భాగంగా అనునిత్యం వివిధ రకాల నేరస్తుల బారి నుండి ప్రజలను కాపాడే క్రమంలో పోలీస్‌లు తమ శాఖాపరమైన మార్గదర్శకాలలో భాగంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణతోపాటు అధికార పార్టీ ప్రతినిధుల ఇన్ఫార్మల్ ఆదేశాలకు లోబడి విధినిర్వహణను కొనసాగించాల్సి వస్తుండడం ఆనవాయితీగా కొనసాగుతుందనే నిష్ఠుర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. నేర విచారణ, నేరస్తులను శిక్షించడానికి సంబంధించి చట్టాలలో ఎంత స్పష్టతవున్నా, నిష్పక్షపాతంగా ఆచరణలో వాటిని అమలు పరచాల్సివున్నా రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో అది సాధ్యం కావడం లేదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. మరోవైపు రాజకీయాల్లో నేరచరిత్ర కలిగినవారు ప్రవేశించడమే కాకుండ తదనంతరం తమ నేర కార్యక్రమాలను కొనసాగిస్తూ విపరీతమైన సంపదను పోగు చేసుకుంటూ భోగలాలసతతో కూడిన జీవనాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో వారికి అత్యంత సన్నిహితులుగా కదలాడుతున్న పోలీసుశాఖ లోని కొంతమంది అధికారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల ఆశ్రయం కోసం, తద్వార అధిక రాబడులను పొందడానికి వీలున్న పోస్టింగ్‌ల కోసం నేరాలకు పాల్పడుతున్న అధికార పార్టీకి చెందిన రాజకీయ నేతలకు వంత



పాడుతూ విపక్షాలకు చెందిన పార్టీలనేతలపై అక్రమ కేసులను బనాయిస్తూ పాలనలో సమన్యాయానికి తిలోదకాలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా వార్తలకెక్కిన టెలిఫోన్ ట్యాపింగ్ ఆరోపణలే వీటికి సజీవ ఉదాహరణగా చెప్పక తప్పదు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ ఈ ఆరోపణలు తెరమీదకు రావడం శోచనీయం. రోజువారీ జీవనంలో కొన్నిసందర్భాల్లో పురుషుల ఆకృత్యాలకు గురై రక్షణకోసం తమను ఆశ్రయిస్తున్న పీడిత మహిళలను లైంగికంగా తమ వశం చేసుకుంటున్న కొంతమంది పోలీసుల మూలాన మహోన్నతమైన పోలీసు శాఖ ప్రతిష్ట మసకబారుతోన్న వైనం బాధాకరం. మరోవైపు అశ్లీల వీడియోలతో సమకాలీన సమాజాన్ని అతలాకుతలం చేస్తున్న ఇంటర్‌నెట్ కొంతమంది మానసికంగా బలహీనులైన పోలీసులపై సైతం తమ చెడు ప్రభావాన్ని చూపెడుతుందేమోనిపిస్తుంది. ఈ నేపథ్యంలో కొంత మంది పోలీసులు తమ కుటుంబాలలో, దాంపత్య జీవనంలో నెలకొని ఉన్న విభేదాలూ, అపార్థాల కారణంగా వివాహేతర సంబంధాలకు తెరదీస్తూ సమకాలీన సినిమాలలో పోలీస్ విలన్లను తలదన్నే స్థాయిలో ప్రభుత్వం దుష్ట శిక్షణ కోసం, శిష్ట రక్షణ కోసం తమకు ఇచ్చిన రివాల్వర్‌లతో బెదిరిస్తూ మహిళలపై లైంగిక దాడులు చేస్తూ, కొన్ని సందర్భాల్లో వారి మరణాలకు కారణమోతూ, సివిల్ తగాదాల్లో తలదూరుస్తూ, సెటిల్ మెంట్లు చేస్తూ కంచెయే చేను మేస్తున్న చందాన్ని గుర్తుచేస్తుంటే పౌర సమాజం భయభ్రాంతులకుగురౌతోంది. సమకాలీన సమాజంలో ప్రజలకు శాంతియుత జీవనాన్ని కానుకగా అందించాల్సిన బాధ్యత గల పోలీసులు తమ దైనందిన వృత్తి జీవనంలో పైఅధికారుల నుండి, వివిధ రాజకీయ పార్టీల నేతల నుండి నేర నియంత్రణకు సంబంధించిన వివిధ చట్టాలను అమలు పరిచే క్రమంలో తీవ్రమైన ఒత్తిళ్లకు గురౌతున్నారనే పుకార్లు శికార్లు చేస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నేర ప్రపంచం సైతం వివిధ మార్గాల ద్వారాతమ మనుగడ కోసం పోలీసుశాఖను అనుచితంగా ప్రభావితం చేస్తున్నారేమోననే భావనపై సైతం చర్చ జరుగుతోంది. మరోవైపు కనీసం వీకెండ్ సెలవులు కూడా లేక తమ కుటుంబాలతో వారానికోసారైనా సేద దీరే అవకాశాలు లేని ఉద్యోగ జీవనం సైతం వారిపై ఒత్తిళ్లను పెంచుతోంది. నిజానికి ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత ఉద్యోగంలో చేరడానికి ముందు వివిధరకాల శారీరక, మానసిక ఒత్తిళ్లనుండి సురక్షితంగా బయటపడడానికి ప్రతిష్టాత్మక శిక్షణా కేంద్రాలలో మనోవిజ్ఞానవేత్తలచే, యోగా నిపుణులచే సుదీర్ఘమైన శిక్షణను ఇచ్చినప్పటికీ మంచి పోస్టింగ్‌ల కోసం అధికార పార్టీనాయకులతో లాబీయింగ్ చేసినా ఆశించిన పోస్టింగ్‌లు లభించక కొంతమంది లూప్‌లైన్‌లో పనిచేస్తూ పైరవీకోసం చేసిన అప్పులు తీర్చలేక అవినీతికిపాల్పడుతూ, ఆర్థిక నేరాల ఊబిలో చిక్కుకున్న భయంతో కొంత మంది, మరోవైపు పదవికోసం అధికారపార్టీ నేతలతో చెట్టా పట్టా లేసుకొని తిరిగిన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నేతలు రాస్తున్న పింక్ బుక్కులూ, ఎల్లో బుక్కులూ, ఎర్ర బుక్కులూ, కాషాయ బుక్కుల పేరుతో చేస్తున్న బెదిరింపులూ, ఒత్తిళ్లతో కొంత మంది ఈ దురదృష్టకర నిర్ణయాలను తీసుకుంటున్నారేమోననే భావనకూడా లేకపోలేదు. ఈ మధ్యకాలంలో వివాహేతర సంబంధాలు కూడా ఆత్మహత్యలకు కారణాలుగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడాల్సిన రాజ్యాంగబద్ధమైన బాధ్యతను నిర్వర్తించాల్సిన పోలీసుశాఖ అధికారంలో వున్న ప్రజాప్రతినిధుల అడుగులకు మడుగులొత్తే శాఖగా కాకుండా పోలీస్ మ్యాన్యువల్ ప్రకారం పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన ప్రజా రక్షణ శాఖగా తన విద్యుక్త ధర్మాన్ని తీర్చే చట్టపరమైన వెసులుబాటుని ప్రభుత్వమే కలిగించాలి. మానవ హక్కులూ, మహిళల హక్కుల రక్షణకు సంబంధించి పోలీస్ శాఖ నిర్వర్తించాల్సిన విధులకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలనూ, నిర్దేశాలనూ పోలీసులకు ఎప్పటి కప్పుడు తెలియజేయడంతో పాటు ఏడాదికోసారైనా వారికి అవసరమైన శిక్షణతోపాటు పునశ్చరణ తరగతులను నిర్వహించాలి. చట్టాలు అందరినీ సమానంగానే చూస్తాయనే నమ్మకాన్ని కలిగించాలి. అదేవిధంగా ఉన్నతాధికారుల ఒత్తిళ్ల నుండి క్రింది స్థాయి పోలీసు సిబ్బందికి అవసరమైన రక్షణను కలిగించడానికి శాఖాపరమైన ఓ శాశ్వత నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందే. పోలీసు శాఖలో గంజాయి మొక్కల లాంటి పోలీసులను ఎప్పటి కప్పుడు గుర్తిస్తూ, వారిని ఎదగకుండా చేయడంతో పాటు ఏరివేసినప్పుడే సమాజ రక్షకులుగా పోలీసుల ప్రతిష్ట పెరగడంతోపాటు వారి నిఖార్సయిన సేవలతో ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యమోతుందనే బుద్ధిజీవుల ఆశలు నెరవేరతాయో లేదా అడియాసలు గానే మిగిలిపోతాయో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సివుంది. •

# 'జయహో.. జనయిత్రీ' స్త్రీ శక్తికి సాటేది!

సిద్ధగౌని సుదర్శన్

మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. 'ఏ పక్షిఅయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. 'అన్నీ మారుతున్నాయి. మహిళల పట్ల మన ఆలోచనా ధోరణి తప్ప'. అవును 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని. కాని దేవతగా కొలవాల్సిన స్త్రీమూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. ఇదే నినాదంతో ఐక్యరాజ్య సమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఏటా నిర్వహిస్తోంది. మహిళా దినోత్సవాన్ని సాధించుకోవడానికి పలు దేశాల్లోని మహిళలు దశాబ్దాలుగా పోరాటాలు చేయాల్సివచ్చింది. మహిళలు అంతరిక్షం నుంచి కుటుంబం దాకా సాధించిన ప్రగతి ఒక్క రోజులో సాధ్యంకాలేదు. ఎన్నో దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న విజయమిది. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత శిఖరాల్లో నిలిచిన మహిళకు ఇంకా లింగవివక్ష, హింస, దురాగతాలు తప్పడం లేదు. ఆకాశంలో సగం అన్నింటా సగం అనే మహిళలకు అన్ని చోట్ల ఇబ్బందులే ఎదురవుతున్నాయి. పురుషాధ్యికత నుంచి స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి చట్టాలు తీసుకొచ్చినా ఇంకా పోరాటాలు చేయక తప్పడం లేదు. నాడు చికాగోలో ప్రారంభమైన మహిళా దినోత్సవం ఇప్పుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మారిపోయింది. దేశాల్లోని ప్రభుత్వాలు ఈ రోజును ప్రత్యేకంగా గుర్తిస్తున్నాయి. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలి



యజెప్పుతూనే ఉన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో వీరిపాత్ర కూడా కీలకం. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషశక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోంది స్త్రీశక్తి. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు. 'కార్యేషు దాసీ..కరణేషు మంత్రీ..భోజ్యేషు మాతా.. శయనేషు రంభా' అని కవి చెప్పినట్టుగా ప్రతిమగాడి విజయంలో స్త్రీపాత్ర లేనిదే అత డికి మనుగడే లేదు. ఏ సమాజం, ఏ సంస్కృతి ఏజాతి స్త్రీకి సమున్నత స్థానంకల్పిస్తుందో ఆ సమాజం, ఆ సంస్కృతి ఆజాతి అభివృద్ధిపథంలో ముందుంటుంది. ఏ సమాజం, ఏ సంస్కృతి ఏ జాతి అయితే ఈ విషయంలో వెనుకడుగు వేస్తుందో ఆ జాతి అభివృద్ధిని సాధించలేక ప్రగతిపథంలో వెనుకబడే ఉంటుంది. పాశ్చాత్యదేశాలు నేడు ఒళ్లు గగుర్పొడిచే ప్రగతిని సాధించాయంటే దానికి కారణం వారు జీవన స్రవంతిలో అన్నిరంగాల్లో స్త్రీకి ఇచ్చిన సమున్నత స్థానమే అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఏ దేశంలోనైనా జనాభాలో సగభాగమైన స్త్రీలు వారిలోని ఉత్పాదక శక్తిని వినియోగించే అవకాశం ఉంటేనే కదా సమాజం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధించి ముందుకువెళ్తుంది. అలాంటి వాతావరణం కలగచేయవలసిన బాధ్యత సమాజం మీద ప్రభుత్వాల మీద ఉంటుంది. ఆ బాధ్యతను ఏడాదికి ఒకసారైనా గుర్తుచేసుకోవటం సముచితం. ఈ విషయంలో మనం ఆలస్యంగా మేలుకున్నాం. సమాజంలో స్త్రీ వివక్షకు గురైందన్న విషయంలో ఎవరికీ సందేహం ఉండనవసరం లేదు. నేడు స్త్రీఅన్నిరంగాల్లో పురుషులకన్నా మిన్నగా రాణిస్తున్నప్పటికీ స్త్రీపట్ల చులకనభావం నుంచి సమాజంబయట పడలేదని చెప్పాలి. మార్పురావాలంటే వాస్తవాన్ని ఒప్పుకోవాలి. స్త్రీని జెండర్ కోణంలో కాకుండా ఒక మనిషిగా చూడటం సమ్మాజం నేర్చుకోవాలి. స్త్రీ రూపాన్ని కాకుండా స్వరూపాన్ని చూసే దిశగా సమాజం పయనించాలి. •

# ప్రజావాక్కు



## నియోజకవర్గాల పెంపు

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుకుసన్నద్ధం చేస్తోందని వార్తలొచ్చాయి. ముఖ్యంగా కొన్ని పార్లమెంటు నియోజకవర్గాలను తమకు అనుకూలంగాపెంచుకుంటున్నాయేననిపిస్తోంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లోనున్న ఎనభై సీట్లను నూటఇరవైకి, బిహార్‌లో నలభైను డబ్భైకి పెంచితే ఆంధ్రలో ఇరవై అయిదును ఇరవై ఎనిమిదికి, తెలంగాణాలో పదిహేడును ఇరవైకి, తమిళనాడులో ముప్పైతొమ్మిదిని నలభైఒకటికి, కర్ణాటకలో ఇరవైఎనిమిదిని ముప్పైఆరుకిపెంచగా కేరళలో నున్న ఇరవైని పందొమ్మిదికి కుదించారు. ఈప్రతిపాదనలో రాజకీయ కోణాలున్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. భారతీయ జనతా పార్టీకి దక్షిణ భారతంలో పట్టులేదు. అందుచేత ఉత్తరాన పెంచితే మరల ప్రభుత్వ మనుగడకు ఢోకా ఉండదనే ధీమాతో నున్నదేమో. నియోజక వర్గాలు జనాభా ప్రాతిపదికన నిర్ణయించబడతాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రోడ్లను బాగు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లోరోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. సంక్షేమకార్యక్రమాల పేరుతో అప్పులు చేసి తెచ్చిన పప్పు కూడుగా డబ్బులు నేరుగా ప్రజల అకౌంట్లోకి వెళ్లిపోవడంవల్ల కెసిఆర్ స్వార్థం కారణంగా కాంగ్రెస్ వారితెలివి తక్కువ ఆలోచనకారణంగా విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిన్నరాష్ట్రంగా మారింది. 13 జిల్లాలు 26 జిల్లాలుగా మారి ఉద్యోగుల సంఖ్యను పెంచేసింది. రోడ్లు అధ్వాన్నంగా ఉండడంవల్ల యాక్సిడెంట్లు విపరీతంగా జరుగుతున్నాయి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## స్టేషన్‌లలో రైళ్లను నిలపాలి

కేంద్ర రైల్వేశాఖ పలు స్టేషన్‌ల ప్రాముఖ్యతను గుర్తించి ఆ స్టేషన్‌లలో రైళ్లనునిలపాలి. ప్రస్తుతం కొన్ని స్టేషన్‌లలో పలు రైళ్లు నిలపడం లేదు. ఈ కారణంగా ముందు స్టేషన్‌లలో దిగిచాలా వ్యయప్రయాసలతో తమ గమ్యస్థానాలకు చేరుకోవలసి వస్తుంది. ప్రతి సామాన్యుడు రైలు ప్రయాణం కోరుకుంటాడు. కానీ ఇలా కొన్ని స్టేషన్‌లలో నిలపకపోవడం వల్ల చాలామంది సామాన్య ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## అందని వైద్యం

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇప్పటికీ మెరుగైన వైద్యసదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలందరూ కూడా వారికి వచ్చిన వ్యాధులను నయం చేసుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులు సరిపోక ఇళ్లు, పొలాలు అన్ని అమ్మేసి వాటితో వచ్చిన డబ్బులతో ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళ్తున్నారు. ప్రస్తుత కాలంలో చిన్నపిల్లలకి కూడా బ్లడ్ కేన్సర్, కాలేయ సంబంధిత వ్యాధులు, మెదడులో కణితులు ఇలా ఎన్నోరకాల సమస్యలు రావడం, వాటిని తగ్గించుకోవడం కోసం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అందువల్ల ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలపై మోయలేని భారం పడుతోంది. దాతలు అందించే ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న వారు కొన్ని వేలమంది ఉన్నారు. ఇటువంటి ఘటనలు నిత్యం కళ్లకు కట్టినట్టు ప్రభుత్వాలకు కనిపిస్తున్నా ఈ సమస్యల పరిష్కారానికి మాత్రం మార్గం చూపడం లేదు.

-కె.కిరణ్, కొండాపూర్, జనగామ

## యువతలో మానసిక సమస్యలు

నేటి ఉరుకుల పరుగుల జీవితం, ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడిని ఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది. దీనికి ప్రధాన కారణం పాఠశాల, కళాశాలల ఒత్తిడి, సోషల్ మీడియా డిమాండ్, సమాజంలో తమసొంత గుర్తింపును సృష్టించడానికి మానసికంగా సంఘర్షణకు గురవుతూ, పోరాడుతున్నారని వైద్యనిపుణులు చెబుతున్నారు. వీడియో గేమ్‌లు, షేర్‌చాట్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటివాటితో గడుపుతున్న టీనేజర్లు ఎక్కువగా హిక్కోమోరిసింద్రోమ్ బారినపడుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కాంట్రాక్ట్ టీచర్స్ బదిలీలు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాలలో 2024 లో నూతన నియామకాలు చేపట్టడం జరిగింది. కొత్తవారితో పాటుగా పాతవారికి బదలీలు చేపట్టారు. కేవలం పాత కాంట్రాక్టు టీచర్స్ కొన్ని సంవత్సరాలుగా ఒకే విద్యాసంస్థలలో పనిచేస్తూ ఉన్నారు. వారిని కూడా తప్పనిసరిగా ఈ విద్యా సంవత్సరం చివరిలో లేదా వేసవి సెలవులలో తప్పనిసరిగా బదలీలు చేపట్టాలి. ఒకేచోట సంవత్సరాల పాటు పనిచేస్తున్నారు.

-రాపాక, రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దోమకాటుతో పెరుగుతున్న మరణాల సంఖ్య

మన్నారం నాగరాజు

దేశంలో దోమకాటుతో ప్రతి ఏటా మరణాలూ పెరుగుతున్నాయి అనేది నగ్నసత్యం. ఇక 2016-23 మధ్య ఏటా లక్షమందికి పైగా దోమకాటు కారక వ్యాధుల బారినపడ్డారు. వారిలో మలేరియా, డెంగీ వంటి వ్యాధులతో ఆసుపత్రుల పాలైనవారే ఎక్కువ. జూన్, సెప్టెంబరు మధ్యకాలంలో ఆస్పత్రులు ఎక్కువగా జ్వరపీడితులతో కిక్కిరిసిపోతున్నారు. వారిలో చాలామంది పేదలు, మధ్య తరగతి ప్రజలేకావడంతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్సలకు అప్పులు చేయాల్సి వస్తోంది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల్లో డెంగీ అత్యంత ప్రమాదకరమైనది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా పదికోట్ల మందికి పైగా డెంగీబాధితులు నమోదవుతున్నారని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ కేసులుఅత్యంత వేగంగా విస్తరిస్తున్న దేశాల్లో భారత్ ముందుండటం ఆందోళన కలిగిస్తోంది. పారిశుద్ధ్య చర్యల్లో అలవిమాలిన నిర్లక్ష్యానికి తోడు భూతాపం పెరగడమూ ఇందుకు కారణమవుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ లోగడ హెచ్చరించింది. బాధితులకు సకాలంలో సరైన వైద్యం అందితే డెంగీ మరణాలు బాగా తగ్గుముఖం పడతాయి. వ్యాధి నిర్ధారణ, చికిత్స ఆలస్యమయ్యే కొద్దీ డెంగీ ప్రమాద తీవ్రత పెరుగుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. జాతీయ ఆరోగ్య పథకం గణాంకాల ప్రకారం, 2019లో దేశంలో 1.6లక్షల మంది డెంగీ బారినపడ్డారు. వారిలో 160మంది మృతిచెందారు. 2021లో1.93లక్షల బాధితుల్లో 346 మంది, 2022లో 2.33 లక్షల కేసుల్లో 303, 2023లో 2.9 లక్షల కేసుల్లో 484 మంది ప్రాణాలు కోల్పోయారు. అధికారిక లెక్కల్లోకి ఎక్కని బాధితులసంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చు. గత ఏడాదిలో ఫిబ్రవరి నాటికే సుమారు 20వేల మంది డెంగీ బారినపడ్డారు. వారిలో 16 మంది మృతిచెందారు. ఏటా డెంగీ బారిన పడుతున్నవారిలో తెలంగాణలో 2024 అక్టోబర్ చివరి నాటికి 9,761 మంది మహమ్మారి బారినపడినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం, డెంగీ తరవాత అత్యధికంగా ప్రజలను పట్టిపీడిస్తున్న దోమకారక



వ్యాధి మలేరియా, అందులోనూ ఇటువంటి వ్యాధులుఎక్కువగా మహారాష్ట్రలోనే ప్రబలుతున్నాయి. నిరుడు అక్కడ సుమారు 37,000 మంది దోమకారక జ్వరాలతో సతమతమయ్యారు. భారతదేశంలో దోమలబెడదకు ప్రధాన కారణం పారిశుద్ధలేమి. ఇప్పటికీమురుగునీటి పారుదల వ్యవస్థలు లేనిపల్లెలు, పట్టణాలు మన దేశంలో కోకొల్లలు! మురుగు కాలువలు నిర్మించినా, వాటిని సరిగ్గా నిర్వహించడంలేదు. చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమల సంతతి పెరుగుతోంది. ఖాళీస్థలాల్లో నీరు నిల్వఉండే చోట్ల వాటిసమస్య తీవ్రంగా ఉంటోంది. మురుగునీటి పారుదల వ్యవస్థలను పటిష్టం చేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యం. అప్పుడే దోమల సంతతిని నియంత్రించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇక హైదరాబాద్ నగరం, అతి పెద్ద మహానగరాలలో ఒకటి. ఐటీ హబ్, మల్టీనేషనల్ కంపెనీలు, పాతబస్తీ సాంప్రదాయాలు, చారిత్రక కట్టడాలు కలగలసిన ఈ నగరం అభివృద్ధిలో ముందంజలోఉంది. కానీ, నగర వృద్ధితోపాటు కాలుష్యం, పారిశుధ్యం సమస్యలు, దోమల బెడద కూడా పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో మురుగు కాలువలు, నిల్వనీరు, చెత్తా చెదారం సమస్యలు అధికంగా ఉండటంతో దోమల పెరుగుదల నియంత్రణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దోమలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ప్రత్యేకంగా, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వేగంగా వ్యాపిస్తున్నాయి. ప్రభుత్వ ఆరోగ్య శాఖలు, మునిసిపల్ కార్పొరేషన్ వ్యక్తిగత స్థాయిలో తీసుకుంటున్న చర్యలు చాలావరకు తగిన ఫలితాలను ఇవ్వడంలో విఫలమవుతున్నాయి. ఇక హైదరాబాద్ మహానగరం అభివృద్ధిలో ముందంజలో ఉన్నప్పటికీ, ప్రాథమిక సౌకర్యాలపరంగా కొన్ని సమస్యలు ఇక్కడ నివాసముంటున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీటిలో ముఖ్యమైన సమస్య 'దోమల బెడద'. ప్రజలు ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నా, అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ విధానాల వైఫల్యం, ప్రజల అవగాహన లోపం, మురుగు నీటి సమస్యలు ఇవన్నీ కలిసివచ్చి దోమల సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ప్రభుత్వం, ప్రజలు సమిష్టిగా పని చేస్తే మాత్రమే దీని పరిష్కారం సాధ్యమవుతుంది. ఆచరణాత్మకంగా చర్యలు తీసుకుంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరు అనేది రాజకీయ నాయకులు పాలకులు గుర్తు ఎరగాలి. •

# భూమి మీదికి ఎప్పుడు వస్తామో చెప్పలేం

## అంతరిక్షంనుంచి సునీత, విల్మోర్‌లు వెల్లడి



**న్యూయార్క్, మార్చి 5:** రోదసిలోకి మూడోసారి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సుమారు తొమ్మిదినెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. ఆమెతోపాటు వెళ్లిన బచ్‌విల్మోర్‌కూడా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అలాగే వారిని భూమిపైకి తెచ్చేందుకు బైడెన్‌ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నంచేయలేదని, దాంతో వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోందని గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా వ్యాఖ్యలుచేసారు. మేం భూమిమీదకు తిరిగి వచ్చే విషయంలో నెలకొన్న అనిశ్చితి చాలా కష్టమైన అంశం అని అంతరిక్ష కేంద్రంనుంచి సునీత మీడియాతో మాట్లాడారు. సుదీర్ఘంగా తాము అంతరిక్షంలో ఉండిపోవడం వల్ల వ్యక్తం అవుతున్న ఆందోళనలను తోసిపుచ్చినప్పటికీ భూమిపై ఉన్న ప్రజలపై ఈ ప్రభావం ఉంటుందని విలియమ్స్, విల్మోర్‌లు అంగీకరించారు. 2030లో అంతరిక్షకేంద్రం జీవితకాలం పూర్తయిన తర్వాత నాసా అంతర్జాతీయ భాగస్వామ్యదేశాలు దాన్ని కక్ష్యనుంచి వేరుచేస్తాయి. అప్పటికంటే ముందే ఐఎస్‌ఎస్‌ను రిటైర్‌చేయాలని మస్క్‌ప్రతిపాదించారు. ఇపుడు అత్యున్నత దశలోఉన్నాం విషమించడానికి సరైన సమయంకాదని భావిస్తున్నట్లు సునీత అన్నారు. ఐఎస్‌ఎస్‌లో చిక్కుకుపోయినవారిని బైడెన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న వ్యాఖ్యలపై విల్మోర్ మాట్లాడుతూ రాజకీయ సంబంధమైన వ్యాఖ్యలని అవి జీవితంలో ఒక భాగమని ఈ వ్యవహారంలో రాజకీయాలకు ఎంతమాత్రం జోక్యంలేదని ఆయన అన్నారు. అందరికీ ట్రంప్, మస్క్‌పట్ల గౌరవం ఉంది, మేం మాదేశానికి మా నాయకులకు మద్దతిస్తాం. వారికి మా కృతజ్ఞతలని అన్నారు. 2024జూన్ ఐదున ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో వారు ఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. ప్రణాళికప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్ బచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. కానీ ఇప్పటికీ అంతరిక్షంలోనే కొనసాగుతుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వీరిద్దరినీ తీసుకురావాలంటే ముందుకొందరిని ఐఎస్ఎస్‌కు పంపించాలి.

ఈప్రయోగం చేపేట్టందుకు స్పేస్ ఎక్స్ సమయం కావాలనడంతో ఆలస్యం జరిగిం దని అధికారులు తెలిపారు. ఇక సునీత విలియమ్స్, విల్మోర్‌లు కొన్నిరోజులక్రితం స్పేస్ ఎక్స్ నుంచి మీడియాతో మాట్లాడారు. తమకోసం మార్చి 12న స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ10 అంతరిక్ష నౌకవస్తుందని, నౌకలో కొత్తగా ఐఎస్ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకుంటారని మార్చి 19న అదే నౌకలో తిరిగిభూమికి వస్తామని తెలిపారు,



## రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా

**లక్నో, మార్చి 5:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి ఉత్తరప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. పదేపదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఈనిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరుకాకుంటే మాత్రం తీవ్రచర్యలుంటాయని రాహుల్‌గాంధీని హెచ్చరించింది. మహారాష్ట్రలో 2022లోమీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్‌గాంధీ వీర్‌సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారినుంచి పింఛన్‌కూడా తీసుకున్నారన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమర యోదుడైన వీర్‌సావర్కర్‌ను కించపరిచేవిధంగా ఉన్నాయని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా రాహుల్ వ్యాఖ్యలున్నాయయని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబందించి తాజాగా మరోసారి విచారణ జరిగింది. రాహుల్‌గాంధీ తరపున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరయి ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్షనేతగా ఉన్న రాహుల్‌గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. పదేపదే విచారణకు గైర్హాజరవుతున్న క్రమంలో ఆయనకు రూ.200 జరిమానా విధించిన అప్పర్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం తదుపరి విచారణకు రాహుల్ విధిగా హాజరుకావాలని ఆదేశించింది. లేకుంటే నాన్‌బెయిలబుల్ వారంట్ జారీ చేస్తామని హెచ్చరించింది.

## రెండుసార్లు ఫెయిల్ అయిన రాజీవ్ ప్రధాని ఎలా అయ్యారో?

### మరోసారి కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టిన మణిశంకర్ అయ్యర్



**న్యూఢిల్లీ,మార్చి 5:** కాంగ్రెస్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ మరోసారి ఆపార్టీని ఇరకాటంలో పెట్టారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అకడమిక్ రికార్డును ఉద్దేశించి కీలకవ్యాఖ్యలుచేసారు. రెండుసార్లు పరీక్షల్లో ఫెయిలయిన ఆయన దేశప్రధాని ఎలా అయ్యారోనని ప్రముఖ మీడియాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. రాజీవ్ తానూ కేంబ్రిడ్జి యూనివర్సిటీలో కలిసి చదువుకున్నామని, అప్పటి పరీక్షల్లో ఆయన ఫెయిల్ అయ్యారని మణిశంకర్ చెప్పారు. సహజంగా విశ్వవిద్యాలయం తమ రెప్యుటేషన్‌ను దృష్టిలో ఉంచుకుని అందరినీ ఉత్తీర్ణులను చేయాలనిచూస్తుందని అయితే రాజీవ్ ఫెయిల్ అయ్యారని తెలిపారు. ఆ తర్వాత లండన్‌లోని ఇంపీరియల్ కళాశాలలో కూడా రాజీవ్‌గాంధీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయారన్నారు. రెండుసార్లు పరీక్షల్లో ఫెయిల్ అయి, పైలట్‌గా పనిచేసిన వ్యక్తి దేశ ప్రధాని అవుతారని నేను ఊహించలేదని ఇదెలా సాధ్యం అయిందో అని మణిశంకర్ ఇంటర్వ్యూలో విస్మయం వ్యక్తంచేసారు. కాంగ్రెస్‌లో చిన్ననేతలకు అంత గుర్తింపు ఉండదని రాహుల్‌ప్రియాంక గాంధీలతో తాను ఒకటి రెండుసార్లు మాట్లాడానని ప్రియాంక అప్పుడప్పుడు ఫోన్‌చేసితన క్షేమసమాచారం తెలుసుకుంటారని అన్నారు.అయితే మణిశంకర్ చేసిన వ్యాఖ్యలను బిజెపి నేత అమిత్ మాలవీయ సోషల్‌మీడియా ఎక్స్‌లో షేర్ చేసారు. ఆయనను ముసుగు తొలగించనివ్వండి అంటూ వ్యాఖ్యలుచేసారు.

## ‘కుంభ్’లో పడవ నడిపి రూ. 30 కోట్లు సంపాదన

### విపక్షాల విమర్శలపై స్పందించిన సిఎం ఆదిత్యనాథ్

**లక్నో, మార్చి 5:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. అయితే దీని నిర్వహణపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గట్టిగా బదులిచ్చారు. కుంభమేళా వల్ల ఎంతోమంది ఆర్థికంగా లాభపడ్డారని తెలిపారు. ఓ కుటుంబం 130 పడవలు నడిపిస్తూ ఏకంగా దాదాపు రూ.30 కోట్లు ఆర్జించిందని తెలిపారు. రాష్ట్రబడ్జెట్ సమావేశాలసందర్భంగా యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో పడవలు నడిపేవారు దోపిడీకి గురయ్యారని సమాజ్‌వాది పార్టీ చేసిన ఆరోపణలపై సిఎం సభలో స్పందించారు. ‘పడవ నడిపే ఓ వ్యక్తి విజయగాధను నేను పంచుకోవాలని అనుకుంటున్నా. అతడి కుటుంబానికి 130 పడవలు ఉన్నాయి. కుంభమేళా సమయంలో ఒక్కో పడవతో రోజుకు రూ.50 వేల నుంచి రూ.52 వేల వరకు సంపాదించారు. అంటే 45 రోజులకు ఒక్కో పడవతో దాదాపు రూ.23 లక్షల చొప్పున ఆదాయం సమకూరింది. అలా మొత్తంగా 130 పడవలతో రూ.30 కోట్లు ఆర్జించారు అని యోగి వివరించారు. ఈ మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ చేరుకుని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారని సిఎం తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా కుంభమేళా నిర్వహించాలని పేర్కొన్నారు. 45 రోజుల్లో ఒక్క నేరం కూడాచోటు చేసుకోలేదని వ్యాఖ్యానించారు. కుంభమేళా నిర్వహణ కోసం



రూ.7500 కోట్ల పెట్టుబడులు పెట్టగా దాదాపు రూ.3లక్షల కోట్ల వ్యాపారం జరిగిందని వెల్లడించారు. హోటల్ పరిశ్రమకు రూ.40 వేల కోట్లు, ఆహారం, ఇతర నిత్యావసరాల రంగానికి రూ.33 వేల కోట్లు, రవాణాకు రూ.1.5 లక్షల కోట్ల మేర ఆదాయం లభించిందన్నారు. ఆర్థికంగా చూస్తే కుంభమేళా నిర్వహణ ఈ ఏడాది దేశ జిడిపి 6.5 శాతం వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా జరిగిన సంగతి తెలిసిందే.

## భద్రత పేరుతో సమాచారహక్కు చట్టాన్ని బలహీనపరుస్తోన్న కేంద్రం

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, మార్చి 5:** ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. భద్రత పేరుతో సమాచారహక్కు చట్టాన్ని కేంద్రం బలహీనపరుస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే మండిపడ్డారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ప్రజా హక్కులను కాపాడటం కోసం నియంతృత్వ పాలనపై తమపార్టీ పోరాడుతుందని అవసరమైతే గల్లీ నుంచి పార్లమెంట్ వరకు కాంగ్రెస్ తన గొంతును వినిపిస్తుంది అని స్పష్టంచేశారు. ప్రజా సంక్షేమ పథకాల అంశంలో గోప్యత కంటే సమాచారం అందించడానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని రాసుకొచ్చారు. దేశంలో బంగారం రుణాలు పెరిగిపోతున్నాయని, ప్రధాని మోడీ సృష్టించిన సంక్షోభంలో దేశ ఆర్థిక వ్యవస్థ కూరుకుపోయి ఉందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ ఎక్స్‌లో ధ్వజమెత్తారు. 2024 నాటికి ఏర్పడిన ఆర్థిక స్తబ్ధత ఫలితంగా కేవలం అయిదు సంవత్సరాల్లో బంగారు రుణాలు 300శాతం పెరిగి తొలిసారిగా రూ.లక్ష కోట్లకు చేరుకున్నాయని గత నెలలో ఆర్బీఐ విడుదల చేసిన ప్రకటనను ఉటంకించారు.

2025 ఫిబ్రవరి నాటికి దేశంలో బంగారు రుణాలు 71.3 శాతానికి పెరిగిపోయా యని అన్నారు. కేంద్ర మంత్రి కుమార్తెను మహారాష్ట్రలో కొందరు యువకులు వేధింపులకు గురిచేసిన ఘటనపై కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అల్కాలాంబా స్పందించారు. మహిళలకు, కుమార్తెలకు భద్రత అంశంలో మహారాష్ట్ర శాపంగా మారిందని తన ఎక్స్ ఖాతాలో విమర్శలు గుప్పించారు.

## అమెరికాకు విద్యుత్ కట్‌చేస్తాం..

### ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్




**టొరంటో, మార్చి 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి మిత్రులు, శతృవులు అని చూడకుండా అన్నిదేశాలపైనా సుంకాలమోత మోగిస్తున్నారు. పొరుగుదేశం కెనడాపైనా 25శాతం ట్యారిఫ్‌లు విధించారు. దీనితో ఆదేశంనుంచి మంచి స్పందన వచ్చింది. యుఎస్‌పై ఒంటారియో ప్రీమియర్ డగ్‌ఫోర్డ్ తీవ్ర హెచ్చరికలుచేసారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్‌తో ఉన్న 100 మిలియన్ డాలర్ల డీల్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. కెనడాపై ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలు మంగళవారంనుంచి అమలులోకి వచ్చాయి. కెనడా ఇంధన ఎగుమతులపై 10శాతం సుంకంఉంది. కెనడానేతలు ఈ సుంకాలపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. వారు ఒంటారియోను ధ్వంసంచేస్తుంటే చూస్తూ ఊరుకోను. చిరునవ్వుతోనే చేయాల్సిందంతా చేస్తాను. కరెంట్‌కోతలు విధిస్తాను. ఒంటారియోతో స్టార్‌లింక్‌కుఉన్న 100 మిలియన్‌డాలర్ల ఒప్పందాన్ని రద్దుచేస్తున్నాను. అది పూర్తయింది. ఆయన కెనడా ప్రజలను తక్కువ అంచనావేస్తున్నారు. మా స్టోర్లనుంచి యుఎస్ ఆల్కహాల్‌ను తొలగించాలని చూస్తున్నామని అన్నారు. అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడానుంచే ఉన్నాయి. కెనడాకుచెందిన ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, హైడ్రోపవర్, సహజ వాయువు, విద్యుత్‌పై యుఎస్ ఆధారపడింది. వారు మాఇంధనంపై ఆధారపడ్డారు. వాళ్లు కూడా ఈనొప్పిని భరించాలని ఫోర్డ్ వ్యాఖ్యలు చేసారు. చిరకాల మిత్రదేశంపై ట్రంప్ అసలు సుంకాలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. సన్నిహిత మిత్రులు పొరుగువారిపై ఎందుకు దాడి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదన్నారు.

## ట్రంప్ ప్రసంగానికి అడ్డుతగిలిన డెమొక్రాట్ సభ్యుడు!

**వాషింగ్టన్, మార్చి 5:** అమెరికా అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో డొనాల్డ్‌ట్రంప్ తొలిసారి ప్రసంగించారు. ఈనేపథ్యంలో అక్కడ ఒక కీలక పరిణామం కనిపించింది ట్రంప్ ప్రసంగిస్తుండగా డెమొక్రటిక్ సభ్యుడు అంతరాయం కలిగించారు. దీనితో కొంతసేపు సభలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. టెక్సాస్‌క చెందిన కాంగ్రెస్‌సభ్యుడు ఆల్‌గ్రీన్‌ట్రంప్‌నకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

మీకు ఆదేశించే హక్కులేదు. వైద్య సాయాన్ని తగ్గించమని ఆదేశాలివ్వలేరు అంటూ ఆయన చేతిలోని స్టిక్‌చూపిస్తూ పెద్ద పెట్టున నిరసన తెలిపారు. ఆ వెంటనే కాంగ్రెస్ రిపబ్లికన్ సభ్యులు అమెరికా, అమెరికా అంటూ నినాదాలు చేసారు. దీనితో సభలో ఉద్రిక్తవాతావరణం చోటుచేసుకుంది. ఈక్రమంలో హౌస్ స్పీకర్ మైక్‌జాన్సన్ స్పందించారు. గ్రీన్‌ను ఛాంబర్ నుంచి తరలించాలని అధికారులను ఆదేశించారు. ట్రంప్ ప్రసంగిస్తుండగా డెమొక్రాట్‌సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా ప్లకార్డులుప్రదర్శించారు.



## యుఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌గా 13 యేళ్ల బాలుడు!

**వాషింగ్టన్, మార్చి 5:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సమావేశంలోప్రసంగించిన డొనాల్డ్‌ట్రంప్ అందరినీ ఆశ్చర్యపరిచారు. యుఎస్ సీక్రెట్‌సర్వీస్ ఏజెంట్‌గా 13 ఏళ్ల బాలుడిని నియమించి ట్రంప్ విస్మయానికి గురిచేసాడు. కొన్నేళ్లపాటు క్యాన్సర్‌తో పోరాడి మహమ్మారిని జయించిన ఆ టెక్సాస్ కుర్రాడి కథను అధ్యక్షుడు పంచుకున్నారు. 13 ఏళ్ల డీజే డేనియల్ ఇపుడు మన గ్యాలరీలో కూర్చున్నాడు. 2018లో ఈ బాలుడు అరుదైన కేన్సర్ వ్యాధిబారిన పడ్డాడు. కేవలం ఐదునెలలు మాత్రమే బతుకుతాడని అప్పట్లో వైద్యులు తేల్చారు. కానీ డేనియల్ కుంగిపోలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా వ్యాధితో ధైర్యంగా పోరాడాడు. పోలీస్ అధికారి కావాలన్న ఆతడి కలను ఎన్నడూ వదులుకోలేదు. అందుకే ఇప్పుడు మేం ఆతడికి గొప్ప గౌరవం ఇవ్వబోతున్నాం. యుఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌గా ఆబాలుడిని తీసుకోవాలని ఆసంస్థ డైరెక్టర్ సీన్ కారన్‌ను కోరుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. రిపబ్లికన్ సభ్యులంతా లేచి నిలబడి చప్పట్లతో బాలుడిని అభినందించారు. చాలామంది డెమొక్రాట్ సభ్యులు కూడా ఈ నిర్ణయానికి మద్దతివ్వడం విశేషం. ట్రంప్ మాటలు వినగానే డేనియల్ తండ్రిని ఆతడిని ఎత్తుకుని సభలో చూపించారు. సీక్రెట్‌సర్వీస్ డైరెక్టర్ కారన్ బాలుడి దగ్గరకు వెళ్లి అధికారిక ఐడి కార్డును అందచేసారు. ఆ ఐడిని చూసుకుని డేనియల్ మురిసిపోయాడు. అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## తమిళనాడులోని కేంద్ర కార్యాలయాల నుంచి హిందీని తొలగించండి

### సిఎం స్టాలిన్ డిమాండ్



**చెన్నై, మార్చి 5:** కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని అన్ని కేంద్ర కార్యాలయాల నుంచి హిందీని తొలగించాలన్నారు. తమిళంపై ప్రేమ ఉంటే చేతల్లో చూపించాలన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి తమిళం అంటే అపారమైన ప్రేమ అని బిజెపి చెబుతోంది. అదే నిజమైతే దాన్ని ఆయన చేతల్లో చూపించడం లేదు. పార్లమెంటులో సెంగోల్‌ను ఏర్పాటు చేయడం కంటే రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుంది. హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా చేసి మరిన్ని నిధులు కేటాయించండి. కేంద్ర బడ్జెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదు. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలి. రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపండి. దానికి బదులు తమిళ పేర్లను పెట్టండి. తమిళభాషపై ప్రేమను మాటల్లో కాకుండా చేతల్లో చూపించండి అని స్టాలిన్ పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు.

1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోడీని స్టాలిన్ అభ్యర్థించారు. ప్రస్తుత జనాభా ప్రకారం పార్లమెంట్‌లో తాము 12 సీట్లు కోల్పోయి 10 సీట్లు మాత్రమే వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తమిళ రాజకీయాలపై ప్రత్యక్షంగా దాడి చేయడమేనన్నారు. ఈ చర్య రాష్ట్ర గొంతును నొక్కేస్తుందన్నారు. తాము విభజనకు వ్యతిరేకం కాదని కానీ గత 50 ఏళ్లుగా సామాజిక, ఆర్థిక సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసిన తమకు ఇది శిక్ష కాకూదన్నారు. ఈ సందర్భంగా 2026 జనాభా లెక్కల ఆధారంగా విభజన ప్రక్రియ చేపట్టరాదని అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది.

## జమ్ము సోన్‌మార్గ్‌లో హిమపాతం

**జమ్ము, మార్చి 5:** జమ్ముకాశ్మీర్‌లోని సోన్‌మార్గ్‌లో బుధవారం భారీ హిమపాతం సంభవించింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో కూడా వైరల్ అయ్యాయి. అయితే ఈఘటనలో ఎలాంటి ప్రాణనష్టంజరగలేదని అధికారులు వెల్లడించారు. భారీ ఎత్తున మంచు దూసుకువస్తున్న దృశ్యాలను చూసినవెంటనే స్థానికులు అప్రమత్తం అయి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఛమోలి జిల్లాలోని మనా గ్రామం వద్ద భారీ హిమపాతం కురవడంతో అక్కడ పనులుచేస్తున్న కార్మికుల్లో 55 మంది వాటికింద చిక్కుకుపోయారు. వారిలో 47మందిని రక్షించగా ఎనిమిది మంది మంచుచరియలకింద చిక్కుకుని మరణించారని అధికారులు కూడా చెప్పారు. ఏటా శీతాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో మంచు చరియలు విరిగిపడుతుంటాయి. ఈ చరియలు



ఐదు సెకన్ల కాలంలోనే గంటకు 80 మైళ్ల వేగంతో కిందకు జారుకుంటాయి. ఇలాంటి ఘటనల్లో 2.3 లక్షల ఘనపు మీటర్లవరకూ మంచు విడుదలవుతూ ఉంటుంది. అంటే 20 ఫుట్‌బాల్‌మైదానాలను 3 మీటర్ల మందం వరకూ కప్పిన హిమంతో సమానం. దీనిలే మంచుచరియలు అని పిలుస్తాం.

## అసెంబ్లీలో గుట్కా పాన్ నమలడంపై నిషేధం

### ఉల్లంఘిస్తే రూ.1000 జరిమానా

### యుపి స్పీకర్ ఆదేశాలు



**లక్నో, మార్చి 5:** యూపి అసెంబ్లీ సమావేశాల్లోనే ఒక ఎమ్మెల్యే గుట్కా తిని కార్పెట్‌పై ఉమ్మివేయడంపై స్పీకర్ సతీష్ మహానా ఆగ్రహం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇకపై అసెంబ్లీ ప్రాంగణంలో గుట్కా తినడంపై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మంగళవారం బడ్జెట్ సమావేశం జరగడానికి ముందు అసెంబ్లీలోకి వస్తున్న సమయంలో కార్పెట్‌పై గుట్కా గుర్తులను స్పీకర్ గమనించారు. ఈ నిర్వాకంచేసిన ఎమ్మెల్యే ఎవరో కూడా తనకు తెలుసునని విడియోలో అంతా చూసానని కానీ ఎవరినీ కించపరచాలని అనుకోవడంలేదని అంటూ ఇకపై ఎవరైనా ఇలాంటిపని చేస్తున్నట్లయితే మిగిలిన సభ్యులు అడ్డుకోవాలని ఆయన కోరారు. ఆతర్వాత దగ్గరుండి కార్పెట్‌ను శుభ్రంచేయించారు. ఒక వ్యక్తిచేసిన పనికి మిగిలిన వారి గౌరవం ఎందుకు దెబ్బతినాలంటూస్పీకర్ ప్రశ్నించారు. అసెంబ్లీ ప్రజలకు చెందినదని, ఇదేమీ వ్యక్తిగత ఆస్తికాదంటూ మండిపడ్డారు అయితే మరోసారి ఇలాంటి తప్పిదాలు జరగకుండా అసెంబ్లీ ప్రాంగణంలో గుట్కా పాన్‌మసాలా వినియోగించడంపై ఆయన నిషేధం విదించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.1000 జరిమానా విధిస్తామని కూడా హెచ్చరించారు.

## కాళేశ్వరం కుంభాభిషేకం నిర్వహణ భేష్

### మంత్రి కొండా సురేఖను ప్రశంసించిన సోనియా గాంధీ



**హైదరాబాద్,మార్చి5,ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 యేళ్ల తర్వాత ప్రత్యేక చొరవ తీసుకుని మహా కుంభాభిషేకం నిర్వహించడంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ప్రశంసించారు. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ మేరకు కొండా సురేఖకు సోనియా లేఖ రాశారు. త్రివేణి సంగమం జలాలకు ఎంతో ప్రత్యేకత ఉందని, తనకు ప్రసాదాన్ని, త్రివేణి సంగమం పవిత్ర జలాలను పంపించిందుకు కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను,ప్రశస్థను తెలియజేసినందుకు సురేఖను లేఖ ద్వారా సోనియా అభినందించారు. కాగా, 1982లో మొదటిసారి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు.ఆ తర్వాత మళ్లీ 42 యేళ్ల తర్వాత గత నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మహాకుంభాభిషేక వేడుకలను నిర్వహించిన సంగతి తెలిసిందే.

## రేవంత్‌రెడ్డి బిజెపిలోకి వస్తానంటే ఆహ్వానిస్తాం

### కేంద్రం ఇస్తుంటే కిషన్‌రెడ్డి ఎక్కడ అడ్డుపడ్డారో స్పష్టం చేయాలి: ఎంపి ధర్మపురి అరవింద్



బుధవారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి బిజెపిలోకి వస్తామంటే ఆహ్వానిస్తామని బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి బిజెపిలోకి వస్తే తీసుకుంటారా? లేదా అన్నది మాత్రం తన చేతిలో లేదని స్పష్టం చేశారు. అయితే కేంద్రం ఇస్తుంటే కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని ముఖ్యమంత్రి అంటున్నారని, ఎక్కడ కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారో చెప్పాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ గవర్నమెంట్‌లో అడ్మినిస్ట్రేటివ్ వాక్యూమ్ ఎక్కువగా ఉందన్నారు. దానికి ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే కారణం అన్నారు. పసుపు బోర్డుపై విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ కవితపై స్పందించమని తమ జిల్లా నేతలకు చెబుతానని అయితే అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మాట్లాడుకోవడం ఎందుకని అన్నారు. తెలంగాణకు ప్రధాని మోదీ ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారన్నారు. మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురజల్లుతారా అంటూ ప్రశ్నించారు. ట్రంప్ లాంటి వ్యక్తే పిఎంతో మంచిగున్నాడని, కుర్చీలో దగ్గరుండి కూర్చోబెడుతున్నారని అన్నారు. రేవంత్ ఒక్క లెక్కనా, ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో అందుకే మోదిని మంచోడని పొగుడుతున్నట్లు కనిపిస్తుందన్నారు. అలా పెట్టుకుంటామంటే ఖచ్చితంగా అనుతిస్తామన్నారు. రాహుల్ గ్రహాంతరవాసి, సిఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటరా అంటూ ప్రశ్నించారు.

## జనాభా లెక్కన ఎంపి సీట్ల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం

### తమిళనాడు సిఎం స్టాలిన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి5:** జనాభా ప్రాతిపదికన లోక్ సభ స్థానాలను డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని, కేవలం ఉత్తరాది రాష్ట్రాలు లాభ పడతాయని కరీంనగర్ మాజీ ఎంపీ, బిఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న ఎంపీ స్థానాల విధానాన్నే కొనసాగించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపధికన లోక్‌సభ స్థానాలను డీ లిమిటేషన్ చేస్తే జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే లాభం జరుగుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలలో జనాభా సంఖ్య తక్కువగా ఉందని వినోద్ కుమార్ తెలిపారు.1971 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుని లోక్‌సభ స్థానాలను నిర్ణయించారని, ఇక ముందు కూడా ఇదే పద్ధతిని కొనసాగించాలని, అవసరం అయితే అందుకు రాజ్యాంగాన్ని సవరించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్థాలిన్ ఈరోజు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తప్పు బట్టారాని, ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోందని వినోద్ కుమార్ అన్నారు.ఉదాహరణకు తీసుకుంటే 1971 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జనాభా 8.8 కోట్లు కాగా, తాజా జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుంటే 24 కోట్లకు చేరుతుందని, దీంతో యూపిలో ఎంపీ స్థానాలు అమాంతం భారీగా పెరుగుతాయని వినోద్ కుమార్ వివరించారు.రానున్న రోజుల్లో తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో కార్యాచరణను రూపొందిస్తామని వినోద్ కుమార్ ప్రకటించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలపడిన బిసి వాదం

### 2028నాటికి బిసికి సిఎం పదవే లక్ష్యంగా పనిచేస్తాం:నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 5 ప్రభాతవార్త:** గడిచిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి వాదం బలపడిందని తెలంగాణ మేధావుల ఫోరం ఛైర్మన్ టి.చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహనరావు స్పష్టం చేశారు.ఇదే స్ఫూర్తితో 2028 నాటికి బిసి అభ్యర్థి సిఎంగా కావాలనే లక్ష్యంతో బిసి లంతా ఉన్నామని వారు తెలిపారు. బుధవారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలపై బిసి సంఘాల, మేధావుల మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. చిరంజీవులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి వాదం పనిచేసిందని ఓట్లు వేసినవారందరికి ధన్యవాదాలు తెలిపారు.



జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి వాదం సజీవంగా ఉందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి వణుకు పుట్టించిందని, బిఆర్ఎస్ పార్టీ పోటీలోనే పాల్గొనక లేకపోయిందని విమర్శించారు. కృష్ణమోహనరావు మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికలతో బిసిల శకం అరంభమైందన్నారు. జనాభా ప్రాతిపదికన బిసిలకు ప్రభుత్వాలు నామినేటేడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనేక బిసి సంఘాల నేతలు ప్రసంగించారు.

## చెరువులో పడి మహారాష్ట్ర వాసుల మృతి

### నిన్న ఒకరు, నేడు మరొకరి శవాలు లభ్యం

**న్యాల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గంగ్వార్ గ్రామశివారులోని చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదావశాస్తూ ఇద్దరు చెరువులో మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ చల్లారాజశేఖర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మహారాష్ట్రలోని లాతూర్ పట్టణానికి చెందిన రెహమతుల్లా కుటుంబ సభ్యులు గంగ్వార్ గ్రామ శివారులోని జహీరాబాద్-బీదర్ రోడ్డు పక్కన ఉన్న ముల్తానీ బాబాదర్గా వద్ద కొనసాగుతున్న జాతర ఉత్సవాలకు హాజరై అటుగా ఉన్న చెరువులో సరదాగా స్నానం చేసేందుకు దిగిన షేఖ్ ఫైజాన్ (17), సంజయ్ కామ్లే (50)లు ప్రమాదావశాస్తు చెరువులో మునిగిపోయారు. చెరువులో ఇద్దరు మునిగినట్లు గుర్తించిన కుటుంబ సభ్యుల అల్లర్లకు అటుగా ఉన్న వారు వచ్చి పోలీసులకు సమాచారం అందించారన్నారు. చెరువులో మునిగిపోయిన సంజయ్ కామ్లే మృతదేహం మంగళవారం గుర్తించగా బుధవారం మధ్యాహ్నం మరో మృతదేహాన్ని పోలీసులు గుర్తించి చెరువులో నుంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రాజశేఖర్

# వివాహిత హత్య కేసులో వీడిన మిస్టరీ..

## శిరీష ఆడబిడ్డ సరితే హంతకురాలు

### పోలీసుల అదుపులో నిందితులు



పోలీసుల అదుపులో నిందితులు, వివరాలను వెల్లడిస్తున్న ఏసిపి శ్యాంసుందర్ చిత్రంలో ఇన్ స్పెక్టర్ రాజు,డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ భూపాల్ తదితరులు

**హైదరాబాద్ (మలక్‌పేట)తతతత, మార్చి 5, ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వివాహిత కేసులో చిక్కుముడి వీడింది. శిరీష ఆడబిడ్డ సరితనే హంతకురాలనే నిజాలు పోలీస్ విచారణలో బహిర్గతమయ్యాయి. శిరీషను హత్య చేసిన సరితను కాపాడేందుకు ఆమె సోదరుడైన శిరీషభర్త వినయ్ కుమార్, అక్క కొడుకు నిహాల్‌లు గుండెపోటు డ్రామా ఆడారు. చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ లో మలక్ పేట ఏసిపి శ్యాంసుందర్, ఇన్ స్పెక్టర్ రాజు, డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ భూపాల్ లు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మలక్ పేట ఏసిపి శ్యాంసుందర్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల 1వ తేదీన న్యూ మలక్‌పేట జమున టవర్స్ ప్లాట్ 106 లో వివాహిత శిరీష మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ శిరీష మేనమామ మధుకర్ చాదర్ ఘాట్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. భర్త వినయ్ కుమార్ శిరీష మృతదేహాన్ని తన సొంత ఊరు శ్రీశైలం రోడ్డులోని దోమల పెంటకు తీసుకెళ్తుండగా చాదర్ ఘాట్ పోలీ సులు అంబులెన్స్ డ్రైవర్‌కు ఫోన్ చేసి మృతదే హాన్ని వెనుకకు తీసుకురావాలని ఆదేశించారు. వెంటనే మృతదేహాన్ని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకు రాగా మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు మెడ, ముఖం భాగంపై గాయాలు గుర్తించి ఉస్మానియా మార్చురికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోస్టుమార్టం చేసిన డాక్టర్లు ప్రాథమికంగానే శిరీషది సహజ మరణం కాదని గొంతు నులిమి, ఊపిరాడకుండా చేసి హత్య చేశారని నిర్ధారించారు. దీంతో చాదర్ ఘాట్ పోలీసులు శిరీష భర్త వినయ్ కుమార్, శిరీష ఆడబిడ్డ సరితను, వారితో ఉన్న సరిత అక్క కొడుకు నిహాల్ నికూడా అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో శిరీష ఆడబిడ్డ సరిత తానే హత్య చేశానంటూ పోలీసుల వద్ద నేరం అంగీకరించింది. అయితే హత్యానంతరం శిరీష భర్త అయినా తమ్ముడు వినయ్ కుమార్, అక్క కొడుకు నిహాల్ కు రాత్రి హత్య చేసిన విషయాన్ని ఉదయం తెలియజేసింది. భర్త వినయ్ కుమార్, అక్క సరిత అక్క కొడుకు నిహాల్ తో కలిసి శిరీష కు గుండెపోటు వచ్చిందంటూ డ్రామా సృష్టించి శిరీష మేనమామ మధుకర్ కు శిరీష అక్క స్వాతి లకు ఫోన్లో సమాచారం అందించారు. వారు చేరుకునే లోగా హాస్పిటల్ కు తరలించినట్టు చేసి తన స్వగృహానికి తీసుకెళ్లి మృతదేహాన్ని పూడ్చేయాలని పన్నాగం వేశాడు భర్త వినయ్ కుమార్. ఇంతలో చాదర్ ఘాట్ పోలీసులు అంబులెన్స్ ను వెనుకకు పిలిపించి మృతదేహాన్ని మార్చురీకి తరలించడంతో వినయ్ కుమార్ కుట్ర భగ్నమయింది.

శిరీష మృతిపై శిరీష మేనమామ మధుకర్ ఫిర్యాదు చేయడంతో పోలీసు విచా రణలో హత్య ఉదాంతం బహిర్గతం అయింది. హత్యకు పాల్పడిన సరితను ఎ1గా చేర్చి, హత్యను కప్పిపుచ్చేందుకు సహకరించిన వినయ్ కుమార్, నిహాల్ కుమార్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ పర్య వేక్షణలో మలక్పేట్ ఏసీబీ శ్యాంసుందర్ ఆధ్వ ర్యంలో చాదర్ ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు, డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ భూపాల్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 205 కిలోల గంజాయి పట్టివేత

### ఎఒబి నుంచి మహారాష్ట్రకు అక్రమ రవాణా

**పటాన్‌చెరు,మార్చి 5,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనంలో గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేయగా పారిపోతున్న ఫైనాన్సర్ ను కామారెడ్డి జిల్లా పిట్లం సమీపంలో ఎస్ఓటీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆప్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జె.హరికిషన్ వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 2 వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానంతో సెప్టిక్ ట్యాంకర్ క్లీనర్ లో చెకింగ్ చేయగా 205 కిలోల గంజాయి పొట్లాలు బయటపడ్డాయి. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్న భీం సింగ్, దీపక్ నాగ్ నాథ్ అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించామని చెప్పారు. గంజాయి విలువ సుమారు కోటి రెండు లక్షలు ఉంటుందన్నారు. చాకచక్యంతో పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్న సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ టీంను అభినందించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణెమ్మ, పటాన్ చెరు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ దుబ్బాక శంకర్, ఎస్ఐ హన్మంత్, సిబ్బంది అరుణ్ జ్యోతి, రాజేష్, అంజిరెడ్డి, శివ, తదితరులు ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆప్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జె.హరికిషన్

## డ్రామాలాడుతున్న రేవంత్,మల్లన్న: మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్,మార్చి 5,ప్రభాతవార్త:** తీన్మార్ మల్లన్న హద్దులు దాటి ప్రవర్తించారని ఆయన వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని మల్లన్న,రేవంత్‌లు ఇద్దరు డ్రామాలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహిడుతు మల్లన్న ఇప్పుడు అందరిలాగే మల్లన్నపైచర్యలు తీసుకొంటారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే క్రమశిక్షణ తప్పాడని ఆయన ఆరోపణచేశారు సొంతపార్టీ ఎమ్మెల్యే మేగారెడ్డిపై బహిరంగ ఆరోపణలచేశారని గుర్తుచేశారు. కులగణపై బిసినాయకులతో రేవంత్‌రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని కేశవరావును పిలిచారని బిసి నాయకుడినైన నన్ను పిలవలేదని గతంను నెమరేసుకొన్నారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రకులాలు ఏలాంటి క్రమశిక్షణ ఉల్లంఘించిన చర్యలు తీసుకోరని ఆయన స్వగతంలో చెప్పుకొన్నారు.

## రికార్డులు ట్యాంపరింగ్ చేసిన ఇద్దరు గిర్దావర్లను సస్పెండ్ చేసిన సూర్యాపేట కలెక్టర్

**హైదరాబాద్, మార్చి 4 ,ప్రభాతవార్త:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భూ భారతి పలు కారణాలతో మరింత జాప్యం కావడంతో కొంత మంది అధికారులు దీన్ని ఆసర చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారు.తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ల మొదలుకుని ఇతర ఉన్నతాధికారులు వరకు ఎవరికి తోచిన విధంగా అక్రమాలకు పాల్పడుతుండటంతో అటు ప్రభుత్వానికి చెడ్డపేరు రావడం కాకుండా ఇటు అసలైన పట్టాదారులు నష్టపోతున్నారు. ఇదే అంశంపై వారు న్యాయం కోసం జిల్లా కలెక్టర్లు ఆశ్రయిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని మోతే మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను ఇద్దరు గిర్దావర్‌లు రికార్డులను ట్యాంపరింగ్ చేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ నంద్ లాల్ పవర్ విచారణకు ఆదేశించారు. గిర్దావర్‌లుగా పని చేస్తున్న జె. నిర్మలదేవి, అదనపు గిర్దావర్‌లు షేక్ మన్సూర్ అలీలు పాత పహాణీ రికార్డుల్లో పేర్లు లేక పోయినా ఉన్నట్లు సృష్టించి ధరణలో మిస్సింగ్ సర్వే నంబర్ల కింద 11 దరఖాస్తులు చేసి భూమి ఉన్నట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను అందించారు.ఈ విచారణలో ఇదే అంశం బయటపడటంతో వారిని కలెక్టర్ సస్పెండ్ చేస్తూ మంగళవారంఉత్తర్వులు జారీచేశారు.అంతే కాకుండా ఎ మండల కేంద్రంలోని ఏ.యం గౌడ్ మీసేవ కేంద్రంను సంబంధిత అధికారులు సీజ్ చేశారు. మీ సేవ నిర్వాహకుడు అండెం మల్లేష్‌ను మోతె స్థానిక ఎస్ఐ యాదవేందర్ రెడ్డి విచారణలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్‌లాల్ నంద లాల్ పవర్ తెలిపారు.

## గిరిజన ప్రాంతాల్లో సిఎఫ్ఆర్ అమలు

### అద్యయనం చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ

**హైదరాబాద్,మార్చి5,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గిరిజన వర్గాలకు జీవనోపాధి కల్పించేందుకు గిరిజన సంక్షేమశాఖ కమ్యూనిటీ ఫారెస్ట్ రిసోర్స్(సిఎఫ్ఆర్) హక్కులను అమలు చేయాలని గిరిజన సంక్షేమశాఖప్రణాళికలు రూపొందిస్తోంది. గిరిజన ఆవాసాలకు కమ్యూనిటీ ఫారెస్ట్‌రిసోర్స్ హక్కులను అందించడంతో స్థానిక జనాభా స్థానిక చెరువులు,నీటి గుంటలలో చేపల పెంపకం,మైదానాలలో గడ్డిని పెంచడం దాన్ని పశువులకు మేతగా ఉపయో గించుకుంటారు. అంతే కాకుండాఖాళీ భూములలో ఉద్యానవనాలను ఏర్పాటు చేస్తారు.మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో సిఎఫ్ఆర్ అమలును గిరిజన సంక్షేమ శాఖ అధ్యయనం చేస్తోంది.ఈ హక్కుల అమలు ద్వారా ఈ రాష్ట్రాలు మంచి ఫలితాలను సాధిస్తున్నాయి.తెలంగాణలో సిఎఫ్ఆర్‌ను అమలు చేసేందుకు దాని గురించి మరింత సమచారం తెలుసుకునేందుకు మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న బెంగళూరుకు చెందిన అశోక్‌ట్రస్ట్ ఫర్ రీసెర్చ్‌ఇన్ ఎకాలజీ అండ్ ది ఎన్విరాన్‌మెంట్ (ఏటిఆర్‌ఈఈ)ని సంప్రదించాలని ఆ శాఖ అధికారులు యోచిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారుల ప్రకారం, తెలంగాణలో సిఎఫ్ఆర్ అమలు తక్కువగా ఉంది.దీన్ని అమలు చేసేందుకు,గతంలో 3,000 దరఖాస్తులు వచ్చాయి, కానీ 700 సిఎఫ్ఆర్‌లు మాత్రమే జారీ చేశారు. రాష్ట్రంలో 2,700 వరకు ఆవాసాలు సిఎఫ్ఆర్‌ను అమలు చేయడం లేదని గిరిజన శాఖ గుర్తించింది.రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలో ప్రతి ఆవాసానికి కనీసం 2 నుండి 7 సిఎఫ్ఆర్‌లను ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిసింది. రెవెన్యూ రికార్డులు, మ్యాప్‌లు, ఉపగ్రహచిత్రాల ఆధారంగా గిరిజన శాఖ కమ్యూనిటీ వనరులు, వాటి ప్రాంతాలను పరి శీలిస్తోంది. అటవీ,రెవెన్యూ శాఖల సహకారంతో సిఎఫ్ఆర్‌ను అమలు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రతిపాదించింది.

అటవీ చట్టం 2006లోని సెక్షన్లు 3(1)(బి), 3(1)(సి) కింద కమ్యూనిటీ హక్కులతో కలప, అటవీ ఉత్పత్తులపై హక్కులను కలిగి ఉంటాయి, ఇవి కమ్యూనిటికి స్థిరమైన జీవనోపాధిని కలిగిస్తాయి. అటవీ నివాస షెడ్యూల్డ్ తెగ (ఎఫ్‌డిఎస్‌టి),ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (ఒటిఎఫ్‌డిఎస్)జీవనోపాధి, ఆహార భద్రతను నిర్ధారిస్తూఅడవుల పరిరక్షణ పాలనను బలోపేతం చేస్తుంది.ఒక కమ్యూనిటీ దీన్ని గుర్తించిన తర్వాత, అడవి యాజమాన్యం అటవీ శాఖకు బదులుగా గ్రామసభ చేతుల్లోకి వెళుతుంది.ఈ హక్కులు గ్రామసభకు కమ్యూనిటీ అటవీ వనరుల సరిహద్దులో అటవీ సంరక్షణ, నిర్వహణ యొక్క స్థానిక సాంప్రదాయ పద్ధతులను అవలంబించే అధికారాన్ని ఇస్తాయని అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గిరిజన ఆవాసాలలో (సిఎఫ్ఆర్)నుఅమలు చేయాలని యోచిస్తోంది.



బిసి హాస్టళ్ల కోసం ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

## స్థలాలు వేలం వేయకుండా హాస్టళ్లు నిర్మించాలి

### రెవెన్యూశాఖ మంత్రితో ఆర్.కృష్ణయ్య చర్చలు

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాల్లో బిసి కాలేజీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన కలుసుకున్నారు.ఈ సందర్భంగా బిసి హాస్టళ్ల కోసం ప్రభుత్వ భూముల వివరాలను మంత్రికి అందజేశారు.గచ్చిబౌలీలో 400 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని అమ్మి 30వేల కోట్లు సేకరించాలని ప్రభుత్వం నోటిపికేషన్ జారీ చేసింది.ఇతర చోట్ల కూడా ప్రభుత్వ భూములు అమ్మి నిధులు సేకరించాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాల్లో బీసీ కాలేజీ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలి' అని కృష్ణయ్య కోరారు. రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నాడు. హాస్టళ్ళు ప్రారంభించి 37 సంవత్సరాలు అవుతున్న వాటికి స్వంత దవనాలు లేవు.అలాగే 320 బిసి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. వందల కోట్ల వ్యయంతో ఫ్లైఓవెర్స్,అండర్ ఎవర్స్ నిర్మస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు స్వంత భవరాలు నిర్మించాలనే ఆలోచన చేయడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల బీసీ సంఘం నాయకత్వాన ప్రధానమంత్రిని కలిసిన విషయాన్ని ప్రస్థావిస్తూ.. బిసి హాస్టళ్ల నిర్మాణానికి బడ్జెట్ ఇవ్వాలని ప్రధానికి విజ్ఞప్తి చేయగా, రాష్ట్ర ప్రభుత్వం బీసీ కాలేజీ హాస్టళ్ళ నిర్మాణానికి స్థలాలు సేకరించి ప్రతిపాదనలు పంపిస్తే నిధులు ఇస్తామంటూ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్థలాలు అమ్మకుండా బీసీ హాస్టళ్ళకు గురుకులకు స్థలాలు కెటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రభుత్వ స్థలాల వివరాలను మంత్రికి అందజేశారు.

## బిజెపి,బిఆర్ఎస్ గొంతుకతో విమర్శించడమా?

**తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై సీతక్క, జానారెడ్డి తదితర నేతల నుంచి ఎదురుదాడి**

**నవీన్‌తో తనకు సంబంధంలేదు: విహెచ్ వివరణ**

**ఉనికి కోసం మల్లన్న విమర్శలు : వంశీచంద్‌రెడ్డి**

**హైదరాబాద్,మార్చి 5,ప్రభాతవార్త:** 'రేవంత్‌కు నచ్చకపోయినా,2028లో బిసి నేత ముఖ్యమంత్రి కావడం ఖాయం. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారు.పక్కనున్న వాళ్ల బానిసలుగా బతకాలనేది రేవంత్ వ్యక్తిత్వం. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం' కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విలేఖరుల సమావేశంలో మాటల దాడి చేయడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా అదేస్థాయిలో ప్రతిదాడి మొదలైంది.మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ప్రతిస్పందిస్తూ మల్లన్న వెనుక బిసిలు ఎవరు లేరని కొందరు బిజెపి,బిఆర్ఎస్ గొంతుకలే ఆయనతో మాట్లాడిస్తున్నాయని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని,అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో మొట్టమొదటిసారిగా ఏ ప్రభుత్వం చేయని కులగణన చేపట్టామని ఆమె స్వోత్కర్షలు చెప్పుకొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కాంగ్రెస్ తెలంగాణలో కార్యకర్తల శ్రమ కృషితోనే అధికారంలోకి వచ్చిందని ఆమె అన్నారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50రోజుల సమయం ఇచ్చామని, అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపి.వి. హనుమంతురావు గాంధీభవన్‌లో విలేఖరుల వద్ద వివరణ ఇచ్చుకున్నారు. తీన్మార్ మల్లన్న అంశం అదిష్ఠానం చూసుకొంటుందని ఆయన అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షినటరాజన్‌కు చెప్పానని అన్నారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడ గలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాం ధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి మాట్లాడుతూ నోటికి ఎంత వస్తే అంత గాలి మాటలు మాట్లాడితే కుదరదంటూ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తప్పు చేసిన వాడిని కూడా క్షమించే గుణం తనదని చెప్పుకొచ్చారు. తనను తిట్టినా పట్టించుకోనని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని పాలన చేసే వారు అడిగితేనే తాను సలహాలు ఇస్తానని చెప్పారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని వివరణ ఇచ్చుకున్నారు. నన్ను విమర్శిస్తే తమ పార్టీ నేతలు కూడా స్పందించడంలేదని ఆయన ఆవేదన చెందారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి స్పందిస్తూ ఉనికి కోసం మల్లన్న అవాస్తవాల ప్రకనటనలు చేస్తున్నా రని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా గెలుపు కోసం సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో శ్రమించారని మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామస్థాయి కార్యకర్తవరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టిన బిజెపి

## అధికారంలో సిట్టింగ్ ఎమ్మెల్సీ చేజార్చుకున్న కాంగ్రెస్

**హైదరాబాద్,మార్చి5,ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి బిజెపి గత్తర పుట్టిస్తున్నది. తీవ్రంగా దెబ్బ కొడుతోంది. గ్రాడ్యుయేట్ ఎన్నికలలో చిన్నమైల్ అంజిరెడ్డి రెండవప్రాధాన్యత ఓటుతో 54 మందిని ఎలిమినేషన్ చేశాక విజయలక్ష్మిని అక్కునకు చేర్చుకున్నారు. బిసివాదంతో గెలుస్తాడని భావించిన ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ 54వ ఎలిమినేషన్ అభ్యర్థిగా పోటి నుంచి నిష్క్రమించాడు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు అమలు చేయకపోగా గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు కోతకు విధిస్తుండటంతో వెల్లువెత్తిన అసంతృప్తి ఈ ఎన్నికల్లో ప్రస్ఫుటమైంది. మరోవైపు బిజెపి ఓటరు పేజికి ఒక ఇంచార్జ్‌ని నియమించి ఆయా ఓటర్లను నిరంతరం కలిసి చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతు కూడగట్టే ప్రయత్నం విజయవంతంగా చేసి సఫలమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రాడ్యుయేట్ ఎన్నికలను సవాల్‌గా తీసుకొని ఒకటే రోజు మూడు చోట్ల బహిరంగ సభలు పెట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఓటమిపాలైనారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రంగంలో దిగడంతో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందని భావించినా ఫలితం తల్లకిందులైంది. కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే రోజు ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సీతక్క,ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి,ఆయా జిల్లాల నుంచిప్రాతినిధ్యం వహిస్తున్న పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులు కూడా హాజరై కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. కాంగ్రెస్ పార్టీ విజయం నల్లేరు నడకగా మారుతుందని అంతా భావించినా బిసి వాదం ఒక్కసారి తెరపైకి వచ్చి కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డి మూడో స్థానంలో ఉంటాడని ఎన్నికల ముందే మౌఖికంగా ప్రచారం సాగింది. ఒక దశలో బిసి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలుపు ఖాయమని చర్చకూడా సాగింది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు గౌరవం ఇచ్చి 15 నెలల క్రితం అధికారం కట్టబెట్టిన ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్‌కు దూరమవుతున్నారనే సంకేతాలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్ఫుటమైంది. కాంగ్రెస్ అధికారంలో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్సీని చేజార్చుకోవడం స్వయం కృతాపరాధమనే రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉండే ఈ గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో రైతుభరోసా, రుణమాఫి సరిగా కాకపోవడంతో ఓటింగ్‌పై ప్రభావం చూపి ఉంటుందని భావిస్తున్నారు.కాళేశ్వరం మేడిగడ్డ మరమ్మతు విషయంలో కూడా రాజకీయాలు చేస్తూ మీనమేషాలు లెక్కించడంతో సాగునీటికి కటకట ఏర్పడటంతో దీని ప్రభావం చదువుకున్న యువతపై కూడా ప్రభుత్వం పట్ల ప్రతికూలత ఏర్పండి. గత ప్రభుత్వం నోటిఫికేషన్ వేసిన జాబ్స్ మాత్రమే భర్తీ చేశారు కాని కొత్తగా నోటిఫికేషన్ వేయకపోవడం కూడా విద్యావంతులను ఆలోచింప చేసింది. రిటైర్డు అయిన ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్‌లు ఇవ్వకుండా నెట్టుకొని రావడం, డిఎబకాయిలు చెల్లించకపోడం కూడా ప్రభుత్వ వ్యతిరేకతకు కారణమైంది. ఉపాధ్యాయులు కూడా బిజెపికి ఓటు వేయడం వెనుక మతలబు ఆర్థిక పరమైన ప్రయోజనాలు అందించని ఈ ప్రభుత్వంకు చెక్‌పెట్టాలనే కాంక్షనే ఉందని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. దీనికి తోడు రుణమాఫి, కళ్యాణలక్ష్మికి తులం బంగారం ఇవ్వకపోవడం కూడా ప్రతికూలత నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఓటేసిన ప్రజలు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా గత పాలకుల వైఫల్యాలను మాత్రమే ఎత్తిచూపుతూండటంతో జీర్ణించుకోలేపోతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చి గ్యారెంటీ అమలు చేయడంలో ఉదాసీనంగా ఉండటంతో లోక్‌సభ ఎన్నికలల్లో ఉత్తర తెలంగాణల మూడుఎంపిలు, సికిందరాబాద్ సిట్టింగ్ స్థానం నిలుపుకున్న బిజెపి అనూహ్యంగా దక్షిణ తెలంగాణలో మెదక్,మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరిలోకూడా పట్టుసాధించింది ఇప్పుడు తాజాగా నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ -కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో బిజెపి రెండవ ప్రాధాన్యత ఓటుతో గెలిచి కాంగ్రెస్‌కు తెలంగాణలో ప్రత్యామ్నాయపార్టీగా సవాల్ విసరబోతున్నది. ఉత్తర తెలంగాణలోని 15 జిల్లాలోని 42 అసెంబ్లీ సెగ్మెంట్స్‌లో దీని ప్రభావం ఉండబోతున్నది.

# మరో రూ.2 వేల కోట్ల రుణం చేసిన సర్కార్

## ఈ నెలాఖరు నాటికి మరో రూ.7వేల కోట్ల అప్పుకు ఇండెంట్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.2000 కోట్ల అప్పు తీసుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈవేలం ద్వారా ఈ రుణాన్ని సేకరించింది. ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టి ఈ మొత్తాన్ని తీసుకుంది. ఇందులో 22 ఏళ్ల కాల పరిమితిన 7.27 శాతం వార్షిక వడ్డీతో రూ.1000 కోట్లు, 24 ఏళ్ల కాల పరిమితిన 7.27 శాతం వార్షిక వడ్డీతో రూ.1000 కోట్ల చొప్పున ఈ అప్పును తీసుకున్నది. దీంతో ఈ నెలాఖరుతో ముగియనున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం చేసిన అప్పు రూ.63,586 కోట్లకు చేరింది. ఇవి కాకుండా ఈ నెల 11వ తేదీన రూ.2,500 కోట్లు, 18వ తేదీన రూ.2000 కోట్లు, 25వ తేదీన రూ.2,500 కోట్ల రుణాలు తీసుకుంటామని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి సంబంధించిన ఇండెంట్లలో భాగంగా ఆర్‌బీఐకి తెలంగాణ సర్కార్ ప్రతిపాదించింది. అయితే ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం) పరిధిలోకి వచ్చే వీటికి కేంద్రం నుంచి అనుమతి లభిస్తుందా లేదా అన్నది చూడాలి. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని కేంద్ర ప్రభుత్వం 49,255 కోట్లకు విధించగా, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మూడు త్రైమాసికాల్లో రూ.63,586 కోట్ల రుణం పొందింది. ఒకవేళ అదనపు రుణాలకు కూడా అనుమతి లభిస్తే రాష్ట్రం అప్పు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.70 వేల కోట్లకు చేరే అవకాశముంది. సాధారణంగా కేంద్రం అనుమతించిన మేరకే రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులను సేకరించాల్సి ఉంటుంది.

# పైరసీకి అడ్డుకట్ట పడాలంటే ఉద్యమించాలి

## ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్యక్షుడు దిల్ రాజు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** సినీ పరిశ్రమలో విజృంభిస్తోన్న పైరసీని నిలువరించేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్యక్షులు దిల్ రాజు అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైరసీ విషయంపై ఎవరి సినిమా ఎఫెక్ట్ అయితే వారే మాట్లాడతారన్నారు. దీనిపై శుక్రవారం మాట్లాడితే సోమవారానికి మర్చిపోతున్నారని దీంతో పైరసీ పెద్ద ఎత్తున విజృంభిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ పైరసీకి అడ్డుకట్ట వేయాలంటే ఓ ఉద్యమం కావాలని స్పష్టం చేశారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్యక్షునిగా ఈ ఉద్యమానికి తాను లీడ్ చెస్తానని తెలిపారు. చిత్ర పరిశ్రమలోని నిర్మాత లందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పైరసీ కారణంగా డబ్బులు పోయి, నష్టపోయేది నిర్మాతేనని అన్నారు. ఈ పైరసీ భూతంపై యావత్ చిత్ర పరిశ్రమ అంతా మెల్కోవాలని పేర్కొన్నారు. అండర్ ప్రొడక్షన్స్ లో ఉన్నవారు కూడా ముందుకు రావాలిని విజ్ఞప్తి చేశారు. తాను నిర్మాతగా, పంపిణీదారుడిగా వన్ ఇయర్ బ్యాలెన్స్ షీట్ చూసుకుంటానని చెప్పారు. ఇదేవిధంగా సినీ పరిశ్రమలోని ప్రతీ ఒక్కరు చూసుకుంటూ జాగ్రత్త పడాలని సూచించారు. పైరసీపై అందరి కలిసి వస్తే ఏదైనా చేయగలమని వెల్లడించారు. కాగా సినిమా పరిశ్రమ దశాబ్దాలుగా పైరసీ పట్టి పీడిస్తోంది. స్టార్ హీరోల సినిమాలు రిలీజ్ రోజే పైరసీ రూపంలో నెట్టింట దర్శమనిస్తున్నాయి. ఒకప్పుడు కేవలం థియేటర్ ప్రింట్స్ రూపంలో పైరసీలు వచ్చేవి. కానీ డిజిటల్ యుగంలో సినిమా స్థాయి మారిపోయింది. ప్రపంచ స్థాయిలో తెలుగు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. దీంతో పైరసీ ముఠా కూడా టెక్నాలిజీకి అనుగుణంగా మరి మొదటి రోజే హై క్వాలిటీతో సినిమాలను పైరసీ చేస్తోంది. అత్తారింటికి దారేది నుండి ఇటీవల వచ్చిన తండేల్ వరకు తొలిరోజే పైరసీ గ్యాంగ్ హెచ్‌డి ప్రింట్ లు రిలీజ్ చేసింది. ఈ పైరసీ వలన నిర్మాతలు, థియేటర్ యజమాన్యం భారీగా నష్టపోతుంది. అసలే ఓటీటీ సంస్థల వలన థియేటర్ రెవెన్యు అంతంత మాత్రం గా ఉంటె ఇప్పుడు పైరసీ వలన ఇంకాస్త ఇబ్బందులు ఎదుర్కొంటుందని చిత్ర పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి.

# దక్షిణాఫ్రికాపై కివీస్ విజయం

## 50 పరుగుల తేడాతో న్యూజిలాండ్ గెలుపు

## 9న భారత్‌తో ఫైనల్‌కు సిద్ధం



**లాహోర్, మార్చి 5:** ఐసిసి ఛాంపియన్స్ట్రోఫీ ఫైనల్‌లోకి న్యూజిలాండ్ జట్టుప్రవేశించింది. ఈనెల 9న భారత్‌తో దుబాయిలోజరిగే మ్యాచ్‌లో తలపడేందుకు రెడీ అయింది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ 50 పరుగులతేడాతో విజయం సాధించింది. కివీస్ నిర్దేశించిన 36 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 312 పరుగులేచేసింది.దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డేవిడ్ మిల్లర్‌మాత్రమేసెంచరీచేసి ఆకర్షించాడు. రెండో సెమిఫైనల్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 362 పరుగులుచేసింది. రచిన్ రవీంద్ర 108, కేన్ విలియమ్సన్ 102 పరుగులతోరాణించారు. అలాగే డారిల్ మిచేల్ 49, గ్లెన్‌ఫిలిప్స్ 49 ధాటిగాబ్యాటింగ్‌చేయడంతో కివీస్ భారీ లక్ష్యం నిర్దేశించింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగ్డికి మూడు, కగిసో రబాడా రెండు, వియాన్ ముల్డర్ ఒక వికెట్‌చొప2న పడేసారు. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా మొదట ఇన్నింగ్స్‌ను స్లోగా ప్రారంభించింది. తర్వాత రియాన్ రికెల్టన్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 12 బంతుల్లో నాలుగుఫోర్లసాయంతో 17 పరుగులుచేసి పెవిలియన్‌కు చేరారు. ఆ తర్వాత రాస్సీ వన్‌డెర్ డెస్సెన్‌తోకలిసి కెప్టెన్ టెంబా బువమా ఇన్నింగ్స్ కొంతమేర మెరుగుపరిచాడు. బవుమా 71 బంతుల్లో నాలుగుఫోర్లు ఒక సిక్సర్ సాయంతో 56 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. రెండో వికెట్‌కు ఇద్దరు 105 పరుగులుజోడించారు. మరోవైపు డస్సెన్ 66 బంతుల్లో నాలుగుఫోర్లు రెండుసిక్సర్లతో 69 పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత మార్క్రమ్ 36 పర్వాలేదనిపించినా క్లాసెన్ మాత్రం మూడు పరుగులకే ఔట్ అయ్యాడు. కివీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ దక్షిణాఫ్రికా బ్యాటర్లకు హిట్టింగ్ ఛాన్స్ ఇవ్వలేదు. వికెట్లు వరుసగా పడిపోవడంతోఓటమి దిశగా జట్టు కదిలింది. ముల్డర్ 8, కేశవ్‌మహారాజ్ ఒకటి, రబాడా 16 పరుగులకే వెనుదిరిగారు. చివరిలో డేవిడ్‌మిల్లర్ సెంచరీతో చివరివరకూ ఒంటరిపోరాటంచేసాడు. కేవలం 67 బంతుల్లో పదిఫోర్లు నాలుగు సిక్సర్లసాయంతోసెంచరీ నమోదు చేసాడు. డేవిడ్ మిల్లర్‌రాణించడంతో దక్షిణాఫ్రికా కనీసం 300 పరుగుల వరకూ రాగలిగింది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్‌కు మూడుగ్లెన్‌ఫిలిప్‌కు రెండు, మాట్ హెన్రీకి రెండు, బ్రాస్‌వెల్, రచిన్ రవీంద్రకు తలో వికెట్ దకినకంది. ఈ మ్యాచ్‌లో బాట్‌తోపాటు బంతితో కూడా రాణించిన రచిన్‌రవీంద్రకు మ్యాన్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు వచ్చింది.

# ఒక ఎమ్మెల్సీ సీటు సిపిఐకి ఇవ్వండి..

## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఐ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి5:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటు తమ పార్టీకి కేటాయించాలని సిపిఐ రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కోరింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసుకన్న ఒప్పందం ప్రకారం ఇప్పుడు ఎమ్మెల్సీ సీటు ఇవ్వాల్సిందేనని ఆ పార్టీ ఎమ్మెలే,రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సిసిఐ బృందం బుధవారం రేవంత్‌ను ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలపై అభిప్రాయాలను తెలిపింది. అనంతరం కూనంనేని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే,..ఆయా పార్టీలు అలాగే కేంద్ర,రాష్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవు అని అన్నారు. కాంగ్రెస్-పిపిఐ పార్టీల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా తమ పార్టీకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ... ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెలీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు దొమ్మాట సాంబయ్యకు ఇవ్వాలని కోరామని, దానికి సిఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఎఐసిసితో మాట్లాడి నిర్ణయం చెబుతాను అన్నారని కూనంనేని వెల్లడిం చారు. కాగా. రేవంత్‌తో జరిగిన సమావేశంలో కూనంనేనితో పాటు సిసిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,చాడ వెంకట్‌రెడ్డి, పశ్య పద్మ,సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నరసింహ పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో రూ.6811 కోట్లతో రెండు రోప్‌వేల నిర్మాణం

## కేంద్రకేబినెట్ సమావేశంలో ఆమోదం



**న్యూఢిల్లీ, మార్చి 5:** పర్వత్‌మాలాలో భాగంగా తొలి కీలక ప్రాజెక్టుగా ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ రోప్‌వే పథకానికి కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపింది. సోన్‌ప్రయాగ్‌నుంచి కేదార్‌నాథ్‌వరకూ 12.9 కిలోమీటర్ల రోప్‌వే నిర్మాణం కోసం 4081 కోట్ల రూపాయలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉత్తరాఖండ్‌లో హిమకుండ్‌సాహిబ్ రోప్‌వే నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 12.4 కిలోమీటర్ల రోప్‌వేకు 2,730 కోట్లరూపాయలు మంజూరు చేసింది.ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రైతుల సంక్షేమం కోసం పశువుల ఆరోగ్యం కోసం క్రిటికల్‌యానిమల్ డిసీజ్ కంట్రోల్‌ప్రోగ్రామ్ నిర్వహిస్తుంది. ఇందుకోసం 3880 కోట్ల రూపాయలు కేంద్ర కేబినెట్ కేటాయించింది. ఈ ప్రోగ్రామం కింద పశువులకు వ్యాక్సిన్ వేయడంతోపాటు తక్కువధరకే మందులు అందించేందుకు పశుఔషధ కేంద్రాల ఏర్పాటు చేయనుంది. ఈ పథకంలోభాగంగా టీకాలు వేయడం, నిఘా, ఆరోగ్యసంరక్షణ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడంద్వారా పశువుల వ్యాధుల నివారణ నియంత్రణలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ పథకం ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. రైతులకు ఉపాధిని సృష్టిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. వ్యాధుల భారం కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోకుండాచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని పెంచేందుకుగాను ఈ రోప్‌వే ప్రాజెక్టును చేపట్టింది. మొత్తం 6811 కోట్ల వ్యయంతోకూడిన ఈ భారీ ప్రాజెక్టుతో ఉత్తరాఖండ్‌లో పర్యాటక రంగం మరింత వృద్ధిచెందుతుందని అంచనావేస్తోంది. ఈ ప్రాజెక్టులను ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యం మోడల్‌లో చేపడతారు. కేదార్‌నాథ్ 12 జ్యోతిర్లింగాల్లో పవిత్రమైన ఆధ్యాత్మికకేంద్రంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిచెందింది. రుద్రప్రయాగజిల్లాలో సముద్రమట్టానికి 3583 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ దేవాలయాన్ని యాత్రీకుల కోసం ఆరునుంచి ఏడునెలలు తెరిచి ఉంచుతారు. అక్షయతృతీయ అంటే ఏప్రిల్, మేనెలలనుంచి అక్టోబరు నవంబరుల్లో వచ్చే దీపావళివరకూ తెరిచి ఉంచుతారు. సుమారు 20 లక్షలమందికిపైగా యాత్రీకులు ప్రతి ఏటా ఈసీజన్‌లో ఈ కేదార్‌నాథ్‌ను సందర్శిస్తారు. ఈప్రాజెక్టులో గంటకు 1100 మంది ప్రయాణీకులను చేరవేసే సామర్థ్యంతో ఈ రోప్‌వే నిర్మాణ ంజరుగుతుంది. రోజుకు 11 వేలమంది యాత్రీకులు కేదార్‌నాథ్ ఇతర సందర్శక ప్రాంతాలను వీక్షించే అవకాశం కలుగుతుంది.

# రష్యాతో శాంతిచర్చలకు జెలెన్‌స్కీ సిద్ధమే

## తనకు సందేశం పంపించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి



**వాషింగ్టన్, మార్చి 5:** ఉక్రెయిన్‌కు సైనిక సాయం నిలిపివేస్తున్నట్లుప్రకటించిన తర్వాత ఆదేశ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీనుంచి తనకు ముఖ్యమైన సందేశం వచ్చిందని అమెరికా అధ్యక్షడు డొనాల్డ్‌ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన అనంతరం ఆయన తొలిసారి కాంగ్రెస్ సంయుక్తసెషన్‌లో ప్రసంగిస్తూ ఈ అంశం ప్రస్తావించారు. ఉక్రెయిన్ శాశ్వత శాంతిని కోరుకుంటోందని అందుకోసం రష్యాతోజరుగుతున్న యుద్ధాన్ని నివారించడానికి చర్చలకు సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీ చెప్పారన్నారు. ఉక్రెయినియన్లకంటే ఎవరూ శాంతిని కోరుకోరన్నారు. దేశంలో శాశ్వత శాంతిని నెలకొల్పడానికి యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ బలమైన నాయకత్వంలో పనిచేయడానికి నేను నాబృందం సిద్ధంగా ఉన్నామని ఉక్రెయిన్ తనసార్వభౌమత్వాన్ని స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి అమెరికాచేసిన సహాయాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. భద్రతా హామీలకు బదులుగా ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయడానికి మేం సిద్ధంగానే ఉన్నామని జెలెన్‌స్కీ తన సందేశంలో వెల్లడించినట్లుట్రంప్ తెలిపారు. రష్యాకూడా యుద్ధం ముగిసిపోవాలనే కోరుకుంటున్నదని ఆదేశ అధ్యక్షుడు పుతిన్‌నుంచి కూడా బలమైన శాంతి సంకేతాలు అందాయని అన్నారు. ఉక్రెయిన్‌పట్లట్రంప్ శైలిని డెమొక్రాట్లు వ్యతిరేకిస్తుండటంపై ఆయన స్పందిస్తూ యుద్ధం వల్ల ప్రతివారం వేలాదిమంది రష్యన్లు, ఉక్రెయినియన్లు ప్రాణాలు వదులుతున్నారు. అయినా ఇది మరో దేళ్లకొనసాగాలని మీరు కోరుకుంటున్నారా అని ప్రశ్నించారు. యూరప్‌దేశాలు ఉక్రెయిన్‌కు ఆర్థికమద్దతు ఇవ్వడంకంటే రష్యానుంచి తీసుకునే చమురుపైనే ఎక్కువ ఖర్చు చేసాయన్నారు. వాటితోపోలిస్తే అమెరికా అత్యధికంగా కీవ్‌కు వందల బిలియన్ డాలర్ల సాయం అందించిందని అన్నారు.

# సమయపాలన పాటించాల్సిందే..

## డ్యూటీలకు గైర్హాజరైతే కఠిన చర్యలు


## ఉన్నతాధికారులతో సమీక్షలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి5:** డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాల్సిందేనని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఆశ వర్కర్ల నుంచి మొదలు పెడితే, టీచింగ్ హాస్పిటల్స్‌లో ప్రిన్సిపల్స్ వరకూ ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాల్సిందేనన్నారు. డ్యూటీలకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవన్నారు. బుధవారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో జూబ్లిహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన, హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ నిర్వాహణ, అవయవ దానం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.ప్రభుత్వ దవాఖాన్లపై నమ్మకాన్ని పెంచేలా డాక్టర్లు, సిబ్బంది పనిచేయాలని మంత్రి చెప్పారు. గాంధీ హాస్పిటల్‌లో ముందస్తు సమాచారం లేకుండా డాక్టర్లు డ్యూటీలకు గైర్హాజరు అవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలని, వారిని చూసి వైద్య సిబ్బంది కూడా బాధ్యతగా ఉంటారన్నారు. అన్ని మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లలో అటెండెన్స్ మానిటరింగ్‌పై మరింత శ్రద్ధ పెట్టాలని డీఎంఈ నరేంద్ర కుమార్‌ను మంత్రి ఆదేశించారు. అటెండెన్స్ మానిటరింగ్ కోసం ప్రతి కాలేజీలో ఓ సీనియర్ ప్రొఫెసర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు. హాస్పిటళ్లలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతా యన్నారు. 2022, 2023, 2024లో మూడు దశల్లో ఏర్పాటైన 25 మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్ల నిర్మాణ పనుల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. వర్షాకాలంలోగా వీలైనంత వేగంగా ముఖ్యమైన పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటళ్లలో డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్ పనితీరుపై సమావేశంలో చర్చించారు. నిపుణులైన బయోమెడికల్ ఇంజనీర్ల కొరత ఉన్నదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొ చ్చారు. బయోమెడికల్ ఇంజనీర్లు, టెక్నీషియన్ల నియమాకానికి చర్యలు తీసుకోవాలని, వారికి ట్రైనింగ్ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ట్రైనింగ్ బాధ్యతలను నిమ్స్‌లో ఉన్న బయోమెడికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించాలని ఆదేశించారు. జీవన్‌దాన్ పనితీరుపై మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ దవాఖాన్లలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల సంఖ్య పెంచాలని, ఆరోగ్యశ్రీ కింద వీలైనంత ఎక్కువ మంది పేషెంట్లకు అవయవ మార్పిడి చికిత్స చేయాలని మంత్రి సూచించారు.గాంధీలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ పనులను త్వరగా పూర్తిచేయాలని, మెడికల్ కార్పొరేషన్ ఎండీని మంత్రి ఆదేశించారు. సమీక్షలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, జీవన్‌దాన్ ట్రస్ట్ ఇంచార్జ్, డాక్టర్ భూషణ్ రాజు, గాంధీ హాస్పిటల్ ప్రిన్సిపల్ ఇందిరా, సూపరింటెండెంట్ రాజకుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హసీనా అప్పగింతపై భారత్‌నుంచి స్పందన లేదు

## బంగ్లా కేర్‌టేకర్ సారథి మహ్మద్ యూనస్

**ఢాకా, మార్చి 5:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగింతపై భారత్‌ను అధికారికంగా సంప్రదించామని దేశ తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ వెల్లడించారు. కానీ భారత్ నుంచి ఇప్పటివరకూ అదికారిక సమాధానమేదీ రాలేదని అన్నారు. అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనాను బంగ్లాకు రప్పిస్తామని, ఆమెపై ఉన్న కేసులు విచారణ జరుగుతాయని అన్నారు. హసీనాతోపాటు ఆమె హయాంలోని పలువురు మాజీ మంత్రులు సలహాదారులుపలువురు అధికారులు మాన వత్వానికి వ్యతిరేకింగా నేరాలకు పాల్పడ్డారంటూ బంగ్లాదేశ్‌కు చెందిన అంతర్జాతీయ నేరాల విచారణ ట్రిబ్యునల్ వారిపై అరెస్టు వారంట్లు జారీచేసింది. హసీనా తోపాటు ఆమెకు సంబంధించిన వ్యక్తులపై విచారణజరుగుతుందని వెల్లడించారు. అయితే తమ అప్పగింత అభ్య ర్థనపై ఎలాంటి స్పందన భారత్‌నుంచి రాలేదన్నారు. హసీనా అప్పగింతకు సంబంధించి బంగ్లాదేశ్ హైకమిషనర్‌నుంచి లేఖ అందింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ లేఖపై ఎలాంటి వ్యాఖ్యలుచేయలేమని భారత విదేశాంగప్రతినిధి వెల్లడించారు. ఈటీవలే అవామీలీగ్‌పార్టీ కార్య కర్తలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హసీనా జూమ్‌కాల్‌ద్వారా హాజరయ్యారు. ఆమె కార్య కర్తలనుద్దేశించి మాట్లాడుతూ తాను బంగ్లాకు తిరిగి వస్తానని పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసారు. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయంచేస్తానని అన్నారు. మధ్యంతరప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా అల్లర్లు ఆగడంలేదన్నారు. యూనస్ ఒక ఉగ్రవాది అని విమర్శించారు.



# రక్షణరంగ వ్యయం పెంచుతున్న చైనా

## 245 బిలియన్ డాలర్ల కేటాయింపు



**తైపేయి, మార్చి 5:** చైనా ఈసారి తన రక్షణరంగ బడ్జెట్‌ను పెంచేందుకు ప్రాధాన్యం ఇచ్చింది. గత ఏడాది కంటే ఈ ఏడాది రక్షణరంగానికి బడ్జెట్‌లో 7.2శాతం అధికనిధులు కేటాయింపులు జరిపింది. భారీస్థాయిలో, మరింతగా ఆధునిక మిలిటరీ వ్యవస్థను ఏర్పాటుచేయడం, ప్రాదేశిక ప్రాంతాల్లో మరింత భద్రతా చర్యలు పెంపొందించడం వంటి వాటితోపాటు అమెరికా రక్షణరంగ ఆధిపత్యానికి కళ్లెం వేసే లక్ష్యంతోచైనా తన రక్షణరంగ ప్రాధాన్యతలనుపెంచుకుంటోంది. అమెరికాతోపోలిస్తే రక్షణరంగ వ్యయంలో చైనా రెండోస్థానంలో ఉంది. అయితే ఇప్పటికే చైనాకు ప్రపంచంలోనే అతిపెద్ద నావికాదళం ఉంది. ప్రస్తుత బడ్జెట్‌లో 245 బిలియన్ డాలర్లను ప్రకటించింది. నేషనల్‌పీపుల్స్ కాంగ్రెస్‌లో ఈ ప్రకటన చేసారు. చైనా చట్టసభల వార్షిక సమావేశం నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌లో చైనా పాలకులు తమ నిర్ణయం ప్రకటించారు. ఇప్పటికే అమెరికాలోని పెంటగాన్, అనేకమంది నిపుణులు కూడా చైనా తన మిలిటరీ వ్యయాన్ని 40శాతం పెంచుతుందని కూడా అంచనావేసారు. చైనా ఆర్థికవృద్ధి ఈ ఏడాది ఐదుశాతంగా ఉండాలన్న లక్ష్యం కూడా పాలకులను వెంటాడుతోంది. అమెరికా, తైవాన్, జపాన్‌లతో ఉన్న ఉద్రిక్తతలు, సవాళ్ల దృష్ట్యా దక్షిణచైనా సముద్రం అత్యంత కీలకంగా నిలవడంతో హైటెక్నాలజీ మిలిటరీ వ్యవస్థను ఏర్పాటుచేయాలనిచూస్తోంది. వీటిలో దూసుకుపోయే యుద్ధవిమానాలు మూడు విమాన వాహక యుద్ధనౌకలు అణ్వాయుధ తయారీలు పెంపు వంటి వాటిని గణనీయంగా పటిష్టం చేసుకుంటారు. చైనా రక్షణ వ్యవస్థలో మొత్తం 20 లక్షలమందివరకూ పనిచేస్తున్నారు. చైనా ప్రధాన లక్ష్యం 2035 నాటికి ప్రపంచంలోనే అత్యాధునిక మిలిటరీ ఆధునీకరణ పూర్తిచేయాలని చూస్తోంది. అయితే ప్రపంచ సగటుకంటే తక్కువగానే ఉందని జిడిపిలో రక్షణరంగ వ్యయం వాటా 1.5శాతానికి మించి ఉండదని చైనా చెపుతోంది.

# 7న 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' రీ రిలీజ్



సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని మార్చి7 శుక్రవారం రీరిలీజ్ చేస్తున్నాం. అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. మహేష్ అభిమానులు, వెంకటేష్‌అభిమానులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్‌కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్‌ని ఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్‌కి జనాలు వస్తారని రీరిలీజ్‌లు ప్రూవ్ చేస్తున్నాయి అన్నారు నిర్మాత దిల్ రాజు. విక్టరీ వెంకటేష్, సూపర్ స్టార్ మహేష్ బాబు క్లాసిక్ బ్లాక్ బస్టర్ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం 2013లో విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాని మార్చి 7న గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. ప్రెస్ మీట్ లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సంక్రాంతి వస్తున్నాం తర్వాత ప్రేక్షకులని కలవడం ఆనందంగా వుంది. మార్చి7 శుక్రవారం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీరిలీజ్ చేస్తున్నాం. తొలిప్రేమ డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఐదేళ్ళు సినిమా రైట్స్ మా వద్ద ఉండేవి. మాకు ఎప్పుడు డబ్బులు తక్కువ వున్నా సినిమాని రీరిలీజ్ పెడితే ఆ సినిమా ద్వారా మనీ వచ్చేవి. అవన్నీ మిరాకిల్స్ డేస్. అలాగే ఇప్పుడు కూడా రీరిలీజ్ పెడితే ఆడియన్స్ చాలా ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీ రీరిలీజ్‌కి సంబంధించి అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఆల్రెడీ ఒటీటీలో వుంది. జనం చుసేశారు. నేనూ వెళ్లి మార్చి 7న సుదర్శన్ 35ఎంఎంలో మార్నింగ్ ఎనిమిది గంట షో చూస్తాను. మళ్ళీ 12 ఏళ్ల తర్వాత ఈ సినిమాని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయాలని అనిపిస్తోంది. 12 ఏళ్ల తర్వాత మళ్ళీ ఇద్దరు బ్రదర్స్ వస్తున్నారు కాబట్టి అందరూ థియేటర్స్‌లో ఎంజాయ్ చేయండి. థాంక్ యూ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు నిర్మాత దిల్ రాజు సమాధానాలు ఇచ్చారు.

**దిల్ రాజు 12 ఏళ్ల క్రితం ఈ కాంబినేషన్ సెట్ చేయడానికి ఎంత కష్టపడ్డారు?**
రామారావు దగ్గర నుంచి చిరంజీవి వరకూ అందరు హీరోలు మల్టీ స్టార్ సినిమాలు చేస్తూ వచ్చారు. తర్వాత ఎందుకు మారుతూ వచ్చింది. ఒకరోజు డైరెక్టర్ శ్రీకాంత్ ఈ ఐడియా చెప్పారు. మొదట వెంకటేష్‌ని తర్వాత మహేష్‌ని అప్రోచ్ అయ్యాం. ఇద్దరూ కథ విని ఒకే అన్నారు. మేము అనుకున్న కథని స్క్రీన్‌పై తీసుకురావడానికి చాలా కష్టపడ్డాం. దాదాపు వన్ ఇయర్ షూట్ చేశాం. మహేష్, వెంకటేష్ ఈ సినిమా కోసం చాలా టైం స్పెండ్ చేశారు. చాలా హోమ్ వర్క్ చేసుకున్నారు. అందుకే సినిమా నేచురల్ గా కనిపిస్తుంది. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. సినిమా అంత అద్భుతంగా వచ్చింది కాబట్టే రీరిలీజ్‌కి కూడా ఇంత వాల్యూ.

**సీక్వెల్ ప్లాన్ చేసే ఆలోచన లేదా?**
ఈ సినిమా సీక్వెల్ ఎలా చేయొచ్చు?అనే మంచి ఐడియా ఎవరు చెప్పినా నేను రెడీ. రీరిలీజ్ రోజు మళ్ళీ చూడండి. మంచి ఐడియాతో రండి (నవ్వుతూ).

# 'ఆర్టిస్ట్' ట్రైలర్ లాంచ్

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా ఆర్టిస్ట్. ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్‌పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్టిస్ట్ మూవీ ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ, సురేష్ బొబ్బిలి మ్యూజిక్ డైరెక్షన్‌లో ఆర్టిస్ట్ సినిమాలో అన్ని పాటలు రాసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఇప్పటికే రెండు సాంగ్స్ చూస్తూ, చూస్తూ, ఓ ప్రేమా రిలీజ్ అయ్యాయి. ఈ రెండూ నా ఫేవరేట్ సాంగ్స్. డైరెక్టర్ రతన్ రిషి మూవీని బాగా రూపొందించాడు. సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. జేమ్స్ వాట్ కొమ్ము ప్యాషనేట్‌గా ఈ మూవీ రూపొందించారు. అన్నారు. నటి స్నేహ మాధురిశర్మ మాట్లాడుతూ, ఆర్టిస్ట్ మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఈ సినిమాలో ఒక కీ రోల్‌లో నటించాను. నా ఫిల్మోగ్రఫీలో ఈ సినిమా గుర్తుండిపోతుంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రతన్ రిషికి థ్యాంక్స్ అన్నారు. నటుడు వెంకీ మాట్లాడుతూ ఆర్టిస్ట్ సినిమాలో హీరో ఫ్రెండ్ రోల్‌లో నటించాను. సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది. హీరో హీరోయిన్స్ సంతోష్, క్రిషేక తమ పర్ ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటారు. ఈ మూవీలో తాగుబోతు రమేష్‌తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సురేష్ బసంత్ మాట్లాడుతూ, ఆర్టిస్ట్ ట్రైలర్ లాంచ్ చేసుకున్న సందర్భంగా మూవీ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. ట్రైలర్ చాలా బాగుంది. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ లా మూవీ ఉండబోతోంది. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ పట్టుదల గల వ్యక్తి. మంచి మూవీ చేశాడు. సాంగ్స్ హిట్ అయ్యాయి. సినిమా కూడా ప్రేక్ష కుల ఆదరణ పొందాలని కోరుకుంటున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ, నేను ఈ బ్యానర్‌లో చేస్తున్న రెండో మూవీ ఆర్టిస్ట్. అలాగే డైరెక్టర్ రతన్ రిషితో కూడా నాకు రెండో మూవీ ఇది.



రతన్ రిషి చాలా కష్టపడి ఈ మూవీ చేశాడు. అన్నీ తానై ప్రాజెక్ట్ చూసుకున్నాడు. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్‌కి ఇతర బిజినెస్‌లు ఉన్నా, మూవీ మీద ప్యాషన్‌తో ఇండస్ట్రీకి వచ్చారు. లీడ్ పెయిర్ సంతోష్, కిషేక బాగా నటించారు. సినిమాకు టీమ్ అంతా కష్టపడ్డాం. ఈ నెల 21న రిలీజ్‌కు వస్తున్న మా మూవీ తప్పకుండా సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం అన్నారు. నటుడు తాగుబోతు రమేష్ మాట్లాడుతూ, ఆర్టిస్ట్ మూవీలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రతన్ రిషికి థ్యాంక్స్. అలాగే హీరోసంతోష్ బయట మామూలుగా కనిపిస్తాడు గానీ కెమెరా ముందుకు వచ్చాక ఆయన పర్ ఫార్మెన్స్ చూసి సర్‌ప్రైజ్ అయ్యాను. టైటిల్ కూడా ఆర్టిస్ట్ అని పెట్టారు. సురేష్ బొబ్బిలి బీజీఎం వన్ ఆఫ్ ది హైలైట్ అవుతుంది. సినిమా మేము చూశాం సూపర్బ్‌గా వచ్చింది. మంచి డేట్‌కు ఈ నెల 21న రిలీజ్‌కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ క్రిషేక పటేల్ మాట్లాడుతూ, ఆర్టిస్ట్ మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్‌కి, డైరెక్టర్ రిషికి థ్యాంక్స్.

# 'సంబరాల ఏటిగట్టు' సాంగ్ షూటింగ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌వైజి (సంబరాల ఏటిగట్టు)లో కంప్లీట్ న్యూ, యాక్షన్‌ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన "కార్నేజ్" టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.



డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్‌తో ఎస్‌డిటి పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్‌లో ప్రజెంట్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని తెలియ జేస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మూవీ టీం ఇటీవలే రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ కొరియోగ్రఫీ చేసిన ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని భారీ సెట్‌లో పూర్తి చేశారు. చాలా రిస్క్‌తో కూడుకున్న ఈ ఫైట్ సీక్వెన్స్‌ని హీరో సాయి దుర్గ తేజ్ చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. ఇది ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతోంది.

# 'సంక్రాంతికి వస్తున్నాం'కి 50 రోజులు పూర్తి



విక్టరీ వెంకటేష్ లేటెస్ట్ ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం ఎంటర్టైన్మెంట్ వరల్డ్‌లో తుఫానుగా మారింది. బాక్సాఫీస్ వద్ద ఆధిపత్యం చెలాయించడమే కాకుండా డిజిటల్ రంగంలో కూడా చెరగని ముద్ర వేసింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సక్సెస్‌ని రీడిఫైన్ చేసింది. పండుగ సీజన్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం, 92 సెంటర్లలోని థియేటర్లలో 50 రోజుల ప్రదర్శనను పూర్తి చేయడం ద్వారా అరుదైన ఘనతను సాధించింది. ఒటిటి ప్లాట్‌ఫారమ్‌లు ఆధిపత్యం వహించిన ఈ కాలంలో, సినిమాలు థియేటర్‌లో లాంగ్ రన్ కొనసాగించడానికి ఇబ్బంది పడుతున్నప్పుడు ఈ సమయంలో ఈ విజయం అసాధారణమైనదిగా నిలిచింది. సంక్రాంతికి వస్తున్నాం ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించడమే కాకుండా, అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు రీజనల్ ఫిల్మ్‌గా నిలిచింది, డిజిటల్ కూడా రికార్డులను బద్దలు కొట్టింది. జీ5లో ప్రసారం అవుతున్న ఈ చిత్రం ప్లాట్‌ఫామ్‌లోని ఇతర బ్లాక్‌బస్టర్‌ల ఓపెనింగ్ వ్యూవర్షిప్‌ని అధిగమించింది. ఒటిటిలోకి వెళ్లినప్పటికీ సంక్రాంతికి వస్తున్నం థియేటర్లలో ఆదరగొడుతోంది. ఈ విజయం ప్రేక్షకులతో కనెక్ట్‌య్యే ఫ్యామిలీఫ్రెండ్లీ ఎంటర్‌టైనర్స్ పవర్‌ని చాటిచెప్పింది.

## మన చిన్న సాయం చిన్నారులకు పెద్ద సంతోషాన్ని ఇస్తుంది..

కలిసి ఈ చిన్నారులకు హెల్ప్ చేయండి అన్నారు హీరోయిన్ వరలక్ష్మీ శరత్‌కుమార్. వరలక్ష్మీ శరత్ కుమార్ బర్త్ డే. ఈ సందర్భంగా కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లోని లెప్రా సొసైటీ ఆర్ఫానేజ్‌కి వెళ్లి చిన్నారు లతో సమ యాన్ని గడిపి, వారికి గిఫ్ట్స్ అందించారు. అనంతరం భర్త నికోలయ్ సచ్‌దేవ్‌తో కలిసి ఆర్ఫనేజ్‌కి డొనేషన్ అందజేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ వరలక్ష్మీ శరత్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నా ప్రతి బర్త్ డేకి నావంతు



సాయంగా సోషల్ సర్వీస్ చేస్తాను. చెన్నై నుంచి మొత్తంగా హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాను కాబట్టి ఈసారి హైదరాబాద్‌లో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని అనుకు న్నాను. ఈ ఆర్ఫనేజ్‌లో చాలామంది ఆడ బిడ్డలు వున్నారు. ఈ బ్రాంచ్‌లో 62 మంది చిన్నారులు వున్నారు. వాళ్ళ కోసం మన తరపున చిన్న సాయం చేయొచ్చు. చాలా మందికి ఈ ఆర్ఫనేజ్ గురించి తెలీదు. సెలబ్రిటీ వస్తే ఆర్ఫనేజ్‌కి ఒక గుర్తింపు వస్తుందని ఆశ, దీని గురించి జనాలుకి తెలుస్తుందనే మంచి ఉద్దేశంతో వచ్చిన మీడియా వారికి ధన్యవాదాలు. మీడియా సపోర్ట్ వలన ఈ ఆర్ఫనేజ్ గురించి జనాలకు తెలుస్తుంది. దయచేసి అందరూ హెల్పింగ్ హ్యాండ్స్ అందించండి. గౌతంకి థాంక్ యూ. ఆయన ప్రతిసారి చాలా సపోర్ట్ ఇస్తారు. మాకు సేవ్ శక్తి అనే ఎన్జీవో వుంది. దానికి సపోర్ట్ చేశారు. థాంక్ యూ అన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్ భర్త నికోలయ్ సచ్‌దేవ్ మాట్లాడుతూ, జీవితం అందరికీ ఒకేలా వుండదు. మేము చాలా కష్టపడి ఈస్థాయికి వచ్చాం. ఇప్పుడు మేమున్న పరిస్థితిలో ఈ సాయం చేయడం పెద్ద డీల్ కాకపోవచ్చు. సాయంచేయడం మా బాధ్యత. ఇక్కడ చిన్నారులని కలసిన తర్వాత చాలా ఎమోషనల్‌గా అనిపించింది. మన దగ్గర వున్నదాంట్లో కొంత ఇస్తే అది మళ్ళీ ఫుల్ సర్కిల్‌లా వెనక్కి వస్తుంది.



మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

# 'కింగ్‌స్టన్' ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్

సంగీత

దర్శకుడు జీవి ప్రకాష్‌కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా కింగ్‌స్టన్. జి స్టూడియోస్ సంస్థతో కలిసి ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పతాకం మీద ఆయన ప్రొడ్యూస్ చేశారు. నిర్మాతగా జీవి ప్రకాష్ కుమార్ తొలి చిత్రమిది. గంగా ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం మార్చి 7వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా జీవి ప్రకాష్ కుమార్ హైదరాబాద్ వచ్చారు. తెలుగు మీడియాతో ఆయన ముచ్చటించారు. ఆయన ఇంటర్వ్యూ విశేషాలు...

**హాయ్ జీవి ప్రకాష్. వెల్కమ్ టు హైదరాబాద్!** థాంక్యూ అండి. కింగ్‌స్టన్ ప్రమోషన్స్ కోసం హైదరాబాద్ రావడం నాకు సంతోషంగా ఉంది. **విడుదలకు ఇంకొన్ని రోజులే ఉంది.. నెర్వస్ ఫీల్ అవుతున్నారా?** సాధారణంగా ప్రతి సినిమా విడుదలకు ముందు ఉంటుంది. ఓహ్... ఇంకా విడుదలకు నాలుగు రోజులే ఉంది. విడుదలకు మూడు రోజులే ఉంది అనిపిస్తూ ఉంటుంది.

**కింగ్‌స్టన్‌లో మీరు హీరోగా నటించడంతో పాటు ప్రొడ్యూస్ చేశారు. ముందు నుంచి ప్రొడ్యూస్ చేయాలనుకున్నారా? కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?** ప్రొడక్షన్ చేయాలని కొన్ని రోజులుగా అనుకుంటున్నాను. కింగ్‌స్టన్ కథ విన్న తర్వాత నచ్చింది. జి స్టూడియోస్ సంస్థతో కలిసి చేశా. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఇప్పటి వరకు ఇటువంటి సినిమా రాలేదు. కింగ్‌స్టన్‌ను ఫ్రాంచైజీలా చేయాలని అనుకుంటున్నాం. మా దగ్గర నాలుగు పార్టుల వరకు కథ రెడీగా ఉంది.

**కింగ్‌స్టన్ కథ ఏమిటి? ఇది ఏ జోనర్ సినిమా అని చెప్తారు?** సముద్ర తీరం పక్కన ఒక ఊరు ఉంటుంది. ఆ ఊరిలో జాలరి పాత్ర చేశాను. సాధారణంగా జాలర్లు అందరూ సముద్రంలో వేటాడడానికి వెళతారు. అయితే ఆ ఊరి ప్రజలు ఎవరూ సముద్రంలోకి వెళ్లరు. ఆ ఊరికి ఒక శాపం ఉంటుంది. అది ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. శాపాన్ని ఎదిరించాలని హీరో సముద్రంలోకి వెళ్తాడు. అక్కడ ఏం జరిగిందనేది సినిమా. ఇండియాలో ఫస్ట్ సీ అడ్వెంచర్స్ థ్రిల్లర్ సినిమా ఇది. సముద్రంలోకి వెళ్ళిన తర్వాత హీరోలకు జాంబీలో ఎదురవుతారు. అలాగే ఆత్మలు కూడా ఉంటాయి. ప్రేక్షకులకు ఇది ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**హీరోగా ఇప్పటివరకు మీరు చేసిన సినిమాలలో శారీరకంగా మిమ్మల్ని ఎక్కువ కష్టపెట్టిన సినిమా ఇదే అనుకోవాలా?** అవును. షిప్ మీద యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ చేసేటప్పుడు తడి తడిగా ఉంటుంది కనుక జారిపోయేది. ఒక్కోసారి ఒక్క షాట్ చేసిన తర్వాత వేలు,కాళ్ళ మీద గాయాలు అయ్యేవి. బ్యాండేజ్ కట్టుకుని మళ్లీ షూటింగ్ చేసేవాడిని. అయితే యాక్షన్ సీక్వెన్స్ అన్ని బాగా వచ్చాయి.



**టెక్నికల్ పరంగా సినిమా చేసేటప్పుడు ఏదురైన సవాళ్లు ఏంటి?** ఇండియాలో ఇప్పటివరకు ఇటువంటి సినిమా రాలేదు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నీరవ్ షా మూడు రోజుల పాటు టెస్ట్ షూటింగ్ చేశారు. ఆ తర్వాత గోకుల్ బినోయ్ సినిమా మొత్తం చేశారు. ఒక బోటు మీద ఆర్టిస్టులు ఉంటే మరొక బోటు మీద కెమెరా ఉండేది. అలాగే కొన్ని మీనియేచర్ సెట్స్ కూడా వేశాం. సినిమా విడుదలైన తర్వాత హాలీవుడ్ సైతం ఆశ్చర్యపోతుంది. వీళ్ళు ఈ సినిమా ఎలా చేశారని తప్పకుండా అడుగుతారు.

**బ్యాచిలర్ సినిమాలో మీరు దివ్య భారతితో కలిసి నటించారు. మళ్లీ ఈ సినిమా చేశారు. ఆవిడ గురించి!?** జీ స్టూడియోస్ సంస్థతో కలిసి ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాం. ఆ తర్వాత హీరోయిన్ ఎవరైతే బాగుంటుందని డిస్కషన్ వచ్చింది. మంచి కాంబినేషన్ అయితే బాగుంటుందని జీ స్టూడియోస్ సంస్థ కూడా దివ్యభారతి పేరు సజస్ట్ చేశారు. సినిమాలో ఆ అమ్మాయి యాక్షన్ సీక్వెన్స్ చేసింది. కింగ్‌స్టన్ తర్వాత ఆమెకు మంచి పేరు వస్తుంది.

**మీ సినిమాలకు మీరే మ్యూజిక్ చేస్తుంటారు. మీ సినిమాల కోసం స్పెషల్ వర్క్ ఏమైనా చేస్తారా?** నేను హీరోగా నటించే సినిమాలు కంటే బయట సినిమాలకు మంచి మ్యూజిక్ ఇస్తానని అందరూ చెబుతారు. కథను బట్టి సంగీతం ఇస్తున్నా. నా సినిమాల కోసం అంటూ స్పెషల్ వర్క్ ఏమీ చేయను. ఈ సినిమా కోసం కొత్త తరహా సౌండ్ కొన్ని వినిపించే ప్రయత్నం చేశా.

# 'ఛావా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

ఛత్రపతి శంభాజీ మహారాజ్ అజేయమైన స్ఫూర్తిని, ధైర్యాన్ని సెలబ్రేట్ చేసుకునే చారిత్రక ఇతిహాసం ఛావా తెలుగురాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించి, లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన చావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు. హిందీ వెర్షన్ భారీ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన తర్వాత ఈ పవర్ ఫుల్ కథను తెలుగులోకి డబ్ చేసి మార్చి 7న థియే టర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. ఛావా తెలుగు వెర్షన్‌ను గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ విభాగం గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. సినిమా తెలుగు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మరణం తరువాత, మరాఠా స్రామాజ్యం మొఘల్ ఆధిపత్య ముప్పును ఎదుర్కొంటుంది, కానీ అతని వారసత్వం అతని కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ ద్వారా కొనసాగుతుంది. శంభాజీపాత్రలో విక్కీ కౌశల్ అద్భుతంగా నటించారు. "సింహంపోవచ్చు, కానీ దాని పిల్ల ఇప్పటికీ అడవిలో వేటాడుతూనే ఉంది" అనే పవర్ ఫుల్ లైన్‌తో కౌశల్ శంభాజీ ధైర్యాన్ని ప్రతిబింబిస్తాడు, గెరిల్లా యుద్ధానికి నాయకత్వం వహిస్తాడు. శత్రువులను తరిమికొడతాడు. అక్షయ్ ఖన్నాను మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు గా పరిచయం చేయగా, రష్మిక మందన్న శంభాజీ భార్య యేసుబాయిగా కనిపిస్తుంది. విక్కీ కౌశల్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రకు జీవంపోశాడు. తన పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. అక్షయ్ ఖన్నా, రష్మిక మందన్న వారి వారి పాత్రలలో ఆకట్టుకున్నారు. ఈ సినిమాలోని ప్రతి ఎమోషన్, యాక్షన్ మూమెంట్‌ని ఎఆర్ రెహమాన్ నేపథ్య సంగీతం మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. యుద్ధ సన్నివేశాలు మరాఠా యోధుడి పోరాట స్ఫూర్తిని ప్రజెంట్ చేశాయి. కాస్ట్యూమ్స్, మేకప్, ప్రొడక్షన్ డిజైన్ నాటి యుగానికి తీసుకెళ్ళాయి. సౌరభ్ గోస్వామి (ఐఎస్‌సి) సినిమాటోగ్రఫీ అద్భుతంగా వుంది. తెలుగులో ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ట్రైలర్ అంచనాలని మరింత పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, ఛావా సినిమాని మార్చి 7న తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా హిందీలో ఎంత పెద్ద ప్రభంజనం సృష్టించిందో మనందరికీ తెలుసు. అంత మంచి సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నందుకు చాలా గర్వపడుతుతున్నాం. భాష ఏదైనా మంచి సినిమా అయితే దాన్ని తెలుగులో తీసుకురావడానికి గీతా ఆర్ట్స్ ఎప్పుడూ ముందుంటుంది. గజిని, 2018, కాంతార.. ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాం. మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా అద్భుతంగా ఆదరిస్తారు. దానికి చాలా నిదర్శనాలు ఉన్నాయి.



# సాంకేతికతతో ముందుకు.. బిజినెస్‌లో రాణింపు !

మనిషి చేసే పనిని మెషీన్లు చేయడమే కృత్రిమ మేధ. ఇప్పటికే చాలా రంగాల్లో అడుగుపెట్టిన ఈ సాంకేతికత ఎన్నో పనుల్ని ఆటోమేషన్ చేసేస్తోంది. ఇక ఇదే సాంకేతికతను వినియోగించుకుంటూ కొత్త వ్యాపారాలకు తెరతీస్తున్నారు కొందరు మహిళలు. కృత్రిమ మేధను నలుగురికీ పంచుతూ.. ఈ సాంకేతికతో కలిసి పనిచేసేలా నేటి యువతను సంసిద్ధం చేస్తున్నారు మరికొందరు అతివలు. మరి, నేటి సాంకేతిక రంగంలో ఎవరికీ సరికొత్త ఒరవడి సృష్టిస్తోన్న అలాంటి కొందరు మహిళా టెకీల గురించి తెలుసుకుందాం.

**టెక్స్ట్‌ని వీడియోగా మార్చే 'క్రూప్'!** సినిమాలు, సీరియల్స్ ఇతర వినోద కార్యక్రమాల్ని ఒక భాష నుంచి మరో భాషలోకి డబ్బింగ్ చేయడం తెలిసిందే! అయితే ఈ క్రమంలో కొన్ని డైలాగ్స్, పాటలు లిప్ సింక్ కాకపోవడం మనం గమనిస్తుంటాం. మరి, మనమైతే కనీసం మన మాతృభాషలో డైలాగ్స్ విన్నా అర్థం చేసుకోగలుగుతాం. అదే బధిరుల విషయానికొస్తే.. కచ్చితత్వంతో కూడిన లిప్ సింక్ వీడియో అయితేనే వాళ్లు అర్థం చేసుకోగలుగుతారు. లిప్ సింక్‌కు సంబంధించిన ఈ లోపాన్ని కృత్రిమ మేధతో పూడ్చా లనుకుంది డాక్టర్ జ్యోతి జోషి. ఈ ఆలోచనతోనే ఓ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేసిందామె. ఈ వేదికగా తెరపై కదిలే బొమ్మలు పెదాల కదలికల్ని బట్టి కచ్చితత్వంతో కూడిన లిప్ సింక్ వీడియోలు రూపొందించడంతో పాటు మరికొన్ని సేవల్నిసైతం అందిస్తోందామె. ఇందులో భాగంగా..వినియోగదారులు తమ అవసరాల్ని బట్టి వ్యక్తిగత వీడియోలను రూపొందించుకోవచ్చు. ఇక సంస్థలు తమ ఉత్పత్తుల్ని మార్కెటింగ్ చేసుకోవడానికి తగిన ట్యుటోరియల్ వీడియోల్ని సైతం రూపొందించుకోవచ్చు. ఇక చిన్నారులకు ఆయా పాఠాల్ని బోధించే వీడియోల్ని క్రియేట్ చేసుకోవడంతోపాటు.. డిజిటల్ న్యూస్ యాంకర్ సేవల్ని సైతం అందిస్తోందామె. కేవలం టెక్స్ట్, ఆడియోను ఇన్‌పుట్‌గా ఇచ్చినా చాలు. తమ వద్ద ఉన్న 50కి పైగా విభిన్న అవతార్‌ల సహాయంతో, దాదాపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 25 భాషలకుపైగా నాణ్యమైన వీడియోలు రూపొందించుకోవచ్చని చెబుతోందామె. అంతేకాదు. డీప్‌ఫేక్ నిర్వహించి పసిగట్టేందుకు తన ప్లాట్‌ఫామ్ ద్వారా ఓ ఆన్‌లైన్ డీప్‌ఫేక్ డిటెక్టర్‌ను కూడా అందుబాటులో ఉంచింది జ్యోతి. ఆస్ట్రేలియాలోని క్యాన్‌బెర్రా యూనివర్సిటీలో కంప్యూటర్ విజన్-స్పీచ్ అనాలిసిస్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తిచేసిన ఆమె..గతంలో పలు యూనివర్సిటీల్లో మానసిక ఆరోగ్య విశ్లేషకురాలిగానూ పనిచేసింది.



**క్రీడా నైపుణ్యాల్ని విశ్లేషించేలా..!**



ఏ రంగంలోనైనా మన పనితీరును, నైపుణ్యాల్ని విశ్లేషించుకుంటూ.. వెనకబడిన అంశాలపై దృష్టి సారించినప్పుడే సక్సెస్ సాధ్యం. క్రీడా రంగానికి ఇది వర్తిస్తుంది. ఈ క్రమంలోనే క్రీడాకారులు ఎప్పటికప్పుడు తమ క్రీడా నైపుణ్యాల్ని విశ్లేషించుకుంటూ, మెరుగుపరుచుకోవాల్సిన అంశాల్ని గుర్తించి.. తగిన శిక్షణ తీసుకునేలా ప్రోత్సహించేందుకు 'స్పూహ స్పోర్ట్స్ అనలిటిక్స్' పేరుతో ఓ సంస్థను ప్రారంభించింది ఢిల్లీకి చెందిన మేఘా గంభీర్. ప్రస్తుతం ఈ వేదికగా టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాల్ని అభివృద్ధి చేసుకునేందుకు కృత్రిమ మేధ సహాయంతో వారి కోసం కొన్ని ఉత్పత్తుల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అందులో ఒకటి యాప్. క్రీడాకారులు తమ మ్యాచుల్ని ఈ యాప్‌లో అప్‌లోడ్ చేసుకొని.. తమ ఆట తీరుని విశ్లేషించుకోవచ్చు. ఈ క్రమంలోనే తాము ఇంకా పరుమెరుచుకోవాల్సిన అంశాలేంటో కూడా ఫీడ్‌బ్యాక్ పొందవచ్చు. తద్వారా ఆయా అంశాలపై దృష్టి సారించవచ్చు. మరోవైపు 'స్పూహ ఈవెంట్స్' పేరుతో పలు జాతీయ, అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్స్‌తో మమేకమైన మేఘా.. వాళ్లు నిర్వహించే రోజువారీ ఈవెంట్స్‌ని మేనేజ్‌చేసే బాధ్యత తీసుకుంది. అలాగే తమ ఏఐ ప్లాట్‌ఫామ్ వేదికగా ఆటలకు సంబంధించిన ప్రత్యేక ప్రసారాలు నిర్వహించే బాధ్యతనూ నిర్వర్తిస్తోందామె. ప్రస్తుతం టేబుల్ టెన్నిస్ క్రీడకే పరిమితమైన తన టెక్నాలజీని భవిష్యత్తులో బ్యాడ్మింటన్, స్క్వాష్, లాన్ టెన్నిస్.. వంటి క్రీడకే పరిమితమైన తన టెక్నాలజీని భవిష్యత్తులో బ్యాడ్మింటన్, స్క్వాష్, లాన్ క్రీడలకూ విస్తరించనున్నట్లు చెబుతోందామె. పంజాబ్ టెక్నికల్ యూనివర్సిటీ నుంచి ఎంసీఏ పూర్తిచేసిన ఈ స్పోర్ట్స్ లవర్.. గతంలో కొన్నేళ్ల పాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీల్లో పనిచేసింది.



**ఏఐ నైపుణ్యాల్ని పంచుతూ..** భవిష్యత్తంతా ఏఐతోనే ముడిపడి ఉంది. అందుకే ఎదిగే పిల్లల్ని కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతల్లో నిష్ణాతుల్ని చేయడం చాలా ముఖ్యం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొనే ఒక సంస్థను ప్రారంభించింది. చెన్నైకి చెందిన సూర్య ప్రభ గ్రామీణ ప్రాంతాల్లో అందించడం ఈ సంస్థ లక్ష్యం. ఈ క్రమం లోనే గ్రామీణ ప్రాంతాలకు అవగాహన సదస్సులు, వర్క్‌షాప్స్ వంటివి నిర్వహించడంతోపాటు ఆన్‌లైన్ వేదికగానూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఆయా నైపుణ్యాలను నేర్పిస్తోందామె. కొడైకెనాల్‌లోని మదర్ థెరెసా మహిళా విశ్వవిద్యాలయం నుంచి మైక్రో బయాలజీలో డిగ్రీ పూర్తిచేసిన ప్రభ.. క్రియేటివ్ గ్రాఫిక్ డిజైనర్‌గా కెరీర్‌ను ప్రారంభించి పనిచేసింది. ఇప్పుడు కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతలపై పట్టు పెంచుకొని ఈ తరం పిల్లల్ని ఈ దిశగా ప్రోత్సహిస్తోంది. వారి బంగారు భవితకు బాటలు వేస్తోంది.

## బూరెలాంటి బబ్రూ

బూరెలంటే మనకు మహా ఇష్టం కదూ! కొంచెం అలాంటి వంటకమే బబ్రూ. ఇది హిమాచల్ ప్రదేశ్‌లో ప్రసిద్ధమైన మిఠాయి. దీని కోసం గోధుమపిండి పావుకిలో, బెల్లం 200 గ్రాములు, పిస్తా, బాదం, జీడిపప్పు పలుకులు పావుకప్పు చొప్పున, కొబ్బరితురుము పావుకప్పు, సోంపుపొడి చెంచా, ఈస్ట్ ఒకటిన్నర చెంచా, యాలకుల పొడి అర చెంచా, వేయించడానికి నూనె తీసుకోవాలి. ఎలా చేయాలి.బెల్లం పావులీటర్ నీళ్లు పోసి మరిగించి పాకం పట్టాలి. అది చల్లారేలోగా గోధుమపిండిలో ఈస్ట్ కొబ్బరితురుము, సోంపు, యాలకుల పొడి వేసి కలపాలి. అందులో బెల్లంపాకం జోడించి మరోసారి అరగంట పక్కమంచాలి. ఈ మిశ్రమంతో చిన్న అప్పల్లా వత్తుకోవాలి. కడాయిలో నూనె మరిగించి.. మొస్తే బూరెల్లా పొంగుతాయి, అంతే బబ్రూ తయారైపోతుంది.



# మహిళల ప్రాబల్యం పెరిగితేనే..

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**



మహిళల కోసం సీట్లు సినిమా టికెట్ల కోసం ఓ రైను బస్సు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం స్త్రీలకు సమానత్వం వచ్చినట్లు కాదు. విద్య, వైద్య, రాజ కీయ, ఆర్థిక, సామాజిక రంగాలన్నింటి లోనూ అసమానతలు తగ్గాలి. నిర్ణయాత్మక స్థానాల్లో మహిళల ప్రాబల్యం పెరగాలి అప్పుడే సమానత్వం సాధించినట్లు: మరి దాన్నెప్పుడు సాదిస్తాం అని అడిగితే. ఇంకా 133 ఏళ్ల పడుతుంది అంటోంది వరల్డ్ ఎకనామిక్ పోడు 'యాస్సెలగేట్ యాక్షన్' అంటూ ప్రయత్నాన్ని వేగవంతం చేయమని ఈ ఏడాది మహిళాదినోత్సవానికి పిలుపునిచ్చింది.స్త్రీ సమానత్వం సాధించడం అంటే ప్రత్యేక హక్కులు తీసుకోవడం కాదు... సమాన హక్కులు పొందడం అలా 116 దేశాల లింగ సమానత్వ సూచీలో ఐస్‌ల్యాండ్ వరుసగా 16వ సారి కూడా అగ్రస్థానాన్ని అందుకుంది. మన పొరుగున అంతర్యుద్ధంతో అల్లాడి పోతోన్న బంగ్లాదేశ్ కూడా మనకంటే మెరుగ్గా 98వ స్థానం సాధించింది. భారత్ స్థానం మాత్రం 127, గతం వంటే ఎనిమిది స్థానాలు ఎగబాకినా సరే... ఇంకా అట్టడుగునే ఉంది. ప్రపంచ ఆర్థిక వేదిక డబ్ల్యుఈఎఫ్) నివేదిక లింగ సమానత్వాన్ని 2158 నాటికి మాత్రమే చూడగల మంట. 133 సంవత్స రాలు పడుతుందన్నమాట. ఈ విషయాన్ని హెచ్చరికగా తీసుకుని.. మరో యాభై ఏళ్ల తరవాత ఈ విషయంలో మాట్లాడు కోకూడదంటే సమానత్వం కోసం 'పోరాడాలి. 'యాక్సెలరేట్ యాక్షన్'... పిలుపు ఉద్దేశం కూడా అదే

**ఆర్థిక అభివృద్ధి :** మహిళలు ఆర్థిక సాధికారత సాధించడం వారి వ్యక్తిగత అభివృద్ధికే కాదు.. ఆ దేశ జీడీపీ పెరుగు దలకూ కీలకమే, మెకిన్సీ గ్లోబల్ ఇన్ నివేదిక ప్రకారం మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తే 2030 నాటికి గ్లోబల్ జీడీపీలో 12 ట్రిలియన్ డాలర్ల ఆదాయం సమకూరుతుంది. సమాన పనికి సమాన వేతనం, స్టెమ్ రంగాల్లో అవకాశం నాయకత్వ స్థానాలను తీసుకునేలా మహిళలను ప్రోత్సహించడం, ఉద్యోగ భద్రత, ప్రసూతి సెలవులూ, పిల్లల సంరక్షణకు అనుకూల విధానాలు కల్పించడం వంటివి చేస్తే ఫలితం సాధ్యమే.

**నాయకురాలుగా అవకాశం...** కార్పొరేట్ రం గంలో ఎక్కువగా వినిపించే పదం గ్లాస్ సీలింగ్... మహిళల ఎదుగుదల కనిపిం చని ఆంక్షలెన్నో వారి ప్రగతికి అడ్డుపడతాయి. అందుకే, ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్న కార్మికుల్లో మహిళలు 40 శాతం ఉంటే... భారత నాయకత్వంలో 25-30% మాత్రమే.

నియామకాల్లో లింగ వివక్ష లేకుండా చూడటం, మెంటారింగ్ అందించడం. కుటుంబ బాధ్యతల విషయంలో ఒత్తిళ్ల తగ్గడంతో పాటు వర్క్ హోంకి అనువైన విధానాలు కల్పిస్తే స్త్రీల ఉత్పా దకత పెరుగుతుంది. ఇదే సమానత్వానికి సూచిక.

**మగవాళ్లూ మద్దతివ్వాలి...** లింగ సమా నత్వం మహిళల సమస్య మాత్రమే కాదు. ఇది సమాజ బాధ్యత కూడా. ముఖ్యంగా స్త్రీ హక్కుల పునరుద్ధర ణకు పురుషులు చేయూత నివ్వాలి. పని ప్రదేశాల్లో వివక్షకు వ్యతిరేకంగా నిలబడాలి. ఇంటి పనులను సమానంగా పంచుకోవడం, ఆఫీసుల్లో వేధింపులను అడ్డుకోవడం ద్వారా అసమాన తల్ని తొలగించొచ్చు.

**ఆమె ఆరోగ్యం...** లింగ సమానత్వం అంటే విద్య, ఉద్యోగ అవకాశాల విషయం మాత్రమే కాదు. ఆరోగ్య పరమైన హక్కుల గురించి కూడా. ముఖ్యంగా ప్రసూతి సంరక్షణ, మానసిక ఆరోగ్యాలపై అవగాహన పెంచాలి. హింసకు అడ్డుకట్ట వేయాలి. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే.. ఆమె కుటుంబం, ఉద్యోగ స్థలం, సమాజం మెరుగుపడతాయి.

**విద్యే ఆమె శక్తి...** మన దేశంలో పురుషులతో సమానంగా చదువుకునే హక్కు ఆడపిల్లలకు ఉంది. అయినా సామాజిక ఒత్తిళ్లు, పేదరికం, బాల్య వివాహాలు వంటి కారణాలతో నిర్బంధ విద్యాహక్కులు దూరమవుతున్నాయి. ఆమెను శక్తిమంతురాల్ని చేయడానికి బాలికా విద్యకు మరిన్ని నిధులు ఇవ్వాలి. బాల్య వివాహాలను అరికట్టాలి. స్టెమ్ రంగాల్లో చేరేలా ఆడపిల్లల్ని ప్రోత్సహించాలి.. అప్పుడే లింగ సమానత్వం సాధ్యమవుతుంది.

**చట్ట సభల్లో స్త్రీలు:** మహిళల సమస్యలు, సాదకబాధకాలు అర్థం చేసుకోగలిగితేనే వారికి అనువైన చట్టాలు వస్తాయి. హక్కులకు రక్షణ దొరుకుతుంది. చట్టసభల్లో మహిళల సంఖ్య పెరగాలి. కానీ, మన దేశంలో అలా జరగడం లేదు. కేంద్ర కేబినెట్‌లో మొత్తం 30. మంది మంత్రులుంటే.. అందులో కేవలం ఇద్దరే మహిళలు, పలు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ మార్పు రావాలి. పార్టీలకు అవకాశాలు కల్పించాలి. మహిళా రిజర్వేషన్లను రాజకీయ ప్రత్యామ్నాయంగా కాకుండా మహిళా సాధికారత సాధించే ఆయుధాలను మలచాలి. అప్పుడే సమానత్వం సాధ్యమవుతుంది.

# ఉచితాలు..రాయితీలు..

**మనలోని శక్తిసామర్థ్యాలు, ఓపిక, త్యాగనిరతి లాంటి ఎన్నో అంశాలకు గుర్తుగా నిర్వహించేదే మహిళా దినోత్సవం.** అదే చెబుతూ బోలెడు విషెస్, బహుమతులు అందుకుంటాం కూడా! మీకు మీరూ గిఫ్ట్ ఇచ్చుకోండి. అందుకు సాయపడేవే ఇవి ! శరీరం, మనసు తిరిగి శక్తిని పుంజుకవోలంటే పర్యటనలను మించింది ఏముంటుంది చెప్పండి. పైగా కొత్త విషయాలనూ తెలుసుకోవచ్చు. ఇదే ఆలోచించనట్లుంది ప్రభుత్వం. అందుకే కొన్ని పురాతన కట్టడాలను ఉచితంగా సందర్శించే అవకాశం కల్పిస్తోంది. ఢిల్లీలోని ఎర్రకోట తెలుసుగా? లాల్ కిలా.. రెడ్‌ఫోర్ట్‌గానూ సుపరిచితమైన ఈ కట్టడం యునెస్కో గుర్తింపునీ పొందింది. ఈ కోటను మహిళా దినోత్సవం నాడు దేశ, విదేశీ ఆడవాళ్ళెవ్వరైనా ఉచితంగా సందర్శించొచ్చు. ముంతాజ్‌పై ప్రేమకు గుర్తుగా షాజహాన్ నిర్మించిన తాజ్‌మహల్ కూడా ఈ జాబితాలో ఉంది. ఆగ్రాలోని ఈ ప్రేమ చిహ్నాన్ని ఓసారి సందర్శించేయండి శతాబ్దాల చరిత్రను నెమరేసుకోవాలనుకుంటే 13 వ శతాబ్దంలో నిర్మించిన కుతుబ్‌మినార్ దగ్గరికి వెళ్లొచ్చు. యునెస్కో గుర్తింపు పొందిన ఈ వారసత్వ సంపద కూడా మనకు ఉచిత ఆహ్వానమిస్తోంది. ఇంకా.. భారత్ ఇస్లామిక్ ఆర్కిటెక్చర్‌నూ ఆస్వాదించొచ్చు.



**ఆటలాడదామా? ...** చివరిసారిగా ఎప్పుడు ఆడారు? హైస్కూలు స్థాయికి రాగానే చదువుపై దృష్టిపెట్టాలంటూ ఆటలకు దూరమవుతాం. కాలేజీలోనైనా ఆఫీసులో నైరా అడపాదడపానే. పిల్లలు పుట్టాక వాళ్లతో సరదా ఆటలాడినా తరవాత అవి మనకు సరిపడవనుకుంటాం. ఎంతసేపూ ఇల్లు, పని అంటూ కూర్చొంటే బోరుకొట్టదూ? సరదాగా బయటికి వెళ్లండి. చిన్న పిల్లలుగా మారి ఆటలాడేయండి అంటూన్నరు కొన్ని సంస్థలు. మిమెన్స్ డే రోజు వండర్‌లా ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటోంటే.. రామోజీఫిల్మ్ సిటీ ఈ నెలంతా ఉత్సవాలు నిర్వహిస్తోంది. టాలెంట్ హంట్, రెడ్ కార్పెట్ వెల్‌కట్, ఫ్యాషన్ షో వంటి ప్రోగ్రాములే కాదు. రెండు టికెట్లపై రూ 500 తగ్గింపునీ ఇస్తోంది. డే అవుట్స్, నెట్ వాక్స్ అంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలూ బోలెడు.కాస్త ఓపికగా చుట్టూ చూడాలంగే!

**మనల్నీ పట్టించుకుందాం...**

ఇంట్లో ఎవరికి చిన్న అనారోగ్యమొచ్చినా గిలగిల్లాడిపోతాం. మన విషయానికొచ్చేసరికి చిన్నదేలే అని వదిలేస్తాం. కుటుంబమంతా ఆధారపడేది మనమీదే! అలాంటి మన ఆరోగ్యాన్నే నిర్లక్ష్యం చేస్తే ఎలా? 30 దాటాక ఏటా ఒక్కసారైనా పూర్తి బాడీ చెకప్ చేయించుకోవాలి అంటారు నిపుణులు. ఈ ఏడాది నుంచిమొదలు పెట్టేద్దామా? మెట్రోపోలిస్ హెల్త్‌కేర్ కాంటినెంటల్ హాస్పిటల్ సహా ఎన్నో ప్రముఖ ఆసుపత్రులు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటిస్తాయి. వాటిని వినియోగించుకొంటే సరి. ఎవరి ఇంటికైనా వెళుతున్నా, ఆత్మీయుల ప్రత్యేక సందర్భమైదైనా ఏమిద్దాం అని ఆలోచిస్తాం కదా! మీకు మీరు ఎప్పుడైనా బహుమతి ఇచ్చుకున్నారా? ఇప్పుడు ఇచ్చుకోండి. దుస్తుల దగ్గర నుంచి యాక్సెసరీలు, బ్యాగులు, వాచ్‌లు, నచ్చిన పరికరాలు.. ఇలా అన్నింటిపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్,బిబా వంటి ఎన్నో సంస్థలు 50-80% వరకు ఆఫర్లు ప్రకటించాయి. ఇంతలోనే కొనుక్కోవాలన్న నిబంధన పెట్టుకుంటే బడ్జెట్ దాటుతుందన్న బెంగా ఉండదు. మనసుకీ సంతృప్తి.

# కూరగాయలు పాడవుతున్నాయా !



అప్పటికప్పుడు **తాజాగా** కూరగాయల్ని కోసుకొచ్చి వండే రోజులు కావివి. కనీసం మార్కెట్ నుంచి కూడా ఏ రోజుకారోజు తెచ్చుకోలేం. అందుకే, వారాని కోసారి మార్కెట్ నుంచి కొనుక్కురావ డం, ఒక రోజు ముందే కట్ చేసుకుని బాక్సుల్లో సర్దుకోవడం వంటి పనులు ఇప్పుడు అందరి జీవితాల్లోనూ ఓ భాగం అయిపోయాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా భద్రపరచ డమే ఓ పెద్ద సవాల్. వీటిని ముక్కల్లా కత్తిరించి స్టోర్ చేసినా, నేరుగా కూర గాయల్ని ఫ్రిజ్‌లో పెట్టాలనుకున్నా తేమ లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే వాటిల్లో నీరూరి పాడయిపోతుంటాయి. మీకూ ఇలాంటి అనుభవముందా అయితే ఈ సారి ఇందుకోసం డ్రెయిన్ స్టోరేజ్ బాక్సుల్ని ఎంచుకోండి. రకరకాల పరిమాణాల్లో తొరుకుతున్నాయి. ఈ బాక్సుల్లో ఉండే జాలీ నుంచి నీళ్ల అడుగుకి చేరడం వల్ల కూరగాయలూ, పండ్లూ ఏ మాత్రం పాడవ్వవు.

# ఆకట్టుకునేలా చదువు చెప్పండి

**వ్యథ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** దండం దశగుణం భవిత్ అంటారు పెద్దవారు. పూర్వపు రోజుల్లో ఉపాధ్యాయులు రకరకాల దండనలు వేసి చదువు చెప్పేవారు. అందుకే చాల మంది ఉన్నతస్థాయి అధికారులు నాయకులు తమ చిన్నతనంలో కొట్టి చదువు చెప్పిన గురువులను ఇప్పటికీ గుర్తుపెట్టుకుని గౌరవిస్తారు. నేను ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లెక్కలు బోధించే ఉపాధ్యాయునిగా ఉన్నాను సహజంగా లెక్కలు అంటే చాల మంది భయపడుతుంటారు అందుకని క్లాస్ ఎగ్గొట్టడం, హోమ్‌వర్క్ చేయకుండా సాకులు చెప్పడం చేస్తుంటారు. అలాంటి వారిని దారిలో పెట్టడానికి నాలుగు దెబ్బలు కొడితే తప్పులేదని నా ఉద్దేశ్యం అలాగే క్రమశిక్షణ తప్పిన విద్యార్థులకు దండనే మంచిదని నా భావం. నేను ఎం.ఎస్‌సి మ్యాథమేటిక్స్, బి.ఇడి చేశాను కాబట్టి నాకు ఉన్న పరిజ్ఞానం అనుభవంతో నా అభిప్రాయాలు వెల్లడిస్తున్నాను. అయితే ఆధునిక సైకాలజిస్టు కొందరు పిల్లలను లేదా విద్యార్థులను కొట్టడం మంచిది కాదంటారు. అమెరికా లాంటి దేశంలో పిల్లలను కొట్టడం మంచిది కాదంటారు. అమెరికా లాంటి దేశంలో పిల్లలను కొట్టడం మంచిది కాదంటారు. అమెరికా లాంటి దేశంలో పిల్లలను కొడితే కేసులు పెట్టి శిక్షలు విధిస్తారని ఎక్కడో చదివాను. ఇటీవల మా స్కూలోని ఒక అమ్మాయిని నాలుగు దెబ్బలు వేశాను. ఆమెది ఒక పల్లెటూరు. దారిలో నడిచి వెళ్లేటపుడు కొంత మంది పిల్లలు ఆమెను హేళన చేశారు. దీనితో అవమానానికి గురైన ఆమె మరుసటి రోజు స్కూలు వెళ్ళనని మారాము చేసింది. తల్లిదండ్రులు బలవంతం చేయబోతే బ్లేడుతో గొంతుకోసుకుని చనిపోతానని బెదిరించింద. ఆమె తల్లిదంనరడులు గ్రామ సర్పంచ్‌ని వెంటబెట్టుకుని మా స్కూలుకు వచ్చి ప్రధానోపాధ్యా యునితో నాపై ఫిర్యాదు చేశారు. ఆయన నన్ను తనకార్యాలయానికి పిలిచి వారి ముందే మందలింపు ధోరణితో మాట్లాడారు. వారికి క్షమాపణ చెప్ప మన్నారు. అమ్మాయి భవిష్యత్తు బాగుండాలని కొట్టాను తప్ప కక్ష సాధింపు చర్యగా కొట్టలేదని చెప్పాను. ఇలా క్షమాపణలు చెపితే పిల్లలు ఎవరూ తనను లక్ష్యపెట్టరని వివరించాను. నేనెన్ని చెప్పినా ఆ గ్రామ సర్పంచ్ సమ్మతించలేదు. ఆఖరికి తప్పయితే క్షమించండి అని చెప్పి బయటికి వచ్చేశాను. ఆ సమయంలో నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. పిల్లల శ్రేయస్సు కోరి నాలుగు దెబ్బలు వేయడం తప్పా మరి మొద్దు విద్యార్థును దారికి తేవడం ఎలాగో అర్థం కావడం లేదు. దీనిక తగిన మార్గం చెప్పండి. **- సోదరి, అనంతపురం**



**జవాబు :** మీ మనసు నాకు అర్థం అయ్యింది. మీరు భావించినట్టు కొట్టడం, దండించడంవల్ల చదువు వస్తుందన్న భావన సరికాదు. చదువు రాకపోవడానికి, చదవక పోవడానికి పలు కారణాలు ఉంటాయి. వాటిని గుర్తించి తగిన పరిష్కారాలు సూచించి ప్రేరణ కలిగించడం ఉత్తమ మార్గం. విద్యార్థుల తెలివి. తేటలు, ప్రజ్ఞ, ఇష్టం, ఆసక్తి లక్ష్యం ఒకేలా ఉండదు. అలాగే శారీరక, మానసిక, కుటుంబ, ఆరోగ్య పరిస్థితులు వేరు వేరుగా ఉంటాయి. ఆకలి, నీరసం, నిద్ర లేమి, పేదరికం అణచివేత లాంటి పలు సమస్యలు మానసిక స్థితిని దెబ్బతీస్తాయి. కొన్ని అనారోగ్య సమస్యల వద్ద కొందరు సరిగా చదవలేకపోతుంటారు. కొందరు నెమ్మదిగా నేర్చుకుంటారు. కొందరికి ప్రాథమిక సూత్రాలు తెలియక తికమకపడు తుంటారు. ఇలాంటి అనేక అంశాలను గమనించి పిల్లలను ప్రేమగా దారిలోకి తెచ్చుకోవాలి. మీరు అన్నట్టు దండం దశగుణం భవీత్ అంటే కొట్టమని అర్థంకాదు. దండం అంటే కర్ర, అది పది రకాలుగా ఉపయోగపడుతుందని భావం. పక్షులు, కుక్కలు, శత్రువులు, సాములు, పశువుల నుంచి రక్షణ పొందటానికి లేదా కొట్టడానికి కర్ర పనికి వస్తుంది. బురదలో, నీటిలో, గుడ్డితనంలో, చీకటిలో ముసలితనంలో నడవడానికి ఆసరాగా ఉంటుందని చెపుతారు. అయితే ఈ భావాన్ని వక్రీకరించి దండస్తే కాని చదువు రాదు. దేవనికైనా దెబ్బే గురువు అనడంకొందరికి అలావాటు అయింది. మిమ్మల్ని క్షమాపన కోరినందుకు కళ్ళల్లో నీళ్ళు వచ్చాయి అన్నారు. పిల్లల మనసు అలాగే గాయపడు ఉందన్న విషయం గ్రహించండి. పిల్లలను ఆకట్టుకుని, ఆహ్లాదపరచి చదువు చెపనపడం అలవాటు చేసుకోండి.

# శరణు వేడితే చాలు !

నల్ల మస్తాన్ గారు గుంటూరుకు వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమేమిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉఠో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లిపోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి,మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖం చూడలేకపోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు. షిరిడీలోని ద్వారాకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం. వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంట బడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికి పరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు భీతికి తావు ఉండదు.

**ఆధ్యాత్మికం**



**- యం.పి.సాయినాథ్**

# ఒకే ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో ఎంట్రీ

## ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా అరుదైన ఘనత

## 97 యేళ్ల క్రికెట్ చరిత్రలో తొలిసారి



**న్యూఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో తొలి సెమీఫైనల్, భారత్ నాకౌట్ మ్యాచ్‌లో ఒకే ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో మైదానంలోకి అడుగుపెట్టింది. దీంతో 97 సంవత్సరాల అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐసీసీ ఈవెంట్‌లో సెమీఫైనల్ లేదా ఫైనల్‌లో ఇటువంటి కలయికతో టీమిండియా బరిలోకి దిగడం ఇదే మొదటిసారి. ఇదే వేదికపై న్యూజిలాండ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో మొత్తం నలుగురు స్పిన్ బౌలర్లతో బరిలోకి దిగిన భారత జట్టు విజయాన్ని నమోదు చేసింది. కొత్త పిచ్‌పై జరుగుతున్న మ్యాచ్‌లో పలువురు పేసర్లు లేకపోవడం విమర్శలకు దారితీసినప్పటికీ, ఆస్ట్రేలియాను 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్‌చేయడం ద్వారాభారత్ తమ ఎంపికను దాదాపుగా సమర్థించుకుంది. ముఖ్యంగా ఐసీసీ వన్డే సెమీఫైనల్స్ లేదా ఫైనల్స్‌గురించి మాట్లాడుకుంటే, ఒక జట్టు ఒకటి కంటే ఎక్కువ పేసర్లను ఆడించకపోవడం ఇది నాల్గవసారి మాత్రమే. ఆసక్తికరంగా, మొదటి రెండు సంఘటనలు వరుసగా 1998, 2000లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి రెండు ఎడిషన్లలో చోటు చేసుకున్నాయి. ఢాకా, నైరోబీలలో జరిగిన అరుదైన కాంబినేషన్ల తర్వాత దశాబ్దం పాటు, శ్రీలంక ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో ఇటువంటి కాంబినేషన్‌ను అమలు చేసిన మొదటి జట్టుగా నిలిచింది. కొలంబోలో తమ ప్లేయింగ్ శ్రీ.లో లసిత్ మలింగతో న్యూజిలాండ్‌ను ఎదుర్కొంది. ఒక జట్టు ఒక స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌తో ప్రపంచ కప్ సెమీఫైనల్ లేదా ఫైనల్ ఆడటానికి ధైర్యం చేసిన జట్టుగా శ్రీలంక నిలిచింది. అయితే, ఇటువంటి కలయికను గత రెండు ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లలో ఏడు సార్లు ప్రయత్నించారు. ముందుగా, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోని పరిస్థితుల కారణంగా భారతదేశం ప్లేయింగ్ 11లో మహమ్మద్ షమీతో పాటు హర్షిత్ రాణా లేదా అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చలేదు. షమీ, ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఇద్దరూ కలిసి 15.3-0-88-4 గణాంకాలను నమోదు చేశారు. దీనికి విరుద్ధంగా, నలుగురు భారత స్పిన్నర్లు 5.17 ఎకానమీ రేటుతో 34-2-176-5తో రాణించడం విశేషం.

### భారత్‌తో ఓటమి ఫలితం:

# వన్డేకు ఆస్ట్రేలియా స్టార్ స్టీవ్ రిటైర్మెంట్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే క్రికెట్‌కు స్మిత్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓటమి అనంతరం స్మిత్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. ఈ నెల 4వ తేదీన భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా పరాజయం పాలైంది. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా టీమ్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా స్మిత్ వ్యవహరించాడు. టెస్టు క్రికెట్ ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్మిత్ తెలిపాడు. "వన్డేల్లో నా ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాను.

నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు ప్రపంచ కప్‌లు గెలిచిన జట్టులో భాగంగా ఉండడం నాకు ఎల్లప్పుడూ ప్రత్యేకమే. ఎంతో మంది సహచరలతో కలిసి నా క్రికెట్ జర్నీని కొనసాగించాను. 2027 వన్డే ప్రపంచ కప్‌కు యువ ఆటగాళ్లను సిద్ధం చేసేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను. అందుకే వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యాను. ముఖ్యంగా అ అత్యున్నత స్థాయిలో క్రికెట్ ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించడం ఎల్లప్పుడూ నాకు గర్వకారణమే. ఎల్లో జర్సీ ధరిస్తే కలిగే ఆ అనుభూతిని వర్ణించలేం. నా ఈ ప్రయాయాణంలో సపోర్ట్‌గా నిలిచిన క్రికెట్ ఆస్ట్రేలియాకు, సహచరులు, అభిమానులకు ధన్యవాదాలు. ఇకపై టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలను కుంటున్నాను. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ల కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాను" అంటూ స్మిత్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు.

### ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్ము రేపిన

# కోహ్లీ, అక్షర్

### దిగజారిన రోహిత్, శ్రేయస్



**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తా చాటారు. ఏకంగా నలుగురు బ్యాట్స్‌మెన్స్ టాప్ 10 స్థానాల్లో కొనసాగుతున్నారు. బ్యాట్స్‌మన్ల విభాగంలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మలు భారీ నష్టాన్ని చవిచూడగా, విరాట్ కోహ్లీ మాత్రం లాభపడ్డాడు. అయితే, శ్రేయాస్ అయ్యర్ కూడా భారీగా జంప్ చేశాడు. ఒకవైపు, టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లోకి ప్రవేశించింది. మరోవైపు, ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్ల ప్రభావం కనిపించింది. శుభ్‌మాన్ గిల్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతుండగా, విరాట్ కోహ్లీ ఒక స్థానం ఎగబాకి నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ రెండు స్థానాలు దిగజారి ఐదవ స్థానానికి చేరుకున్నాడు. బాబర్ అజామ్ గురించి మాట్లాడుకుంటే, అతను రెండవ స్థానంలో, హెన్రిచ్ క్లాసెన్ 3వ స్థానంలో ఉన్నాడు. ఐసీస మెన్స్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్ టాప్ 5లో శుబ్మన్ గిల్ (ఇండియా) 791 రేటింగ్ పాయింట్లు, బాబర్ ఆజం (పాకిస్తాన్) 770 రేటింగ్ పాయింట్లు, హెన్రిచ్ క్లాసెన్ (సౌతాఫ్రికా) 760 రేటింగ్ పాయింట్లు, విరాట్ కోహ్లీ (ఇండియా) 747 రేటింగ్ పాయింట్లు, రోహిత్ శర్మ (ఇండియా) 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నారు. ఇదిలా ఉంటే ఐసీసీ మెన్స్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ అక్షర్ పటేల్ దుమ్ములేపాడు. ఏకంగా 17 స్థానాలు ఎగబాకి 13వ ర్యాంకు సాధించాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్లో కొనసాగుతుండగా, సౌతాఫ్రికా స్పిన్ బౌలర్ కేశవ్ మహరాజ్ రెండు స్థానాలు మెరుగుపరచుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక న్యూజిలాండ్ స్టార్ మ్యాట్ హెన్రీ మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంకులో నిలిచాడు.



### వరల్డ్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీలో..

# మెయిన్ డ్రాకు శ్రీకాంత్, శంకర్ అర్హత

### హైదరాబాదీ ప్లేయర్ తరుణ్ ఓటమి

### రైజింగ్ స్టార్స్ ఉన్నతి, ఇషారాణి గెలుపు

**న్యూఢిల్లీ:** ఓర్లీన్స్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మన్నేపల్లి తరుణ్ మినహా మిగిలిన పురుష, మహిళల సింగిల్స్‌లో భారత్ స్టార్లు రాణించారు. భారత్ స్టార్ కిడాంబి శ్రీకాంత్,స్టార్‌ప్లేయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించారు.పారిస్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్‌లో శ్రీకాంత్,ముత్తుస్వామి ఆడిన 2మ్యాచ్‌ల్లోనూ గెలుపొందారు. తొలి రౌండ్‌లో ప్రపంచ 45వ ర్యాంకర్ శ్రీకాంత్ 21-8, 21-14తో డెన్మార్క్‌కు చెందిన మాడ్స్ క్రిస్టోఫర్సన్ పైగెలిచాడు. అనంతరం రెండో రౌండ్‌లో శ్రీకాంత్ 21-11, 14-21, 21-12తో ఫ్రాన్స్‌కు చెందిన అర్నాడ్ మెర్కెల్‌పై విజయం సాధించాడు. 55 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ మూడో గేమ్‌లో ఒక దశలో వరుసగా 9పాయింట్లు సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. భారత్‌కేచెందిన మరో ప్లేయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ కూడా మెయిన్ డ్రాకు చేరుకున్నాడు. క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో శంకర్ 21-19, 19-21, 21-19తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నుస్ జొహాన్సెన్‌పైన, రెండో రౌండ్‌లో 21-18, 21-12తో భారత్‌కే చెందిన రితిక్వ్ సంజీవ్ సతీశ్ కుమార్‌పై గెలుపొందాడు. హైదరాబాద్‌కు చెందిన మన్నేపల్లి తరుణ్ మెయిన్ డ్రాకు చేరుకోవడంలో విఫలమయ్యాడు. క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో తరుణ్ 21-17, 9-21, 16-21తో చైనీస్ తైపీకి చెందిన జువో ఫు లియావో చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల సింగిల్స్‌లో భారత రైజింగ్ స్టార్స్ ఉన్నతి హుడా, ఇషారాణి బారువా కూడా మెయిన్ డ్రాకు అర్హత సాధించారు. క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో ఉన్నతి 21-12, 21-16తో చైనీస్ తైపీకి చెందిన సియు టాంగ్ టుంగ్‌పై, రెండో రౌండ్‌లో 21-13, 21-15తో మలేషియాకు చెందిన కిసోనాపై గెలిచింది. ఇక ఇషారాణి క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో 12-21, 21-10, 21-12తో ఫ్రాన్స్‌కు చెందిన జుయెప్పె కి పై, రెండో రౌండ్‌లో 25-27, 21-16, 23-21తో డెన్మార్క్‌కు చెందిన అమెలీ షుల్జ్‌పై విజయం సాధించింది.

# కెప్టెన్ రిజ్వాన్, స్టార్ బాబర్‌పై వేటు

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఘోరంగా విఫలమై లీగ్ దశలో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే నిష్క్రమించిన పాక్ జట్టులో భారీ మార్పులకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)శ్రీకారం చుట్టింది. ఈనెల 16 నుంచి న్యూజిలాండ్‌తో జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు గాను ఆ జట్టు సారథి మహ్మద్ రిజ్వాన్‌తో పాటు, స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌పై వేటు



వేసింది. గత కొంతకాలంగా పొట్టి ఫార్మాట్‌లో ఈ ఇద్దరూ మరీ నెమ్మదిగా ఆడుతూ తీవ్రస్థాయిలో విమర్శలెదుర్కొంటున్నారు. చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడిన రెండు మ్యాచ్‌లలో అదే ఆటతీరుతో విఫలమైన నేపథ్యంలో పీసీబీ కఠిన చర్యలకు ఉపక్రమించింది. రిజ్వాన్‌ను టీ20ల నుంచి తప్పించిన పీసీబీ.. యువ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ సల్మాన్ అలీ అఘాకు సారథ్య బాధ్యతలు అప్పగించింది. చాలాకాలం తర్వాత షాదాబ్ ఖాన్ జట్టులోకి రాగా అతడికి వైస్ కెప్టెన్సీ దక్కింది. అయితే టీ20లలో స్థానం దక్కించుకోలేకపోయినా వన్డేలలోమాత్రం రిజ్వాన్,బాబర్ తమ స్థానాలను నిలుపుకున్నారు.కానీ స్టార్‌పేసర్లు హారీస్ రౌఫ్, షహీన్ షాఅఫ్రిది వన్డే జట్టుకు ఎంపిక కాలేదు. హెడ్‌కోచ్ అకీబ్ జావేద్‌పై వేటు పడుతుందని ఊహాగానాలువినిపించినా పీసీబీ మాత్రం అతడిని కొనసాగించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మార్చి 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సాను కూల సంకే తాలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. రూపాయి బలపడడం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం కూడా సూచీలు కలిసొ చ్చింది. దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఓ దశలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర లాభ పడగా, నిఫ్టీ కూడా 22,400 మార్కుకు చేరువైంది. చివరికి నిఫ్టీ 22,350 పాయింట్ల చేరువ లో ముగిసింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా 2శాతం మేర లాభపడ్డాయి. ఉదయం సెన్సెక్స్ 73,005.37 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కనబరిచింది. ఇంట్రాడేలో 73,933.80 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 740.30 పాయింట్ల లాభంతో 73,730.23 పాయింట్ల వద్ద నిలి చింది. నిఫ్టీ 255.80 పాయింట్లు పెరిగి 22,338.45పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జొమా టో, మారుతి సుజుకి మినహా మిలిగిన అన్ని షేర్లూ లాభాల్లో ముగి సాయి. అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి వంటి షేర్లు ప్రధా నంగా లాభపడ్డా యి. అంతర్జా తీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 70.52 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగా రం ఔన్సు 2929 డాలర్ల వద్ద కొనసాగింది.




# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 5:** ఈ మధ్యకాలంలో బంగారం ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు ఎదుగుతున్నాయి. బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాములకు రూ.550 పెరగ్గా, 24క్యారెట్లకు రూ.600 చొప్పున పెరిగింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.87,980, 22 క్యారెట్ల ధర రూ.80,650గా ట్రేడ యింది. ఇక కిలోవెండి ధర రూ.1,07,000 వద్ద స్థిరంగా ఉంది. గడచిన 10 రోజుల్లో చూస్తే పసిడి ధర తగ్గినట్లు తగ్గి మళ్లీ ఊపందుకుంది. దీంతో కొనేందుకు ప్లాన్ చేసుకున్న సామాన్యులకు భారీ షాక్ తగిలింది. అయితే ఈ యేడాది మొదటి నుండే బంగారం, వెండి ధరలు రాకెట్ల పెరుగుతూ వస్తున్నాయి. ఒక విధంగా ఎన్నడూలేని విధంగా రేట్లు ఎగబాకాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తుంది. దీంతో సామాన్యుడి కల కలగానే మిగిలిపోతుంది. విజయవాడలో 22క్యారెట్ల ధర రూ.80.650 గా ఉండగా, 24 క్యారెట్లు రూ.87,980గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.80,650, 24క్యారెట్లధర రూ.87,980. హైదరాబాద్‌లో 22క్యారెట్లధర రూ.80,650, 24 క్యారెట్ల ధర రూ.87,980గా ఉన్నాయి. వెండి కిలోకి రూ.1,07,000. అంతర్జాతీయ మార్కెట్ ధరలు, ప్రభుత్వ పన్నులు ఇంకా రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వంటి అనేక కారణాల వల్ల భారతదేశంలో బంగారం ధర మారుతూ ఉంటుంది. బంగారం పెట్టుబడిగా మాత్రమే కాదు, మన సంప్రదాయాలు ఇంకా పండుగలలో కూడా ఒక ముఖ్యమైన భాగం. ప్రత్యేకంగా చెప్పాలంటే వివాహాలు, తెలుగు పండుగల సమయంలో దీనికి కొనుగోళ్ల డిమాండ్ పెరుగుతుంది.

# రాబడులపై పన్ను తగ్గింపు!

**న్యూఢిల్లీ, మార్చి 5:** ఈక్విటీ మార్కెట్ లు ఇటీవల కాలంలో భారీగా పడిపోతున్న నేపథ్యంలో దీర్ఘకలిక లాభా లపై వచ్చే రాబడులపై పన్నుల ప్రభావాన్ని తగ్గించాలనే డిమాండ్ పెరుగుతోంది. భారత ప్రభుత్వం దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టిసిజి) నిర్మాణాన్ని సమీక్షించాలని మార్కెట్ వర్గాలు కోరుతున్నాయి. రెవెన్యూ ఆందోళనల కారణంగా పూర్తి పన్నును ఉపసం హరించుకోవడం సాధ్యం కానప్పటికీ, దాని నిర్మాణాన్ని సవరించాలని తెలియచేస్తున్నాయి. దాని వల్ల భారత మార్కెట్లను మరింత ఆకర్షణీయంగా మార్చాలని ఆశావహం వ్యక్తం చేస్తున్నాయి. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు నుంచి విదేశీ ఇన్వెస్టర్ల లాభాలపై పన్ను విధించే అతికొద్ది మార్కెట్లలో భారత్ ఒకటి. భారీ నష్టాలు, తక్కువ రాబడులు, పన్ను భారాలు భారతీయ ఈక్విటీ మార్కెట్‌లపై ఆకర్షణను తగ్గిస్తున్నా యని నిపుణులు




విశ్లేషిస్తున్నారు. దాంతో ఇన్వెస్టర్లలో అసంతృప్తి పెరుగుతోందని చెబుతున్నారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ప్రైమ్ రీసెర్చ్ హెచ్ దేవర్ష్ వకీల్ మాట్లాడుతూ, విదేశీ, భారతీయ పెట్టుబడిదారులకు ఎల్టీసీజీ పన్నులను పూర్తిగా రద్దు చేయాలని కోరుతున్నారు. అయితే ప్రభుత్వ ఆదాయ అవసరాలను గురినతంచి పన్ను మినహాయింపుల హోల్డింగ్ వ్యవధిని యేడాది నుంచి రెండు లేదా మూడేళ్లకు పొడిగించాలని ఆయన ప్రతిపాదించారు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లపై ఎల్టీసీజీ పన్నులకు సంబందించి హీలియోస్ కేపిటల్‌కు చెందిన సమీర్ అరోరా స్పందించారు. విదేశీ మార్కెట్లు మరింత అనుకూలమైన పన్ను విధానాలను అనుసరిస్తున్న నేపథ్యంలో భారత్ ఎల్టీసీజీ వంటి పన్ను పద్ధతులను అనుసరించడం విదేశీ పెట్టుబడులను నిరోధించగలవని చెప్పారు. 2024 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మూలధన లాభాల పన్ను రేట్లలో మార్పులు తీసుకొచ్చారు. లిస్టెడ్ ఈక్విటీ షేర్లపై ఎల్టీసీజీ పన్నును 10శాతం నుంచి 12.5శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ సర్దుబాట్లు పన్ను నిర్మాణాన్ని సరళతరం చేయడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, అవి పెట్టుబడిదారుల సెంటిమెంటుపై ప్రభావం చూపుతున్నట్లు కొందరు నిపుణులు ఆందోళన వ్యకనతం చేస్తున్నారు. ఎల్టీసీజీ నిర్మాణాన్ని హేతుబద్ధీకరించడం వల్ల ఆదాయ పెరుగుదల, మార్కెట్ పోటీతత్వం మధ్య సమతుల్యత సాధించవచ్చని భావిస్తున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.